ప్రభాత
# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..

22.6.2025 ఆదివారం Sunday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 24 | పేజీలు : 8 Pages : 8 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana









04

జనాభా పెరుగుదలే
## అభివృద్ధికి ఆటంకం
కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడి



04

ఇరాన్‌పై ఇజ్రాయిల్
## దాడులు
సమర్థనీయం కాదు
భారత్ దౌత్యనీతిని ప్రదర్శించాలి : సోనియా



04

ఎయిరిండియా
విమాన ప్రమాదంలో
## భద్రతా లోపం
ముగ్గురు ఉద్యోగులపై వేటు వేయాలని డిజిసిఎ సిఫార్సు



Yoga for Harmony & Peace

# రికార్డు సృష్టించిన యోగాంధ్ర
## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

విశాఖ తీరంలో యోగాసానాలు వేసిన లక్షలాది జనం

ప్రత్యేక అతిథిగా హాజరై యోగాసనాలు వేసిన ప్రధాని

యోగా వల్ల శాంతి స్థిరత్వం

విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యారు. లక్షలాదిగా జనం తరలివచ్చి ఉత్సాహంగా యోగాలో పాల్గొన్నారు. కిలోటర్ల మేర యోగా చేస్తూ ఉత్సాహంగా కనిపించారు. విశాఖ ఆర్కే బీచ్ వేదికగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకగా ముగిసింది. 02

### గిన్నిస్ రికార్డును సాధించిన యోగాంధ్ర
విశాఖ తీరంలో
లక్షలాదిగా యోగాసనాలు
ముఖ్య అతిథిగా
హాజరైన ప్రధాని మోడీ



# భ్రష్టుపట్టిన రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన
## ముగిసిన మూడు విడతల రెవెన్యూ సదస్సులు



మూడు విడతల్లో 10వేల రెవెన్యూ సదస్సులు, 8.58 లక్షల దరఖాస్తులు స్వీకరణ

దశాబ్దకాలం భ్రష్టుపట్టిన రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన చేపట్టాం

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్:** భారాస ప్రభుత్వ హయాంలో భ్రష్టుపట్టిన రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేసే పనిలో ఉన్నట్టు రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ధరణితో సర్వనాశనం చేశారని అన్నారు. ఇప్పుడు అన్నీ సవరించి సక్రమమార్గంలో పెట్టే ప్రయత్నంలో ఉన్నామని అన్నారు. రెవెన్యూ మిగతా 2 లో

## డయాలసిస్ పేషెంట్లకు చేయూత పెన్షన్లు
తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం





# హైడ్రా అంటే కూల్చివేతలు కాదు
పర్యావరణహిత నగరాభివృద్ధికి కృషి

రుణాలు ఇచ్చేముందు బ్యాంకర్లు వివరాలు చూడాలి

హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టీకరణ

సొంతింటి కలను సాకారం చేయడంలో బ్యాంకర్ల పాత్ర కీలకమైందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. ఇల్లు కొనేందుకు రుణాలిచ్చే ముందు అన్ని విధాలా సరి చూసుకోవాలని బ్యాంకర్లకు సూచించారు. 03

## 22వేల మంది రైతులకు రైతుభరోసా ఎగవేత



02

వారికి వెంటనే రైతు భరోసా సాయం అందించాలి
లేకుంటే 22వేల మందితో ఓఆర్ఆర్ దిగ్బంధిస్తాం
జిన్నారం రైతు ధర్నాలో హరీష్ రావు హెచ్చరిక

కొనసాగుతున్న రైతుభరోసా
## నగదు జమ
9ఎకరాల వరకు ఉన్నవారికి నగదు బదిలీ





02

హామీ మేరకు రైతుభరోసా
## నిధులు విడుదల



..వివరాలు 2లో

## క్వారీ యజమానికి బెదిరింపులు
ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్ట్

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
2 హైదరాబాద్ ఆదివారం 22 జూన్ 2025

# భ్రష్టుపట్టిన రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన

మొదటి పేజీ తరువాయి

సదస్సులు ముగిసిన సందర్భంగా శనివారం అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ఏప్రిల్ 14న భూ భారతి చట్టాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారని, దశలవారీగా ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చినట్టు పేర్కొన్నారు. మొదటి విడత ఏప్రిల్ 17 నుంచి 30వ తేదీ వరకు నాలుగు మండలాల్లో, రెండో విడతలో మే 5 నుంచి 28 వరకు 28 మండలాల్లో, మూడో విడతలో ఈనెల 3 నుంచి 20 వరకు మూడో విడతలో సదస్సులు నిర్వహించినట్లు వివరించారు. ఈ మూడు విడతల్లో రాష్ట్ర వ్యాప్తంగా 593 మండలాల్లో 10,725 రెవెన్యూ సదస్సులు నిర్వహించగా 8.58 లక్షల దరఖాస్తులు వచ్చినట్లు మంత్రి తెలిపారు. అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 67వేలు, భద్రాద్రి కొత్తగూడెంలో 61వేలు, వరంగల్‌లో 54 వేలు, జయశంకర్ భూపాలపల్లిలో 48వేలు, నల్గొండలో 42 వేల దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులకు ముందురోజే ఆయా గ్రామాల్లో రైతులకు ఉచితంగా దరఖాస్తులు ఇచ్చామని, ఎమ్మార్వోల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి రెవెన్యూ అధికారులే ప్రజల వద్దకు వచ్చి ఎలాంటి రుసుము లేకుండా దరఖాస్తులను స్వీకరించారని వివరించారు. స్వీకరించిన వాటికి రశీదులు అందజేయడం జరిగిందని, వచ్చిన దరఖాస్తుల్లో ఇప్పటివరకు 3.27 లక్షల దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లు తెలిపారు. మిగిలిన వాటిని కూడా త్వరితగతిన ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

## ఎడ్‌సెట్ ప్రవేశ ఫలితాలు విడుదల

**హైదరాబాద్, జూన్ 21 :** బీఈడీ కోర్సులో ప్రవేశానికి నిర్వహించిన తెలంగాణ ఎడ్‌సెట్ ఫలితాలు శనివారం విడుదలయ్యాయి. రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఛైర్మన్ బాలకిష్టారెడ్డి, కాకతీయ వర్సిటీ ఉపకులపతి కె.ప్రతాప్‌రెడ్డి తదితరులు ఫలితాలను విడుదల చేశారు. 32,106 మంది ఎడ్‌సెట్ పరీక్ష రాయగా 30,944 మంది (96.38శాతం) ఉత్తీర్ణత నమోదైంది. ఫస్ట్ ర్యాంక్ గణపతిశాస్త్రి(హైదరాబాద్) 126 మార్కులు, రెండో ర్యాంకు శరత్‌చంద్ర (హైదరాబాద్) 121 మార్కులు, మూడో ర్యాంకు నాగరాజు (వరంగల్) 121 మార్కులు సాధించారు.

## డయాలసిస్ పేషెంట్లకు చేయూత పెన్షన్లు

### తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం



**హైదరాబాద్,జూన్ 21 :** తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. డయాలసిస్ పేషెంట్లకు చేయుత పెన్షన్లు ఇవ్వడానికి సిద్ధమైంది. మే నెలలో 4021 మంది డయాలసిస్ పేషెంట్లకు పింఛన్లను ప్రజా ప్రభుత్వం మంజూరు చేసింది. డయాలసిస్ పేషెంట్లకు నెలకు ప్రభుత్వం రూ.2016 మంజూరు చేసింది. బీఆర్ఎస్ హయాంలో కేవలం 4011 మందికి మాత్రమే డయాలసిస్ పేషెంట్లకు ఆసరా పింఛన్లు వచ్చేవి. ఒక్క మే నెలలోనే అంతకు మంచి పెన్షన్లను కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసింది. మంత్రి సీతక్క చొరవతో నూతన లబ్దిదారులని ప్రభుత్వం ఎంపిక చేస్తోంది. మొదటగా డయాలసిస్ పేషెంట్లకు పింఛన్లు మంజూరు చేయడానికి ఒకే చెప్పింది. త్వరలో హెచ్ఐవీ పేషెంట్లకు కూడా పెన్షన్లు ఇవ్వడానికి ఆమోదించింది. తమకు పెన్షన్లు మంజూరు చేయాలని ఇప్పటికే 13 వేల మంది హెచ్ఐవీ భాదితులు దరఖాస్తు చేసుకున్నారు. త్వరలో అన్నిరకాల నూతన పెన్షన్‌దారులను ఎంపిక చేసే ఛాన్స్ ఉంది. ఆర్థిక శాఖ అనుమతులను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కోరింది. అనుమతులు రాగానే నూతన పెన్షన్లు ఇవ్వనుంది. పింఛన్ల కోసం నెలకు రూ.993 కోట్లను తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేస్తోంది.

## ప్రజల నెత్తిన 500 కోట్లకు ఏవీ ఇన్ఫ్రాక్రాన్ టోపీ

### రెండింతల డబ్బుల ఆశతో మోసపోయిన ప్రజలు

### సైబరాబాద్ పోలీసులకు ఫిర్యాదు



**హైదరాబాద్,జూన్ 21 :** పెట్టుబడి పేరుతో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. బై బ్యాక్ పాలసీ ద్వారా అనతి కాలంలోనే ఒకటికి రెండింతలు డబ్బులు ఇస్తామంటూ చెప్పి బాధితులను నట్టేటా ముంచేశారు. ఏవీ ఇన్ఫ్రాక్రాన్ పేరిట ఈ భారీ మోసం చేశారు. దీంతో బాధితులు సైబరాబాద్ కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఏవీ ఇన్ఫ్రా ఛైర్మన్ విజయ్ గోగుల.. మాదాపూర్ కేంద్రంగా బై బ్యాక్ పేరుతో వసూళ్లు చేపట్టాడు. ఏవీ ఇన్ఫ్రాలో పెట్టుబడి పెట్టిన వారికి డబుల్ అమౌంట్ ఇస్తామని ఇవ్వకపోతే ల్యాండ్ రిజిస్ట్రేన్ చేస్తామని హామీ ఇచ్చాడు. నారాయణఖేడ్, యాదగిరిగుట్ట, బుదేరా తదితర ప్రాంతాల్లో వెంచర్లు ఉన్నాయంటూ నమ్మించాడు. 18 నెలలకు 50శాతం అదనంగా ఇస్తానని చెప్పి చేతులు ఎత్తేశాడు. తీరా అడిగితే 18 నెలల తర్వాత ఇంకో ప్రాజెక్ట్ ఉంది అక్కడ ఇస్తాను అంటూ దాటవేసే ప్రయత్నం చేశాడు ఛైర్మన్ విజయ్. గట్టిగ అడిగితే.. బ్లాంక్ చెక్కులు ఇస్తూ తప్పించుకొని తిరుగుతున్నాడు. దుర్గం చెరువు దగ్గర ఏవీ ఇన్ఫ్రా కార్యాలయం కేంద్రంగా దందా ప్రారంభించాడు. సుమారుగా రూ. 500 మందికి వరకు బాధితులు ఉన్నారు.. రూ.500 కోట్ల వరకు మోసానికి పాల్పడినట్లు తెలుస్తోంది. రాజు అనే వృద్ధుడు ఏకంగా రూ.84 లక్షల పెట్టుబడి పెట్టాడు.. ప్రస్తుతం విజయ్ పై మాదాపూర్ పోలీసు స్టేషన్ లో కేసు నమోదైంది. నిందితుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# యోగా వల్ల శాంతి స్థిరత్వం

### ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం
### విశాఖ తీరంలో యోగాసానాలు వేసిన లక్షలాది జనం
### ప్రత్యేక అతిథిగా హాజరై యోగాసనాలు వేసిన ప్రధాని
### యోగా ప్రపంచాన్ని ఏకం చేసిందని మోడీ వ్యాఖ్య




**విశాఖపట్టణం,జూన్ 21 :** విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యారు. లక్షలాదిగా జనం తరలివచ్చి ఉత్సాహంగా యోగాలో పాల్గొన్నారు. కిలోటర్ల మేర యోగా చేస్తూ ఉత్సాహంగా కనిపించారు. విశాఖ ఆర్కే బీచ్ వేదికగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకగా ముగిసింది. లక్షలాది మంది సాగర తీరానికి చేరుకుని యోగాసనాలు వేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు సహా పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. యోగా ప్రాముఖ్యతను తెలియజేస్తూ.. ప్రపంచ రికార్డులు నెలకొల్పడమే లక్ష్యంగా యోగా కార్యక్రమాన్ని ఏపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది ప్రజలు తరలివచ్చారు. ఈ సందర్భంగా ప్రధానికి సీఎం చంద్రబాబు జ్ఞాపికను బహూకరించారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ... 'అందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. యోగా ప్రపంచ దేశాలను ఏకం చేసిందని, ఆ ఘనత భారత్‌కు దక్కిందన్నారు. యోగా దినోత్సవ ప్రతిపాదనకు 175 దేశాలు మద్దతిచ్చాయి. 175 దేశాల్లో యోగా చేయడం సాధారణ విషయం కాదు. యోగా అనేది మానవతను పెంచే సామూహిక ప్రక్రియ అన్నారు.. గత పదేళ్లలో కోట్ల మంది జీవితాల్లో యోగా వెలుగులు నింపింది. గ్రామగ్రామాల్లో యువకులు యోగాను అనుసరిస్తున్నారు. యోగాకు వయసుతో పనిలేదు.. యోగాకు హద్దులు లేవు' అని మోదీ అన్నారు. 'ప్రకృతి సౌందర్యానికి, ప్రగతికి చిరునామా విశాఖపట్నం. ప్రకృతిలో మనిషి భాగస్వామి అని యోగా గుర్తు చేస్తుంది. యోగాతో వ్యక్తిగత క్రమశిక్షణ అలవడుతుంది. యోగా ద్వారా నేను అన్న భావన మనంగా మారుతుంది. మనం అన్న భావన మానవత్వాన్ని పెంచుతుంది. ప్రపంచంలో అశాంతి, అస్థిరత పెరుగుతున్నాయి. యోగా వల్ల శాంతి స్థిరత్వం సాధించవచ్చు' అని మోదీ పేర్కొన్నారు. నెలన్నర రోజుల్లో యోగాంధ్రను విజయవంతం చేయడంలో మంత్రి లోకేశ్ పాత్ర కీలకమైందని.. కొత్త కార్యక్రమాల రూపకల్పనలో ఆయన చొరవ ప్రశంసనీయమని ఈ సందర్భంగా మోదీ కొనియాడారు. 'యోగా కేవలం వ్యాయామం కాదు.. అదొక జీవన విధానం. ఈ ఏడాది విశాఖలో యోగ దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం అద్భుతం' అని మోదీ ఎక్స్‌లో పేర్కొన్నారు.

### గిన్నిస్ రికార్డును సాధించిన యోగగాంధ్ర
### విశాఖ తీరంలో లక్షలాదిగా యోగాసనాలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'యోగాంధ్ర-2025' కార్యక్రమం సరికొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పింది. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని విశాఖపట్నం వేదికగా నిర్వహించిన ఈ బృహత్ యోగా ప్రదర్శన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యఅతిథిగా పాల్గొనడంతో ఈ కార్యక్రమం ప్రతిష్ట మరింత పెరిగింది. పదేళ్లుగా ప్రపంచ ప్రజలందరూ జరుపుకుంటున్న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 11వ ఏడాది కార్యక్రమం ఈసారి ఏపీకి ప్రతిష్టాత్మకమైంది. ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా విశాఖ వేదికగా యోగాడే జరిగింది. ఈ విశేష కార్యక్రమాన్ని ఏ.పి.ప్రభుత్వం రికార్డు స్థాయిలో నిర్వహించింది. ఈ అపూర్వ కార్యక్రమంలో మూడు లక్షలకు పైగా యోగ సాధకులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు. విశాఖ నగరంలోని సుందరమైన రామకృష్ణ బీచ్ నుంచి భీమిలి వరకు విస్తరించిన సుదీర్ఘ మార్గంలో లక్షలాది మంది యోగా సాధకులు ఏకకాలంలో వివిధ యోగాసనాలు వేశారు. క్రమశిక్షణతో, సమన్వయంతో సాగిన ఈ యోగా ప్రదర్శన చూపరులను అబ్బురపరిచింది. ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు ఒకే చోట, ఒకే సమయంలో యోగా చేయడం ద్వారా గతంలో గుజరాత్‌లోని సూరత్‌లో నమోదైన రికార్డును 'యోగాంధ్ర-2025' అధిగమించడం విశేషం.

## కొనసాగుతున్న రైతు భరోసా నగదు జమ

### 9ఎకరాల వరకు ఉన్నవారికి నగదు బదిలీ

**హైదరాబాద్, జూన్ 21 :** అన్నదాతలను ఆర్థికంగా ఆదుకునేందుకు తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని ప్రవేశపెట్టి నగదును జమ చేస్తోంది. ఈ ప్రక్రియలో భాగంగా 9 ఎకరాల వరకు ఉన్న రైతులకు నగదు జమ అయ్యింది. రైతు భరోసాలో భాగంగా రైతుల ఖాతాల్లో ప్రభుత్వం నిధులు జమ చేస్తోంది. గత కొద్దిరోజుల నుంచి ఎకరాల వారీగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్నాయి. శుక్రవారం 7 ఎకరాల వరకు పొలం ఉన్న రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యాయి. ఇందుకోసం ప్రభుత్వం 905.89 కోట్లు విడుదల చేసినట్లు మంత్రి తుమ్మల తెలిపారు. శనివారం 9 ఎకరాల వరకు పొలం ఉన్న రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యాయి. ప్రభుత్వం ఇప్పటి వరకు 66.19 లక్షల మంది రైతుల ఖాతాల్లో నిధులు జమ చేసింది. గురువారం నాడు 4,43,167 మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేసింది. భూమి పరంగా .. 106 లక్షల ఎకరాలకు పంట సహాయం అందించినట్లు ప్రభుత్వం ప్రకటించింది.

## హామీ మేరకు రైతుభరోసా నిధులు విడుదల

### మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి



**హైదరాబాద్,జూన్ 21 :** రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధుల జమ కొనసాగుతోంది. ఇచ్చిన హామీ మేరకు నిధలును జమ చేస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో ముందుంటుందని అన్నారు. అన్నదాతలకు సకాలంలో వ్యవసాయ పెట్టుబడి అందేలా చేస్తున్నామని అన్నారు. శనివారం 9 ఎకరాల వరకు రైతు భరోసా నిధులు విడుదలయ్యాయి. ఆరు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో రూ.7,770.83 కోట్లు జమ చేసినట్టు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. భారాస హయాంలో రైతుబంధు నిధుల విడుదల నెలలపాటు సాగేదని విమర్శించారు. 'మేం వేగంగా రైతు భరోసా ఇస్తుంటే భారాస నేతలు డ్రామాలు చేస్తున్నారు. ఓఆర్ఆర్ లోపల సాగు భూములను గుర్తించి వాటికీ రైతు భరోసా ఇస్తాం. పంట సాగయ్యే ప్రతి భూమికి రైతు భరోసా చెల్లిస్తాం. కోతల ప్రభుత్వమనే భారాస పార్టీని ప్రజలు తిరస్కరించారు. భారాస ప్రభుత్వం రుణమాఫీని ఎన్నేళ్లలో చేసిందో గుర్తు చేసుకోవాలి' అని తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

# దేశంలో తెలంగాణలోనే స్టార్టప్ విజయవంతమైంది

మొదటి పేజీ తరువాయి



నాయకుడు అధికారంలో ఉంటే ఏం జరుగుతుందో తెలియడానికి తెలంగాణనే నిదర్శనం అని అన్నారు. లండన్ ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సదస్సులో తెలంగాణ విజయగాథను కేటీఆర్ వినిపించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. దశాబ్దాల పోరాటం తర్వాత 2014లో తెలంగాణ ఏర్పడింది. స్వతంత్ర భారతంలో అద్భుతమైన ఆర్థిక పురోగతి, ప్రగతిని చూపించిన రాష్ట్రం తెలంగాణ. అహింసాయుతంగా జరిగిన ఒక మహా అద్భుత పోరాటం తెలంగాణ ఉద్యమం. తెలంగాణ విజయాన్ని కేవలం అంకెలతో మాత్రమే చెప్పుకుంటే సరిపోదు. ఆత్మగౌరవం, పట్టుదలకు ప్రతిరూపంగా చెప్పుకోవడంతో పాటు లక్షలాది మంది భారతీయులకు భవిష్యత్తుపై భరోసాను ఇచ్చిన విజయగాథ లాగా తెలంగాణను చూడాలి. సబ్బండ వర్ణాల భాగస్వామ్యంతో సాధించిన సమ్మిళిత వృద్ధిలాగా తెలంగాణ విజయాన్ని చెటప్పుకోవచ్చు అని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం తెలంగాణలో ఉంది. 2015 నుంచి 2019 మధ్య కాలంలో కేవలం నాలుగు సంవత్సరాల స్వల్ప కాలంలోనే కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేశాము. అమెరికా అవతల హైదరాబాద్‌లోనే అమెజాన్ అతిపెద్ద క్యాంపస్ ఉంది. ప్రపంచంలోనే అతిపెద్ద ఇన్నోవేషన్ క్యాంపస్ టీ-హబ్ హైదరాబాద్‌లో ఉంది. ప్రపంచంలోని మూడో వంతు వ్యాక్సిన్ ఉత్పత్తి తెలంగాణలో జరుగుతుంది. ప్రపంచంలోనే ఐదు అతి పెద్ద టెక్ దిగ్గజ కంపెనీలు హైదరాబాద్‌లోనే తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేశాయి. ఐటీ రంగ ఉద్యోగ కల్పనల్లో వరుసగా రెండు సంవత్సరాల పాటు బెంగళూరుని హైదరాబాద్ దాటింది అని కేటీఆర్ గుర్తు చేశారు. కొత్త రాష్ట్రంగా శిథిలాల నుంచి గెలుపు సౌధాలను తెలంగాణ నిర్మించింది. కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలతో మేము తెలంగాణ రాష్ట్రంగా నూతన ప్రయాణాన్ని మొదలుపెట్టాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఒక పరిశ్రమ ఏర్పాటు చేయాలంటే అనుమతుల కోసం ఎన్ని రోజులు పడుతుందో ఎవరు చెప్పలేని పరిస్థితి ఉండేది. కానీ మేం అధికారంలోకి వచ్చిన తర్వాత 15 రోజుల్లో అనుమతులు వచ్చేలా చేశాం. ఒకవేళ 15 రోజుల్లో లోపు అనుమతులు రాకపోతే ఆ పరిశ్రమను ప్రారంభించుకోవచ్చు. భారతదేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి అవకాశం లేదు అని కేటీఆర్ తెలిపారు. వ్యక్తుల కంటే విధానాలకే మేం ప్రాధాన్యత ఇచ్చాము. భారతదేశంలోని 65 శాతం ప్రజలు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వ్యవసాయ రంగంపైనే ఆధారపడి ఉన్నారు. అందుకే మేము వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చాము. 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో నేరుగా దాదాపు రూ. 75 వేల కోట్లు జమచేసిన రాష్ట్రం దేశంలోనే కాదు ప్రపంచంలోనే ఎక్కడా లేదు. మేం తీసుకొచ్చిన ఈ పథకం అద్భుత ఫలితాలను ఇచ్చింది. అందుకే 2014లో ధాన్యం ఉత్పత్తిలో 14వ స్థానంలో ఉన్న తెలంగాణ పంజాబ్, హర్యానా దాటి 2022 నాటికి నంబర్ వన్‌కు చేరింది అని కేటీఆర్ తెలిపారు. బటర్ ఫ్లై ఎఫెక్ట్ గురించి చెప్పుకున్నట్టే కేసీఆర్ ఎఫెక్ట్ గురించి కూడా చెప్పుకోవాలి. ప్రజల జీవితాలను మార్చాలన్న సంకల్పం ఉన్న నాయకుడు అధికారంలో ఉంటే ఏం జరుగుతుంది అనడానికి తెలంగాణ విజయగాథనే నిదర్శనం. కోటి ఇండ్లకు శుద్ధి చేసిన తాగునీటిని అందించిన ఏకైక రాష్ట్రం భారతదేశంలో తెలంగాణ ఒకటి. 80 మీటర్ల సముద్ర మట్టం నుంచి 618 మీటర్లకు నీటిని తీసుకెళ్లే ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకాన్ని కేసీఆర్ ప్రారంభించారు. ఇన్‌లాండ్ ఫిషరీస్‌లో తెలంగాణ నెంబర్ వన్. పారిశ్రామిక అవసరాల కోసం తగినంత నీటిని అందుబాటులో ఉంచిన రాష్ట్రం తెలంగాణ. కేసీఆర్ హయాంలో ఫ్లోరోసిస్ పూర్తిగా నిర్మూలించబడింది. హైదరాబాద్ లాంటి నగరానికి నీటి సమస్యలు లేకుండా శాశ్వత పరిష్కారాన్ని కేసీఆర్ చూపించారు. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థకు ప్రతినిధిగా మీ భాగస్వామ్యం కోసం వచ్చాను. మనం కలిసి అద్భుతాలు చేయవచ్చు. తెలంగాణకు అద్భుతమైన భవిష్యత్తు ఉందని నేను బలంగా నమ్ముతున్నాను. ఈ ప్రపంచానికి ఇండియానే భవిష్యత్తు. తెలంగాణ తన విజయ ప్రస్థానాన్ని కొనసాగిస్తూనే ఉంటుంది అని కేటీఆర్ పేర్కొన్నారు.

### బూర్గంపాడు ఘటన అనుమానుషం

బూర్గంపాడు మండలంలో గిరిజన మహిళలపై దాడి అమానుషమని కేటీఆర్ పేర్కొన్నారు. బూర్గంపాడు ఘటన సీఎం ఆలోచనలకు అద్దం పడుతోందన్నారు. సీఎంగా అలాంటి వ్యక్తి ఉంటే రాజ్యాంగం ఎక్కడ అమలవుతుంది..? దేశానికి రాహుల్ గాంధీ ఇచ్చే హామీ ఇదేనా..? దేశ మహిళలకు ప్రియాంకా గాంధీ ఇదే గౌరవం కోరుకుంటున్నారా..? మల్లిఖార్జున ఖర్గే మాట్లాడుతున్న సమానత్వం ఇదేనా..? అని కేటీఆర్ ప్రశ్నించారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల్ వార్తలుగా..
శనివారం 21 జూన్ 2025 హైదరాబాద్


# 22వేల మంది రైతులకు రైతుభరోసా ఎగవేత



**వారికి వెంటనే రైతు భరోసా సాయం అందించాలి**
**లేకుంటే 22వేల మందితో ఓఆర్ఆర్ దిగ్బంధిస్తాం**
**జిన్నారం రైతు ధర్నాలో హరీష్ రావు హెచ్చరిక**

**సంగారెడ్డి, జూన్ 21 :** రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు ఇవ్వకపోతే ఓఆర్ఆర్‌ను దిగ్బంధం చేస్తామని బిఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు హెచ్చరించారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో 22 వేల మంది రైతులకు రైతు భరోసా డబ్బులు ఇవ్వలేదన్నారు. 22 వేల మంది రైతు కుటుంబాలతో ఓఆర్ఆర్ పై వంటావార్పు చేసి బంద్ చేస్తామని ప్రకటించారు. శనివారం సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన జిన్నారంలో ఏర్పాటు చేసిన రైతుల మహా ధర్నాలో పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతు భరోసా డబ్బులు ఇచ్చే వరకు బీఆర్ఎస్ పోరాటం చేస్తుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ఏర్పాటు చేసి, వారిని ఆర్థికంగా అభివృద్ధి చేశారన్నారు. రైతుల ఆత్మహత్యలు పెరగకుండా భరోసా కలిపించారన్నారు.రైతులు వ్యవసాయ భూముల్లో పంటలు సాగు చేస్తున్నా ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు చెల్లించడం లేదన్నారు. కేసీఆర్ రైతులకు ఎకరానికి రూ.10 వేలు రైతు భరోసా డబ్బులు ఇవ్వడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే అమలు చేయడం లేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఫించన్ నెలకు రూ.2 వేలు ఇవ్వగా, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ.4వేలు ఇస్తామని హామీ ఇచ్చారని.. ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలలో రైతులకు వ్యవసాయం కోసం 24 గంటలు నాణ్యమైన కరెంట్ సరఫరా చేసిందన్నారు. కరెంట్ కోతలు లేకుండ సరఫరా చేయగా, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కరెంట్ కోతలు ప్రారంభమైన్నాయని ఆరోపించారు. అనుముల రేవంత్‌రెడ్డి కాదు కోతల రేవంత్‌రెడ్డి అని ఆరోపించారు. పటాన్‌చెరు ప్రాంతంలో వ్యవసాయం చేసుకుంటున్న రైతులు పంటలు సాగు చేసేందుకు అప్పులు చేసుకోనే పరిస్థితి వచ్చిందన్నారు. రైతుల కుటుంబాలు అప్పుల పాలు కావడం జరిగిందన్నారు. రైతు భరోసాను ఎన్నిక భరోసాగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఉండడంతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాను అందరికి ఇస్తామని ప్రకటించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం యాసంగిలో రైతులకు రైతు భరోసా డబ్బులు వేయలేదని, మండలంలో ఒక్క గ్రామంలో ఉన్న రైతులకు వేశారన్నారు . ఓట్లు కోసం రైతు బంధు పథకంలో డబ్బులు వేస్తామని ప్రకటన చేశారని ఆరోపించారు. ఒక రైతుకు రాష్ట్ర ప్రభుత్వం రైత భరోసా డబ్బులు రూ. 12 వేలు బాకి ఉందని, ముందుగా రైతులకు బాకీ ఉన్న రూ.12 వేలు వేయాలని డిమాండ్ చేశారు. రైతులను చైతన్యం చేసి రైతు భరోసా కోసం పోరాటం చేస్తామన్నారు. దేవుండ్ల మీద ఒట్టు వేసి హామీ ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి ఒక్కటి అమలు చేయలేదన్నారు. రైతుల పంట రుణమాఫీ చేస్తామని ప్రకటించిన ఇంత వరకు అమలు చేయలేదన్నారు. బ్యాంకులు రైతులకు పంట రుణాలు ఇవ్వకపోవడంతో వడ్డీ వ్యాపారుల నుంచి అప్పులు తీసుకోనే పరిస్థితి వచ్చిందన్నారు. రైతులు పంటలు సాగు చేసేందుకు రూ.3 వడీకి అప్పులు తీసుకోనే పరిస్థితి వచ్చిందన్నారు. రైతులు తీసుకోన్న పంట రుణాలు చెల్లించి, తిరిగి కొత్త రుణాలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి తెలుపడంతో ఎంతో మంది రైతులు బ్యాంకులో ఉన్న అప్పులు చెల్లించారన్నారు. అప్పులు చెల్లించిన రైతులకు బ్యాంకులు పంట రుణాలు ఇవ్వడం లేదన్నారు. రైతులకు భరోసా కలిపించేందుకు కేసీఆర్ రైతు బీమా పథకంను అమలు చేయగా.. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. రైతులు చనిపోతే కేసీఆర్ ప్రభుత్వం రైతు కుటుంబానికి రూ.5 లక్షల భీమా డబ్బులు చెల్లించడం జరిగిందన్నారు. రైతులకు భాకీ ఉన్న రూ.12 వేలు ముందుగా రైతుల ఖాతాలో జమా చేస్తే, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఓట్లు వేస్తారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పంటల బీమా పథకం అమలు చేస్తామని ప్రకటించి ఇంత వరకు అమలు చేయడం లేదన్నారు. అసెంబ్లీ సమావేశంలో పంటల బీమా పథకంను అమలు చేస్తామని ప్రకటించి, మాట తప్పడం జరిగిందన్నారు. కేసీఆర్ ఇచ్చిన పథకాలను బంద్ చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. వికారాబాద్, గద్వాల్ జిల్లాలో రైతులు పంట భూములు తీసుకోరాదని పోరాటం చేస్తే బేడిలు వేసి జైల్లో పెట్టారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంకు గుణపాఠం చెపేందుకు రైతులు సిద్దంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో రైతు రాజ్యం కాదు బేడీల రాజ్యం ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భూములు కొనుగోలు చేసేందుకు రియల్ వ్యాపారులు వచ్చే వారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత అవసరం కోసం భూములు అమ్మకం చేస్తామని తెలిపినా ఎవరు ముందుకు రావడం లేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి జహీరాబాద్‌కు రావడంతో ఎమ్మెల్యే మాణిక్‌రావు నియోజకవర్గ అభివృద్ధి కోసం గ్రామ పంచాయతీలకు, మున్సిపాలిటీలకు నిధులు మంజూరు చేయాలని కోరిన ఒక పైసా ఇవ్వలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ ఎక్కడికి పోయినా ప్రతి గ్రామ పంచాయతీకి రూ. 25 లక్షలు, మున్సిపాలిటీలకు రూ.30 లక్షలకుపైగా నిధులు నిధులు మంజూరు చేశారని తెలిపారు. ఒక ఎమ్మెల్యే ఆడిగిన నిధులు మంజూరు చేయలేదన్నారు. ముఖ్యమంత్రి కుర్చీలో ఉండి రాష్ట్రం పరువు తీస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ గ్రామా పంచాయతీలకు ట్రాక్టరులు పంపిణి చేస్తే డీజీల్‌కు పైసాలు లేక పనులు చేయడం లేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణలో తిరిగి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులను మూడు నెలలుగా జీతాలు చెల్లించడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం తగ్గిపోయిందన్నారు. ఈ సమావేశంలో సంగారెడ్డి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చింతా ప్రభాకర్, జహీరాబాద్, దుబ్బాక, నర్సాపూర్ ఎమ్మెల్యేలు కొనింటి మాణిక్‌రావు, కొత్త ప్రభాకర్‌రెడ్డి, సునీతరెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గ కో ఆర్డినేంటర్ ఆదర్శరెడ్డి, ఎమ్మెల్సీ యాదవ్‌రెడ్డి, పటాన్‌చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు వెంకటేశం గౌడ్, బాల్‌రెడ్డి, మాణిక్యం, తొంట అంజయ్య, సోమిరెడ్డి, చంద్రాగౌడ్, ఐలాపూర్ మాణిక్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



# క్వారీ యజమానికి బెదిరింపులు

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్ట్..14 రోజుల రిమాండ్

**హనుమకొండ, జూన్21 :** క్వారీ యజమాని మనోజ్ రెడ్డిపై బెదిరింపు కేసులో అరెస్టయిన ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి కాజీపేట రైల్వే కోర్టు 14 రోజులు రిమాండ్ విధించింది. ఇరు వాదనలు విన్న జడ్జి నాగలీల సుస్మిత 14 రోజుల రిమాండ్ విధించారు. దీంతో పోలీసులు కౌశిక్ రెడ్డిని ఖమ్మం జైలుకు తరలించారు. పటిష్ట భద్రత నడుమ కౌశిక్ రెడ్డిని ఖమ్మం తరలించనున్నారు. అర్ధరాత్రి అరెస్ట్ అనంతరం.. ఉదయం నుంచి సుబేదారి పీఎస్ దగ్గర హైడ్రామా కొనసాగతోంది. క్వారీ యజమాని మనోజ్ రెడ్డి కుటుంబ ఇప్పటికీ భయపడుతోందని ప్రభుత్వ అడ్వకేట్ తెలిపారు. మరోవైపు.. ఇది కక్ష సాధింపు కేసు గానే పరిగణించాలంటూ బీఆర్ఎస్ లీగల్ టీం వాధించింది. మొదట ఎఫ్ఐఆర్‌లో నాన్ బెయిలబుల్ సెక్షన్లు లేవంటూ డిఫెన్స్ లాయర్ వాదించారు. 308 సెక్షన్ 4ని తర్వాత మార్ఛ్గ÷వ్ చేయడంతో నాన్ బెయిలబుల్ కేసుగా మార్చారని లీగల్ టీం కోర్టుకు వెల్లడించింది. కక్ష సాధింపు కేసు అయినందున పాడి కౌశిక్ రెడ్డికి రిమాండ్ విధించవద్దని.. లీగల్ టీం వాదించింది. ఇరు వాదనలు విన్న కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. అంతకుముందు బీఆర్ఎస్ నేత, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్ అయ్యారు. శనివారం ఉదయం శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఎమ్మెల్యేను హన్మకొండ సుబేదారి పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం అక్కడి నుంచి వరంగల్ జిల్లా సుబేదారి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కమలాపూర్ మండలంలో గ్రానైట్ క్వారీ వ్యాపారిని బెదిరించి డబ్బులు డిమాండ్ చేసిన కేసులో ఎమ్మెల్యేను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు చెప్పారు. ఎమ్మెల్యేపై సెక్షన్ 308(2), (4), 352 కింద కేసు నమోదు అయ్యింది. మరోవైపు అక్రమంగా గ్రానైట్ క్వారీని నిర్వహించడాన్ని వ్యతిరేకిస్తే అరెస్టులు చేస్తున్నారని, ఇదంతా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న నాటకం అంటూ కౌశిక్ రెడ్డి ఆరోపించారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని కోర్టులో హాజరుపరచే ముందు.. వైద్య పరీక్షల కోసం ఎంజీఎంకు తరలించారు. ఆస్పత్రిలోకి వెళ్లే ముందు సంచలన వ్యాఖ్యలు చేశారు. ‘ఎన్ని కేసులు పెట్టిన భయపడేది లేదు.. ఈ కాంగ్రెస్ సర్కార్ 20శాతం కమిషన్ సర్కార్.. పోలీస్ ఆఫీసర్ల దగ్గర కమిషన్స్ తీసుకుంటున్నారు ఎమ్మెల్యే నాగరాజు.. అక్రమ మైనింగ్ చేస్తున్న మంత్రి సీతక్క, ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై చర్యలు తీసుకోకపోవడం హాస్యస్పదం..‘ అని వ్యాఖ్యానించారు. వైద్య పరీక్షల అనంతరం కట్టుదిట్టమైన భద్రత మధ్య కాజీపేట లోని రైల్వే కోర్టులో హాజరుపరిచారు. రైల్వే కోర్టులో వాదనలు కొనసాగుతున్నాయి. పాడి కౌశిక్ రెడ్డి క్వారీ యజమానిని భయభ్రాంతులకు గురి చేశాడు.. కౌశిక్‌ను డిమాండ్ చేయాలంటూ ప్రభుత్వ న్యాయవాది వాదించారు. పాడి కౌశిక్ రెడ్డి బెదిరింపులతో మనోజ్ రెడ్డి కుటుంబం భయంతో ఉందని తెలిపారు. ఇది కక్ష సాధింపు కేసు గానే పరిగణించాలంటూ బీఆర్ఎస్ లీగల్ టీం వాదించింది.

# పాడి కౌశిక్ రెడ్డికి ఊరట

## శరతులతో కూడిన బెయిల్ మంజూరు

**వరంగల్,జూన్21 :** హుజూరాబాద్ భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి ఊరట లభించింది. కౌశిక్‌రెడ్డి రిమాండ్‌ను తిరస్కరించిన న్యాయస్థానం అతనికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. క్వారీ యజమానిని బెదిరించిన కేసులో పోలీసులు అతన్ని అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో వైద్య పరీక్షల అనంతరం కాజీపేట రైల్వే కోర్టులో హాజరుపర్చారు. 41ఏ నోటీసులు ఇవ్వకుండా అరెస్టు చేశారని కౌశిక్‌రెడ్డి తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. ఇరు వైపులా వాదనలు విన్న న్యాయమూర్తి.. కౌశిక్‌రెడ్డికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేశారు. భారాస నేతల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని మాజీ ఎంపీ వినోద్ కుమార్ ఆరోపించారు. కాజీపేట కోర్టు.. కౌశిక్‌రెడ్డి రిమాండ్‌ను తిరస్కరించిన అనంతరం భారాస నేతలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజా సమస్యలపై కౌశిక్‌రెడ్డి పోరాడుతున్నందుకే అక్రమ కేసులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. రెండేళ్ల క్రితం కేసులో అరెస్టు చేసి, కుట్ర పూరితంగా సెక్షన్లు మార్చారని ఆరోపించారు. పోలీసులు పెట్టిన సెక్షన్లు సరైనవి కావని తమ న్యాయవాదులు వాదించారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరించినా కోర్టులో న్యాయం జరిగిందన్నారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా తామంతా ప్రజల్లో ఉండి పోరాడుతామన్నారు.

# అరెస్టులను ప్రశ్నిస్తున్నందుకు సిగ్గుండాలి : బల్మూరి వెంకట్



**హైదరాబాద్, జూన్21 :** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అరెస్ట్‌ను మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు ఖండిస్తున్నందుకు సిగ్గుండాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ విమర్శించారు. పైసల దందాలో కౌశిక్‌రెడ్డి అరెస్ట్ అయ్యారని ఎద్దేవా చేశారు. కేటీఆర్, హరీష్‌రావు ఒక్క దొంగకి సపోర్ట్ చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజా సమస్యలపై కౌశిక్‌రెడ్డి ఏమైనా ఉద్యమం చేశారా అని ప్రశ్నించారు. పైసల కోసం క్రషర్ వాళ్లని బ్లాక్‌మెయిల్ చేసినందుకు కౌశిక్‌రెడ్డిని తెలంగాణ పోలీసులు అరెస్ట్ చేశారని చెప్పారు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్. కౌశిక్‌రెడ్డిది బ్లాక్‌మెయిల్ చరిత్ర అని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆరోపించారు. ప్రజలను మోసం చేసిన చరిత్ర కౌశిక్ రెడ్డిదని విమర్శించారు. ఉద్యోగాలు ఇప్పిస్తానని నిరుద్యోగుల నుంచి కౌశిక్‌రెడ్డి చాలా పైసలు తీసుకున్నారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ దొంగలను బయట దేశాలకు పంపించినట్లుగా కౌశిక్‌రెడ్డిని కూడా దేశం దాటించాలని చూశారని ఆరోపించారు. శనివారం గాంధీభవన్‌లో బల్మూరి వెంకట్ మీడియాతో మాట్లాడారు. తమ ఎమ్మెల్యే బ్లాక్ మెయిలర్ అని హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజలు బాధ పడుతున్నారని చెప్పారు. కౌశిక్‌రెడ్డిని గెలిపించినందుకు చాలా బాధపడుతున్నారని పేర్కొన్నారు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్. కేటీఆర్, హరీష్‌రావులు దొంగలకు సపోర్ట్ చేయొద్దని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ హితవు పలికారు. మీరు చేసిన దొంగతనాలు బయట పడతాయని బావ బామ్మర్దులు బనకచర్ల విషయంలో ముందుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. బనకచర్ల విషయంలో వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డితో లోపాయికారి ఒప్పందాలు చేసుకుంది మీరు కాదా అని ప్రశ్నించారు. బావ బామ్మర్దులకు దమ్ము ధైర్యం ఉంటే బనకచర్ల విషయంలో ప్రమాణం చేయాలని బల్మూరి వెంకట్ సవాల్ విసిరారు. వాసాలమర్రిలో ఆగమ్మకు ఇల్లు ఇస్తామని మాజీ సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారని.. ఆ హామీ ఎందుకు నిలబెట్టుకోలేదని ప్రశ్నించారు. కేసీఆర్ పేపర్ టైగర్ అని ఎద్దేవా చేశారు. ఆగమ్మకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిందని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ వెల్లడించారు.

# హైడ్రా అంటే కూల్చివేతలు కాదు

## పర్యావరణహిత నగరాభివృద్ధికి కృషి
## రుణాలు ఇచ్చేముందు బ్యాంకర్లు వివరాలు చూడాలి
## హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టీకరణ



**హైదరాబాద్,జూన్ 21 :** సొంతింటి కలను సాకారం చేయడంలో బ్యాంకర్ల పాత్ర కీలకమైందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. ఇల్లు కొనేందుకు రుణాలిచ్చే ముందు అన్ని విధాలా సరి చూసుకోవాలని బ్యాంకర్లకు సూచించారు. ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ వాల్యుయర్స్, రిజిస్టర్డ్ వాల్యుయ-ర్స్ ఫౌండేషన్, ఎక్షు హైదరాబాద్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'ట్రాన్స్‌ఫర్‌మేటివ్ ఎరాలో వాల్యుయేషన్' అంశంపై జరిగిన జాతీయ సదస్సులో రంగనాథ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సుస్థిర వ్యాపారానికి హైడ్రా దోహదం చేస్తోందని అందరూ గ్రహిస్తున్నారని పేర్కొన్నారు. ఎలాంటి మోసాలకు ఆస్కారం లేకుండా సొంతింటి కలను సాకారం చేయడంలో రియల్ ఎస్టేట్ సంస్థలతో పాటు, ఆ ఇంటికి రుణాలు ఇచ్చే ఆర్థిక సంస్థలు కూడా బాధ్యత వహించాలని రంగనాథ్ సూచించారు.గతేడాది జులై 19న హైడ్రా ఏర్పడిందని.. అంతకుముందు వెలసిన నివాస ప్రాంతాలతో పాటు, అనుమతులు పొంది నిర్మాణ దశలో ఉన్న వాటి జోలికి వెళ్లబోమని స్పష్టం చేశారు. హైడ్రా ఏర్పాటైన తర్వాత నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగిస్తామన్నారు. హైడ్రా అంటే కూల్చివేతలు కాదు.. పర్యావరణ హితమైన నగరాభివృద్ధికి దోహదం చేసే సంస్థగా అందరూ గుర్తిస్తున్నారని వివరించారు. సర్వే నంబర్ ఒకటి చూపించి.. వేరే చోట ఇళ్ల నిర్మాణం చేపడుతున్నవారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆర్థిక సంస్థలు, పరిశ్రమలు, ప్రభుత్వ సంస్థలకు ఆస్తి విలువలను నిర్ణయించడంలో పారదర్శకత, నమ్మకం, కచ్చితత్వాన్ని నిర్ధరించడంలో వాల్యుయేషన్ నిపుణుల పాత్ర చాలా కీలకమైందన్నారు. స్థిరాస్తుల విలువ నిర్ధరించడంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎంత ఉపయోగంగా ఉన్నా.. క్షేత్రస్థాయి పరిశీలన కూడా అంతే ముఖ్యమన్నారు. గొలుసుకట్టు చెరువులను పునరుద్ధరించి.. వరద ముప్పులేని నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలనేది హైడ్రా లక్ష్యమని రంగనాథ్ స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే చెరువులు, నాలాలు, పార్కులు, రహదారుల ఆక్రమణలను నిరోధించి.. ప్రజా అవసరాలకు ఉద్దేశించిన స్థలాలను కాపాడేందుకు హైడ్రా ప్రాధాన్యతనిస్తోందన్నారు. ఓఆర్ఆర్ పరిధిలో వెయ్యికి పైగా ఉన్న చెరువుల పునరుద్ధరణ జరిగి.. పార్కులన్నీ పచ్చగా ఉన్నప్పుడు పర్యావరణ సమతుల్యత సాధించగలుగుతామన్నారు.

# జీహెచ్ఎంసీలో ఒకేసారి 27మంది బదిలీ

**హైదరాబాద్,జూన్21 :** టౌన్ ప్లానింగ్ విభాగంలో ప్రక్షాళన మొదలుపెట్టారు జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ బల్దియాలో టౌన్ ప్లానింగ్‌లో ఒకేసారి 27 మంది అధికారులను బదిలీ చేస్తూ కమిషనర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆకస్మిక బదిలీలతో టౌన్ ప్లానింగ్ అధికారులు షాక్ అవుతున్న పరిస్థితి. ఆరు జోన్ల పరిధిలో భారీగా అధికారుల బదిలీలు జరిగాయి. ప్రజావాణిలో టౌన్ ప్లానింగ్ అధికారులపై ఫిర్యాదులతో ఫోకస్ పెట్టిన కమిషనర్ ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

# 369మందిని పొట్టన పెట్టుకున్న కాసు

## కెబిర్ పార్క్ పేరును జయశంకర్ పార్క్‌గా మార్చాలి
## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న డిమాండ్



**హైదరాబాద్,జూన్21 :** తెలంగాణ ఉద్యమ కారులను పిట్టలను కాల్చినట్టు కాల్చి చంపించిన నరరూప రాక్షసుడు కాసు బ్రహ్మానందరెడ్డి పేరుతో ఉన్న కేబీఆర్ పార్కును ప్రొ. జయశంకర్ నేషనల్ పార్కుగా మార్చాలని ఎమ్మెల్సీ చింతపండు నవీన్‌కుమార్ అలియాస్ తీన్మార్ మల్లన్న డిమాండ్ చేశారు. శనివారం బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్కు వద్దకు తెలంగాణ బీసీ సంఘాల నేతలతో కలిసి వచ్చిన చింతపండు నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు కేబీఆర్ పార్కు వద్ద ప్రొ. జయశంకర్ నేషనల్ పార్కు అంటూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. జై తెలంగాణ.. జై బీసీ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ మాట్లాడుతూ.. 1969లోని తెలంగాణ తొలిదశ ఉద్యమంలో సీఎంగా ఉన్న కాసు బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో 369 మందిని పొట్టన పెట్టుకున్నారని, అలాంటి వ్యక్తి పేరు నగరం నడిబొడ్డున పార్కుకు పెట్టడంతో పాటు విగ్రహాన్ని ఏర్పాటు చేయడం యావత్ తెలంగాణ సమాజానికి సిగ్గుచేటు అన్నారు. బీసీ బిడ్డ అయిన ప్రొఫెసర్ జయశంకర్ పేరును కేబీఆర్ పార్కుకు పెడుతున్నామని, త్వరలోనే కాసు బ్రహ్మానందరెడ్డి విగ్రహాన్ని ఇక్కడినుంచి పెకిలించి పారవేస్తామని హెచ్చరించారు. తెలుగుతల్లి ఫ్లై ఓవర్ బెల్లి లలిత ఫ్లై ఓవర్ మార్చాలని, ఎల్బీనగర్‌లోని మాధవరెడ్డి ఫ్లై ఓవర్‌ను శ్రీకాంతచారి ఫ్లై ఓవర్‌గా మార్చాలని డిమాండ్ చేశారు. ప్రొ. జయశంకర్ నేషనల్ పార్కుగా నామకరణం చేస్తూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగిస్తే కాసు బ్రహ్మానందరెడ్డి విగ్రహాన్ని కూల్చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ పొలిటికల్ జేఏసీ కో ఆర్డినేషన్ కమిటీ చైర్మన్ నందగాని హరిశంకర్ గౌడ్, విశ్వకర్మ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేములవాడ మదన్‌మోహన్ చారి, జేఏసీ నేతలు బందారపు నర్సయ్య, రాళ్లబండి విష్ణుచారి, నాగరాజు, భిక్షపతి, సోమాచారి, బయ్య వెంకటేశ్వర్లు యాదవ్ ,పంతం శ్రీనివాస్, రవికిరణ్ , సీతా యాదగిరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు...



# సింగరేణి ఆధ్వర్యంలో సంప్ స్టోరేజ్ పవర్ ప్లాంట్

## వ్యాప్‌కోస్ లిమిటెడ్ సంస్థకు బాధ్యతలు అప్పగింత

### సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ వెల్లడి



**హైదరాబాద్, జూన్ 21 :** వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా ఇప్పటికే థర్మల్ విద్యుత్, సోలార్ విద్యుత్ ప్లాంట్లను నెలకొల్పిన సింగరేణి సంస్థ మరో వినూత్న విద్యుత్ ఉత్పాదన ప్లాంట్ ఏర్పాటుకు రంగంలోకి దిగింది. సింగరేణి సంస్థ అప్పగించిన బాధ్యతల ప్రకారం వ్యాప్‌కోస్ లిమిటెడ్ సంస్థ మేడిపల్లి ఓపెన్ కాస్ట్ సంపు ఆధారంగా 500 మెగావాట్ల పంపుడు స్టోరేజ్ ప్రాజెక్ట్‌ని నిర్మించడానికి సంబంధించిన పూర్తి అధ్యయనం చేస్తోంది. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో రామగుండం-1 ఏరియాలో మూతబడిన మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గని వాటర్ సంపు ఆధారంగా పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్‌ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. దీనికి సంబంధించిన ప్రాథమిక అధ్యయనాలు పూర్తిచేసిన కంపెనీ సంపూర్ణ ప్రాజెక్ట్ రిపోర్ట్ రూపొందించడానికి వ్యాప్‌కోస్ లిమిటెడ్ అనే ప్రభుత్వ రంగ సంస్థకు బాధ్యతలను అప్పగిస్తూ లెటర్ ఆఫ్ అవార్డును అందజేసినట్లు సీఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. ఈ తరహా ప్రాజెక్ట్ ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రంలో ఎవరూ చేపట్టలేదని సింగరేణి సంస్థ దీనిని ప్రయోగాత్మకంగా చేపట్టడమే కాక విజయవంతంగా నిర్వహిస్తోందన్న నమ్మకం తమకు ఉందని అన్నారు. ఈ ఎ÷-లాంటును ఏర్పాటు చేయనున్న మేడిపల్లి ఓపెన్ కాస్ట్ సంపును, నిర్మాణ ప్రాంతాన్ని ఇప్పటికే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధనశాఖా మాత్యులు మల్లు భట్టి విక్రమార్క సందర్శించారని, ఈ వినూత్న ప్రాజెక్టును చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. జియోలాజికల్, జియోటెక్నికల్, హైడ్రాలజీ అధ్యయనాలతో పాటు సివిల్ డిజైన్లు, ఉత్పత్తి సామర్థ్య అంశాలు మెకానికల్, ఎలక్ట్రికల్ డిజైన్లు, పర్యావరణ సంబంధ అంశాలు, రక్షణ చర్యలు వంటి విషయాలపై సమగ్ర అధ్యయనాన్ని జరిపి డీపీఆర్‌ను రూపొందించాల్సి ఉంటుంది. ఎ÷-లాంట్ నిర్మాణానికి పట్టే సమయం, నిర్మాణపు ఖర్చు, ప్లాంట్ పూర్తయిన తర్వాత ఇక్కడ ఉత్పత్తి అయ్యే విద్యుత్తు అమ్మకాలకు గల అవకాశాలు తదితర అనేక విషయాలను డీపీఆర్‌లో పొందుపరచనున్నారు. ప్రస్తుతం మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గనిలో సుమారు 157 మీటర్ల లోతున భారీ నీటి సంపు ఏర్పడి ఏడాది పొడుగునా భారీ పరిమాణంలో నీరు నిల్వ ఉంటుంది. ఈ నీటిని ఉపరితలంపై నిర్మించనున్న దాదాపు ఇదే పరిమాణం గల మరో భారీ నీటి రిజర్వాయర్ లోకి పగటిపూట సోలార్ విద్యుత్ ద్వారా పంపింగ్ జరుపుతారు. ఈ విధంగా పగటిపూట నింపిన నీటిని భారీ పైపుల గుండా రాత్రివేళ కిందికి పంపిస్తూ ఆ జల శక్తితో, మధ్యలో ఏర్పాటు చేసిన టర్బైన్లను తిప్పడంతో విద్యుత్ ఉత్పత్తి జరుగుతుంది. కింద ఉన్న నీటిని పైకి పంపిణీ చేసి, అలా అక్కడ నిలువ చేసిన నీటిని కిందికి పంపి విద్యుత్తును ఉత్పత్తి చేస్తున్నారు. ఇలా చేయడాన్ని పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్ట్ అని పిలుస్తారు. మూతబడిన మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గనిలో గల భారీ నీటి సంపు, ఉపరితలంలో రిజర్వాయర్ నిర్మించడానికి ఖాళీ ప్రదేశ లభ్యతలు ఇక్కడ ఉండటంతో సింగరేణి మొత్తంలో ఈ ప్రాజెక్ట్‌ని ఇక్కడే ఏర్పాటు చేయాలని ప్రాథమిక అంచనాకు వచ్చారు. ప్రాజెక్ట్ వ్యయం సుమారు రూ.3000 కోట్ల వరకు ఉండవచ్చని అంచనా. అయినప్పటికీ 40 ఏళ్ల పాటు 500 మెగావాట్ల సామర్థ్యం గల ఈ పంప్డ్ స్టోరేజీ ఎ÷-లాంటు సింగరేణికి గట్టి ఆర్థిక పరిపుష్టిని కలిగిస్తుంది. వ్యాప్కోస్ లిమిటెడ్ సంస్థ డీపీఆర్ సిద్ధం చేయగానే నిర్మాణానికి సంబంధించిన టెండర్లు పిలిచే అవకాశం ఉంది. హైదరాబాద్ సింగరేణి భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఛైర్మన్, ఎండీ ఎన్. బలరామ్‌తో పాటు డైరెక్టర్ ఈ అండ్ ఎండీ. సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్వీ.సూర్యనారాయణ, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ఎ÷-లానింగ్ కే. వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్డీఎం సుభాని, జనరల్ మేనేజర్ సీపీపీ ఏ.మనోహర్, జనరల్ మేనేజర్ ÷నాన్స్ అండ్ అకౌంట్స్ ఎం. సుబ్బారావు, ఇంకా వివిధ విభాగాల కార్పొరేట్ జనరల్ మేనేజర్లు, ఏరియా, సంబంధిత జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు .

# జనాభా పెరుగుదలే అభివృద్ధికి ఆటంకం

### కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడి



**న్యూఢిల్లీ, జూన్ 21 :** ఆర్థికంగా దేశం బలపడకపోవడానికి దేశ జాభా కారణమని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అభిప్రాయపడ్డారు. తలసరి ఆదాయం విషయంలో ప్రపంచంలో తొలి పది దేశాల్లో భారత్ ఎందుకు లేదని అడిగిన ఓ ప్రశ్నకు స్పందిస్తూ.. దేశ జనాభా ఇందుకు కారణమన్నారు. జనాభా నియంత్రణను భాషా లేదా మతపరమైన సమస్యగా కాకుండా ఆర్థిక సమస్యగా చూడాలన్నారు. చాలా అభివృద్ధి జరుగుతున్నా.. ఫలితాలు మాత్రం అందరికీ అందడం లేదన్నారు. ఇందుకు జనాభా పెరుగుదలే కారణమన్నారు. గత రెండు పర్యాయాల్లో మోదీ ప్రభుత్వం సాధించిన అనేక విజయాలను ఈ సందర్భంగా గడ్కరీ ప్రస్తావించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తన పాత్రపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గత 11 ఏళ్లలో చూసింది కేవలం న్యూస్ రీల్ మాత్రమేనని, అసలైన సినిమా ఇంకా మిగిలే ఉందని వ్యాఖ్యానించారు. ఏదేమైనా తాను చేయాల్సిన పనులను పార్టీ నిర్ణయిస్తుందని, ఏ బాధ్యతలు అప్పగించినా నిర్వర్తించేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. 'ఇప్పటివరకు చూసిందంతా న్యూస్ రీల్ మాత్రమే. అసలైన సినిమా ఇంకా ప్రారంభం కాలేదు. కార్యకర్తలు ఏం చేయాలి, బాధ్యతలు ఏంటనే విషయాన్ని పార్టీ నిర్ణయిస్తుంది. పార్టీ అప్పగించిన బాధ్యతలను నేను నిర్వర్తిస్తా. ఇటీవల రోడ్ల పనుల కంటే వ్యవసాయం ఇతర సామాజిక కార్యక్రమాలపై నేను ఎక్కువగా దృష్టి సారిస్తున్నా' అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. 11ఏళ్ల మోదీ పాలన గురించి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన గడ్కరీ.. విదర్భలో రైతుల ఆత్మహత్యలను ఆపేందుకు కృషి చేయాలన్నదే తన కోరిక అన్నారు.

# ఇరాన్‌పై ఇజ్రాయిల్ దాడులు సమర్థనీయం కాదు

### భారత్ దౌత్యనీతిని ప్రదర్శించాలి : సోనియా



**న్యూఢిల్లీ,జూన్ 21 :** ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడిని కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఖండించారు. మోదీ ప్రభుత్వ వైఖరిపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇజ్రాయెల్, ఇరాన్ విషయంలో భారత్ మౌనం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇరాన్ - ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతపై సోనియా గాంధీ స్పందించారు. భారత్ చారిత్రక నైతిక స్థైర్యాన్ని కోల్పోయిందని.. మానవ హక్కుల ఉల్లంఘనలపై మౌనం బాధాకరమన్నారు. అంతర్జాతీయ మానవతా బాధ్యతను గుర్తు చేశారు. ఈ మేరకు సోనియా గాంధీ ఓ వ్యాసం రాశారు. దాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సోషల్ మీడియా ఎ÷-లాట్‌ఫామ్‌లో పంచుకున్నారు. ఇరాన్ భారతదేశానికి మిత్ర దేశమని, ఇరు దేశాల మధ్య సంబంధాలు ఎల్లప్పుడూ బాగానే ఉన్నాయని సోనియా గాంధీ ఆ వ్యాసంలో పేర్కొన్నారు. ఇరాన్- భారత్ మధ్య స్నేహానికి ఉదాహరణగా.. 1994 నాటి జమ్మూ కశ్మీర్ సమస్యను గుర్తు చేశారు. 1994లో ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కమిషన్‌లో కశ్మీర్ అంశంపై భారతదేశాన్ని విమర్శించే తీర్మానాన్ని తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఈ తీర్మానాన్ని నిరోధించడంలో ఇరాన్ సహాయపడిందన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా భారత్- ఇజ్రాయెల్ మధ్య వ్యూహాత్మక సంబంధాలు బలపడుతున్నాయని సోనియా గాంధీ పేర్కొన్నారు. ఈ ప్రత్యేక పరిస్థితిలో.. శాంతి, సంభాషణల వారధిగా మారడానికి భారతదేశానికి దౌత్య శక్తి, నైతిక బాధ్యత ఉందని ఆమె అన్నారు. ఇది కేవలం ఒక వియుక్త సూత్రం కాదని, పశ్చిమాసియా దేశాలలో నివసిస్తున్న.. పౌరులందరి భద్రతకు సంబంధించిన విషయం అని స్పష్టం చేశారు. వారి భద్రతను తీవ్రంగా పరిగణించి, ప్రభుత్వం విదేశీ దౌత్యంలో తన స్థానాన్ని బలోపేతం చేసుకోవాలని కోరారు. 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్ పై హమాస్ జరిపిన దాడిని సోనియా గాంధీ ఖండించారు. హమాస్ పై ఇజ్రాయెల్ జరిపిన ప్రతీకారం.. భయంకరమైనదిగా, అసమానమైనదిగా అభివర్ణించారు. ఈ దాడిలో ఎన్నో ఇళ్ళు, కుటుంబాలు, ఆసుపత్రులు నాశనమయ్యాయని.. 55,000 మందికి పైగా పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఇంత భయంకరమైన దాడిని చూసి కూడా భారత్ మౌనంగా ఉండట కూడదన్నారు. ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంలో భారత్ కల్పించుకోకపోవడాన్ని ఆమె విలువ లొంగుబాటుగా ఉన్నదని విమర్శించారు. ఈ విషయంలో భారత్ వైఖరి స్పష్టంగా ఉండాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించడానికి, అందుబాటులో ఉన్న అన్ని దౌత్య మార్గాలను అనుసరించాలని ఆమె సూచించారు.

# ఎయిరిండియా విమాన ప్రమాదంలో భద్రతా లోపం

### ముగ్గురు ఉద్యోగులపై వేటు వేయాలని డిజిసిఎ సిఫార్సు

**న్యూఢిల్లీ,జూన్21 :** గత గురువారం గుజరాత్‌లో ఘోర విమాన ప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. దేశీయ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో బిల్డింగ్‌పై కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో 270 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన నేపథ్యంలో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ కీలక ఆదేశాలు జారీ చేసింది. భద్రతా లోపానికి కారణమైన ముగ్గురు ఉద్యోగులను తొలగించాలని ఎయిర్ ఇండియాను ఆదేశించింది. ఈ విషయాన్ని సంబంధిత వర్గాలు శనివారం వెల్లడించాయి. ఆ ముగ్గురు అధికారుల్లో ఎయిర్‌లైన్ డివిజనల్ వైస్ ప్రెసిడెంట్ కూడా ఉన్నట్లు తెలిసింది. అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిర్ ఇండియా విమానం ఎయిర్‌పోర్ట్‌కు సమీపంలోని ఓ బిల్డింగ్‌పై కుప్పకూలిన విషయం తెలిసిందే. విమానం కూలిన అనంతరం 1,000 డిగ్రీల ఉష్ణోగ్రతతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ దుర్ఘటలో మొత్తం 270 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. పలువురు గాయపడ్డారు. ఇక ఈ ఘటనలో మృతదేహాల గుర్తింపు పక్రియ కొనసాగుతోంది. అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రిలో డీఎన్ఏ పరీక్ష ద్వారా మృతదేహాలను అధికారులు గుర్తిస్తున్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్నారు.

# కొనసాగుతున్న ఆపరేషన్ సింధు

### ఇరాన్ నుంచి మరో 310 మంది విద్యార్థులు రాక



**న్యూఢిల్లీ,జూన్ 21 :** ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధం కొనసాగుతుండటంతో ఇరాన్‌లో చిక్కుకున్న భారతీయులను స్వదేశానికి తీసుకువచ్చేందుకు భారత ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ సింధు' కొనసాగుతోంది. ఇందులో భాగంగా మరో ప్రత్యేక విమానం టెహ్రాన్ నుంచి శనివారం సాయంత్రం న్యూఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయానికి సురక్షితంగా చేరుకుంది. ఇందులో 310 మంది భారతీయ విద్యార్థులు ఉన్నారు. వీరందరికీ వారి కుటుంబ సభ్యులు, అధికారులు సాదర స్వాగతం పలికారు. దీంతో 827 మంది భారతీయులను ఇప్పటివరకూ సురక్షితంగా స్వదేశానికి తీసుకువచ్చినట్టు కేంద్ర విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. యుద్ధం, ఉద్రిక్తతల నడుమ తమకు సురక్షితంగా తీసుకువచ్చిన భారత ప్రభుత్వానికి విమానాశ్రయానికి చేరుకున్న విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఇరాన్ నుంచి తమను తరలించేటప్పుడు చక్కటి వసతి, లంచ్, డిన్నర్ వంటివన్నీ సకాలంలో అందించారని, తిరిగి స్వదేశానికి రావడం సంతోషంగా ఉందని అల్మాస్ రిజ్వి అనే స్టూడెంట్ తెలిపారు. ఇండియన్ ఎంబసీ ఎంతో సాయం చేసిందని, బారత ప్రభుత్వం తమపట్ల చాలా శ్రద్ధ తీసుకుందని చెప్పారు. ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా ఈనెల 20వ తేదీన ఇరాన్ నుంచి 290 మంది విద్యార్థులు ఢిల్లీకి చేరుకున్నారు. ఇరాన్ ప్రభుత్వం భారతీయుల కోసం గగనతలాన్ని తెరవడంతో పాటు అక్కడి నుంచి విమానాల ద్వారా సుమారు వెయ్యి మంది భారతీయులను తరలించేందుకు అనుమతించింది. దీనికి ముందు జూన్ 19న 110 మంది భారతీయ విద్యార్థులు అర్మేనియా, దోహా మీదుగా ఢిల్లీకి చేరుకున్నారు.

# రేవంత్‌వి చిల్లర రాజకీయాలు : దాసోజు శ్రవణ్



**హైదరాబాద్,జూన్21 :** సీఎం రేవంత్ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు బీఆర్ఎస్ నేతలపై నరనరాన విషం నింపుకుని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాడని ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో దాసోజు శ్రవణ్ మీడియాతో మాట్లాడారు. మోదీని నొప్పించకుండా.. చంద్రబాబును మెప్పించాలి అనే ధోరణితో రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారు. మిడిమిడి జ్ఞానంతో మిడతలా ఎగిసిపడుతున్నాడు. తెలంగాణకు శాపంగా మారాడు రేవంత్ రెడ్డి. తెలంగాణ ప్రజల గురించి రేవంత్ రెడ్డికి పట్టదా..? చంద్రబాబుకు రేవంత్ రుణపడి ఉండాలి తప్పు లేదు. కొడంగల్‌లోనో, నీ ఫార్మ్ హౌజ్‌లో చంద్రబాబు గుడి కట్టుకో తప్పులేదు. చంద్రబాబు గురించి గోదావరి ,కృష్ణా జలాలను ఫణంగా పెడితే మాత్రం రేవంత్ రెడ్డికి కర్రు కాల్చి వాత పెడుదాం జాగ్రత్త అని దాసోజు శ్రవణ్ హెచ్చరించారు. బుద్ది జ్ఞానం లేకే రేవంత్ రెడ్డి కేసీఆర్‌కు నీళ్ల పట్ల చిత్తశుద్ధి లేదంటున్నాడు. కేసీఆర్‌కు నీళ్లపై శ్రద్ధ లేకుంటే తెలంగాణ ఇంత సస్య శ్యామలం అయ్యేదా..? కేసీఆర్ హయంలో తెలంగాణలోని 86 శాతం సాగు యోగ్యమైన భూమిగా మారింది. రేవంత్ హయంలో 2 శాతం తగ్గింది. కేసీఆర్ గోదావరి జలాలను వాడుకుని తెలంగాణను సస్యశ్యామలం చేశాక రాయలసీమకు నీళ్లివ్వాలి అన్నాడు. ఇందులో తప్పు ఏం ఉంది..? అపెక్స్ కౌన్సిల్‌లో కేసీఆర్ చేసిన వాదనలు రేవంత్ రెడ్డి తప్పుగా ప్రచారం చేస్తున్నారు. ఎజెండా నెంబర్ 5ను ఉద్దేశపూర్వకంగా రేవంత్ విస్మరించి ఎజెండా 1 గురించి మాట్లాడుతున్నారు. తెలంగాణ అనుమతి లేకుండా ఏపీలో గోదావరి ప్రాజెక్టులకి అంగీకరించమని కేసీఆర్ స్పష్టం చేశారు. 2020 అక్టోబర్ 2న అప్పటి జలవనరుల శాఖ మంత్రి గజేంద్ర షెకావత్ కు రాసిన లేఖలో సముద్రం లో కలుస్తున్న 3 వేల టీఎంసీ ల్లో 1950 టీఎంసీలు తెలంగాణ కు కేటాయించాలని కేసీఆర్ కోరారు. గోదావరి లో హక్కుగా ఉన్న 968 టీఎంసీలకు తోడు 1950 టీఎంసీలు కావాలని అంటే దాదాపు 3 వేల టీఎంసీలు కావాలని కోరారు. వెయ్యి టీఎంసీలు చాలు అంటున్న రేవంత్ రెడ్డి తెలంగాణ ద్రోహి కాదా..? నీ తాత జాగీరా రేవంత్ రెడ్డి వెయ్యి టీఎంసీలు చాలు అనడానికి. చంద్రబాబును అడుక్కుంటావా..? అని దాసోజు శ్రవణ్ నిలదీశారు. 2023లో హరీష్ రావు కేంద్రానికి రాసిన లేఖను కళ్లు పెద్దవి చేసుకుని చూడు రేవంత్ రెడ్డి వాస్తవాలు తెలుస్తాయి. 2017 జూన్ 26న కృష్ణా జలాల్లో వాటా కోసం మరో లేఖ కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం రాసింది. 299 టీఎంసీలు తాత్కాలిక అవగాహన మాత్రమే.. ఫైనల్ అగ్రిమెంట్ కాదు. ఇది రేవంత్‌కు కూడా తెలుసు. సెక్షన్ 3 ప్రకారం కృష్ణా ట్రిబ్యునల్‌లో వాదన జరగాలని 32 సార్లు లేఖలు రాసి కేసీఆర్ చివరకు విజయం సాధించారు అని శ్రవణ్ గుర్తు చేశారు.




# హంతకి సోనమ్‌కు 13 రోజుల జ్యుడిషియల్ కస్టడీ

### షిల్లాంగ్‌లోని జిల్లా షెషన్స్ కోర్టు ఆదేశం


**షిల్లాంగ్, జూన్ 21 :** హనీమూన్‌కు వెళ్లి హత్యకు గురైన రాజా రఘువంశీ కేసులో ఆయన భార్య, కీలక నిందితురాలు సోనమ్ కి షిల్లాంగ్‌లోని జిల్లా షెషన్స్ కోర్టు 13 రోజుల జ్యుడిషయల్ కస్టడీకి ఆదేశించింది. ఆమెతో పాటు ఆమె బాయ్‌ఫ్రెండ్, మరో నిందితుడు రాజ్ కుష్వాహకు సైతం జ్యుడిషయల్ కస్టడీ విధించింది. హనీమూన్ ట్రిప్‌లో హత్యకు గురైన రాజ రఘువంశీ కేసు తీవ్ర సంచలనం సృష్టించింది. ఈ హత్యతో ప్రమేయం ఉన్న సోనమ్, కుష్వాహ, మరో ముగ్గురిని పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. కాగా, సోనమ్, రాజా కుష్వాహలను జ్యుడిషియల్ కస్టడీలోకి తీసుకోవాలని అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ తుషార్ చందా ఆదేశించారు. జ్యుడిషియల్ కస్టడీకి ఇవ్వాలని ఇన్వెస్టిగేటింగ్ అధికారి కోరగా, నిందితుల కస్టడీని పోలీసులు కోరలేదు. కాగా, ఎనిమిది రోజుల కస్టడీలో పోలీసు ఇన్వెస్టిగేటర్స్‌ను సోనమ్ తప్పుదారి పట్టించారని రాజా రఘువంశీ పెద్ద సోదరుడు సచిన్ రఘువంశీ ఇండోర్‌లో మీడియాతో మాట్లాడుతూ ఆరోపించారు. కుట్ర పథకాన్ని పూర్తి స్థాయిలో వెలికి తీసేందుకు, నిందితులను మరింత లోతుగా ప్రశ్నించేందుకు పోలీసు రిమాండ్‌ను పొడిగించాలని ఆయన డిమాండ్ చేశారు. కీలక సమాచారాన్ని సోనమ్ దాచిపెట్టిందని, మరింత సమగ్ర విచారణ కోసం నిందితులను ఇండోర్‌కు ట్రాన్స్‌ఫర్ చేయాలని అన్నారు. ఈ కుట్రలో సోనమ్ కుటుంబసభ్యులు, సన్నిహితుల ప్రమేయానికి అవకాశం ఉందని, వీరికి నార్కో టెస్టులు జరపాలని కోరారు. ఈ స్థాయిలో హత్యకు లాన్ చేయడం అంత సులభం కాదని, ఆమెకు సన్నిహితంగా ఉన్న వారిని మరింత లోతుగా విచారించాలని అన్నారు. రాజా రఘువంశీ తల్లి ఉమా రఘువంశీ భావోద్వేగానికి గురయ్యారు. తన కొడుకును ఎందుకు చంపిందో సోనమ్ వివరణ ఇవ్వాలని, నిజం ఆమె నోట వెంట వినేంతవరకూ తనకు శాంతి లేదని అన్నారు. ఈ కేసులో ప్రమేయమున్న ఏ ఒక్కరినీ వదిలిపెట్టకుండా విచారణ జరపాలని దర్యాప్తు అధికారులను కోరారు. మే 11న వివాహం చేసుకున్న రాజా, సోనమ్ దంపతులు మే 20న హనీమూన్ ట్రిప్ కోసం మేఘాలయ వెళ్లారు. మే 23 నుంచి రాజా కనిపించకుండా పోయాడు. అయితే పదిరోజుల తర్వాత జూన్ 2న అతని మృతదేహం ఈస్ట్ కాశీ హిల్స్ జిల్లాలో కనిపించడం సంచలనమైంది. సోనమ్ తన బాయ్‌ఫ్రెండ్‌తో కలిసి కిరాయి గూండాలతో ఈ హత్య చేయించినట్టు పోలీసు విచారణలో తేలింది.

# 27 కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ప్రత్యేక సమావేశం

**హైదరాబాద్,జూన్ 21 :** కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ప్రత్యేక సమావేశం ఈనెల 27న జరగనుంది. బోర్డులో పనిచేస్తున్న ఇంజనీర్లు, ఉద్యోగులకు గతంలో ఇచ్చిన ప్రత్యేక ఇన్సెంటివ్‌లకు సంబంధించిన అంశంపై కేఆర్ఎంబీ ప్రత్యేకంగా భేటీ కానుంది. ప్రత్యేక ఇన్సెంటివ్‌లకు సంబంధించిన మొత్తాన్ని వారి నుంచి రికవరీ చేయాలన్న అంశం రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం వరకు వెళ్లింది. హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పు కూడా ఇచ్చింది. ఇందుకు సంబంధించి రెండు రాష్ట్రాలతో చర్చించి ఓ నిర్ణయానికి రావాలన్న ఉద్దేశంతో బోర్డు ఈనెల 27న ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసింది. కృష్ణా బోర్డు 20వ ప్రత్యేక సమావేశం హైబ్రిడ్ విధానంలో జరగనుంది. ఈ మేరకు బోర్డు సభ్యకార్యదర్శి డీఎం రాయిపురే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల అధికారులకు సమాచారం ఇచ్చారు.



# ఎవరికి వారే.. యమునా తీరే!


భారతీయ జనతా పార్టీ
H.No. 4-1-548/2, Balaji Road, KORUTLA - 505 326. Dist: Jagtial, Telangana

## కోరుట్ల బిజెపిలో ఏం జరుగుతోందసలు.!?

- కోరుట్ల బిజెపిలో 'డబుల్ గేమ్'.?
- మీడియాకు 'పొద్దున ఒక లేఖ-సాయంత్రం మరో లేఖ'
- పొద్దున ప్రకటించిన కార్యవర్గం..సాయంత్రం రద్దైనట్లు ప్రకటన
- రెండు 'లెటర్ ప్యాడ్ లేఖ'లపై సంతకాలు ఒకరివేనా.?

**కోరుట్ల బిజెపి లో 'అంతర్గత కుమ్ములాటల భాగోతం' మరోసారి రచ్చకెక్కింది. గత కొంత కాలంగా 'బహు నాయకత్వ పోరు' పార్టీ బయటకు కనిపించేట్టే కుక్కలు చింపిన విస్తరిలా మారిందన్న విమర్శలున్నాయి.ఇటీవల కోరుట్ల పట్టణ అధ్యక్ష మార్పు జరిగితే పార్టీ బలోపేతం అవుతుందన్న ప్రచారం జరిగింది. 'కట్టర్'నేతలు.. బలమైన 'కార్యకర్తలు' ఆశించినట్టు జరుగకుండా ప్రతిపక్ష పార్టీలకు 'అమ్ముడు పోయినట్టు' అదే అత్తెసరు పట్టణ కార్యవర్గాన్నే కొనసాగి స్తున్నట్లు ప్రకటించడంతో 'అసలు-సిసలు' కార్యకర్తలు ఏక్ ధమ్ డీలా పడిపోయారు. ఇక పార్టీ బతికి బట్టకట్టినట్టే నన్న తీరుతో ఏదో ఉన్నామంటే ఉన్నామన్న తీరుతో మూసుకుని ఎవరి పనుల్లో వారు ఉండిపోయారు. ఆఖరుకి జిల్లా అధ్యక్షులైనా 'దమ్మున్న నాయకుడు' వస్తాడనుకుంటే.. అక్కడా ఇంతకంటే.. బలహీన నాయకుడికి పగ్గాలప్ప జెప్పడంతో పార్టీ నీరసపడిపోయి. నీళ్లొదిలేశారు. స్థానిక ఎన్నికల సమయంలో ఇక గెలిచినట్టే అంటూ. నీళ్లారిచ్చి దండం పెట్టేశారెపుడో.!**

**- నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య )**




### బట్టబయలైన గ్రూపులు

స్వామీజీ బంఢారం.. బట్టబయలైనట్టు.. దొంగలు పడ్డ ఆర్నెల్లకు కుక్కలు మొరిగాయన్నది నిజాన్ని నిజం చేస్తూ.. ప్రస్తుత అధ్యక్షుల వారు 'తన డ్రీమ్-జంబో' కార్యవర్గాన్ని ప్రకటించేశారు శుక్రవారం పొద్దున. అదేందో.. సోషల్మీడియాలో 'హ్యాపీ నియామకాలను'..' హార్టీ కంగ్రాట్స్'గా మారకముందే.. అనివార్య కారణాల వల్ల 'పొద్దున ప్రకటించిన కార్యవర్గం' రద్దు చేస్తున్నట్టు మరో లేఖ మీడియాకు చేరడంతో గందరగోళం ఏర్పడింది. ఈ రెండు లెటర్లను జాగ్రత్తగా గమనిస్తే తొలుత విడుదల చేసిన జాబితాలో తనకు కావాల్సిన వారి పేర్లన్నీ ఓపికతో 'కంప్యూటర్ టైపింగ్' చేసి మీడియాకు ఇచ్చిన లెటర్ పై సంతకం చేసి ఇచ్చినట్టుగా ఉంది. పైగా అందులో ఆఖరున ఈ నియామకాలు తక్షణమే అమలులోకి వస్తాయని పేర్కొనడం గమనార్హం. అయితే.. అదలా ఉంచితే.. సాయంత్రం విడుదల చేసిన లేఖ చేతిరాతతో ఉన్నట్టు..ఆ సంతకం కూడా అధ్యక్షుడిది కాదన్నది చూస్తేనే అర్థమవుతోంది.

### ఇక్కడే..ఓం ఆసక్తికరమైన ట్విస్ట్.!

కాగా.. ఈ రెండు లెటర్లు కూడా ఒకే లెటర్ ప్యాడ్ నుంచి చించినవే అయితే..మొదటి కార్యవర్గం సాయంత్రం వరకే ఎందుకు రద్దు చేయబడిందన్న అనుమానాలు రేకెత్తిస్తుంది.కాదు..ఇది అధ్యక్షుడు విడుదల చేయలేదు.! వేరే ఎవరో 'రద్దు' చేసినట్టు ప్రకటించారు అంటే..పార్టీలో ఎవరికి వారే..యమునా తీరే యవ్వారం లాగా 'డబుల్ గేమ్' ఆడుతున్నారన్నది స్పష్టంగా కనిపిస్తోంది.మరి ఆ రద్దు చేసిన 'షాడో' అధ్యక్షుడు ఎవరై ఉంటారని పార్టీలోనే కాదు..పట్టణంలో కూడా చర్చానీయాంశమైంది. ఇలా పార్టీలో పదవుల కోసం కొట్టుకునే వీరు 'కోరుట్ల మున్సిపల్ భవనం'పై-బిజెపి జెండాను ఎగురవేశారంటే ఎవరు నమ్ముతారు.. ఎవరి ముఖం చూసి వీరికి ఓట్లేస్తారని అప్పుడే చర్చలు మొదలెట్టేశారు. ఈ కొత్త తరహా వివాదాన్ని పరిష్కరించే బాధ్యతలు ఏం తీసుకుంటారు.? ఎవరు తీసుకుంటారని కోరుట్లలో ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది.!

### ఇదే..ఆ-నూతన కార్యవర్గం

భారతీయ జనతాపార్టీ కోరుట్ల పట్టణశాఖ అధ్యక్షులు బింగి వెంకటేష్ అధ్యక్షతన బిజెపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణశాఖ నూతన కార్యవర్గాన్ని నియ మించినట్లు ఆ పార్టీ మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బిజెపి కోరుట్ల పట్టణ శాఖ ఉపాధ్యక్షులుగా.. కంఠం ఉదయ్.. ముల్క అంజనేయులు.. ఒల్లోజి నాగేష్.. ఆదిపిల్లి మహేష్.. అక్కెనపెల్లి వెంకటరమణ.. ఉరుమల్ల నరేష్..ఉప్పులూటి రాఘవులు.. తోట రాజేష్ లను నియ మించారు అదే విధంగా.. ప్రధాన కార్యదర్శులుగా ఎర్ర రాజేందర్.. ఇట్యాల నవీన్.. చెట్లపెల్లి సాగర్ను నియమించారు. ఇక కార్యదర్శులుగా.. చెట్లపెల్లి ఓం ప్రకాష్..మ్యాకల గణేష్. రాధరపు. సత్యనారయణ..ఎర్ర హారిక..గడ్డం రాజశేఖర్..ఎంఎస్ అక్కల్..నారవేని అశోక్.. మాడవేణి స్వప్న.. చిట్యాల రాజేందర్ కుమార్ బింగి మేఘన.. కైరంకొండ రాజ గంగాధర్.సుధావేణి కీర్తనలను నియమించారు. అలాగే కోశాధికారిగా. నేమూరి విజయ్ కుమార్ కు బాధ్యతలు అప్పగించారు. ఇదే విధంగా కార్యవర్గ సభ్యులుగా..తోట దుర్గ ప్రసాద్..దామ శ్రావణ్..కచ్చు రమేష్..జాగిలం శంకర్ .ఎంఎ చాంద్ పాష..వాసం లోకేష్..సంపతి మల్లేషం.. సంకు రమేష్..తునికి శ్యామ్..ఉమ్మడి శేఖర్ జాప నరేష్..గజ్జి రంజిత్..ఆడెపు నవీన్..శనిగారపు గంగరాజం..అందుర్తి రమేష్..పిట్టల హేమలత .చింతకింది గోపాల్..తిప్పిరి వంశీ.నల్ల రాజ్ కుమార్.మామిడి మల్లేషం. ముల్క మణిరాజ్ లను నియమించినట్టు పట్టణశాఖ అధ్యక్షుడు బింగి.వెంకటేష్ మీడియా కు పంపిన లేఖలో పేర్కొన్నారు.



# నార్లు పోసుకునుటకు అవగాహన కల్పించాలి

**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో శనివారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ మరియు వ్యవసాయ శాఖ అనుబంధ శాఖల అధికారులు హార్టి కల్చరల్ అధికారి, జిల్లా కోఆపరేటివ్ అధికారి, జిల్లా మార్కెటింగ్ అధికారులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాన కాలపు పంటల ప్రణాళిక - 2025 ముందస్తు ఏర్పాట్ల పైన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారధ సంబంధితహొవ్యవసాయ అధికారులు మరియు వ్యవసాయ విస్తరణ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడమైనది. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో అన్నదాతకు అందుబాటులో ఉంటూ జూన్ మాసంలోనే వరినారులు పోసుకొని ముందస్తుగా పంటలు వేయాలని రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా లోనిహొరానున్న ఖరీఫ్ సీజన్ లోహొపంట మార్పిడి పంటలు, కూరగాయలు ఎక్కువగా వేయుటకు, మిరప పండించు రైతులకి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి నాణ్యమైన మిరప దిగబడిన సాధించడానికి అలాగే కందులు ఇతర పంటలు వెయ్యాలని శాస్త్రవేత్తలతో రైతులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలు వేయాల్సిందిగా ముందస్తు విత్తనాలు వేయుటకు ప్రణాళికలు సిద్ధం చేస్తూ రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. రైతులకి అవసరమైన వరకే పురుగు మందులు ఎరువులు పంటలకు వేయాలని సూచించారు. అవసరం ఉన్న ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచాలని తెలియజేశారు గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఈ టోకెన్ సిస్టం ని ఏర్పాటు చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖను ఆదేశించారు. ఈ సమీక్షలు జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అనసూయ జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ జిల్లా కోపరేటివ్ అధికారి నీరజ సహాయ వ్యవసాయ సంచాలకు నర్సంపేట దామోదర్ రెడ్డి మండల వ్యవసాయ అధికారులు వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.



## ఘనంగా యోగా దినోత్సవం



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హరిజనవాడలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు నసీమునిసాబేగం, ఉపాధ్యాయురాలు శారదా దేవి లు మాట్లాడుతూ, నిత్యం యోగా చేయడం వలన శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగు పడడంతో పాటు జ్ఞాపక శక్తి, ఏకాగ్రత పెరుగుతుందన్నారు. యోగపట్ల విద్యార్థులలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరి లక్ష్మన్ కలిసిన టీపీసీసీ గల్ఫ్ కన్వినర్ నరేశ్ రెడ్డి




**నేటి సాక్షి- మేడిపెల్లి దుమాల అనీల్ జూన్ 21 :** షెడ్యూల్ కులాల అభివృద్ధి, గిరిజన సంక్షేమం, మైనార్టీ సంక్షేమం, వికలాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ ల సాధికారిక శాఖ మాత్యులుగా బాధ్యతలు స్వీకరించిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని సెక్రటేరియట్ లోని ఆఫీసులో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన టిపిసిసి గల్ఫ్ కన్వీనర్ భీమారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, వారి వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ధనుంజయ రెడ్డి, భీమారం గ్రామ శాఖ అధ్యక్షులు బక్కూరి నరేష్, తదితరులు ఉన్నారు.

## లార్డ్ వృద్ధాశ్రమంలో అన్నదానం



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** గ్రేటర్ పరిధిలోని భీమారం -పలివెల్పుల రోడ్డులో గల లార్డ్ వృద్ధాశ్రమంలో శనివారం బి. ఆర్. ఎస్ నాయకుడు జక్కుల రాజాకిషన్ (రాధా కిషన్) వర్ధంతి సందర్భంగా ఆయన తండ్రి, సోదరుడు జక్కుల సమ్మయ్య, జక్కుల విజయకుమార్ ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ తన సోదరుడు రాజా కిషన్ ప్రతి వర్ధంతికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం వృద్ధులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేయడం వారితో కలిసి మమేకమై రోజు గడపడం ఆత్మ సంతృప్తినిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ మిత్రులు తోట రమేష్, ఇంద్రాక్షి భార్గవ్, నేరెళ్ల మధుమోహన్, వంగల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రపంచ యోగ దినోత్సవం




**నేటి సాక్షి. కొడిమ్యాల 21.జూన్ :** ప్రపంచ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం ప్రధానోపాధ్యాయులు విజయేంద్ర. ఆధ్వర్యంలో విద్యార్థులతో యోగ కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు విజయేంద్ర. మాట్లాడుతూ యోగ చేయడం వల్ల మానసిక ప్రశాంతత, ఆరోగ్యం మరియు ఏకాగ్రత పెరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ ఉమ, యువనాయకులు బోగ. రాకేష్, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం చూపిన ఎంపీ

### చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామీణ ప్రాంతాల ప్రజానీకం



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** గంగాధర నెల్లూరు నియోజకవర్గం, జీడీ నెల్లూరు మండలం, వేపంజేరి సమీప ప్రాంతమైన బంగారెడ్డి పల్లె గ్రామ పంచాయతీ, శెట్టి ఫోరం గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యకు, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు చొరవతో పరిష్కారం లభించింది. దీంతో వేపంజేరి, శెట్టి ఫోరం గ్రామీణ ప్రాంతాల ప్రజానీకం హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎంపీ దగ్గుమళ్ళకు కృతజ్ఞతలు.., కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. జీడి నెల్లూరు మండలంలోని వెపంజేరి, బంగారెడ్డి పల్లె గ్రామ పంచాయతీ,శెట్టి ఫోరం గ్రామీణ ప్రాంతాల మధ్య హైవే రోడ్డును ఏర్పాటు చేయడంతో ఆ పరిసర ప్రాంతాల్లో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గ్రామ ప్రజలు తమ నిత్య కార్యకలాపాలను నిర్వహించుకోలేక ఇబ్బందులు పడేవారు. ఈ క్రమంలో తాము పడుతున్న కష్టాలను చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావుకు మొరపెట్టుకున్నారు.జాతీయ రహదారి కింది భాగంలో అండర్ ప్యాసేజ్ నిర్మాణం ద్వారా దీర్ఘకాలిక సమస్యకు పరిష్కార మార్గాన్ని చూపాలని విన్నవించారు.తక్షణమే స్పందించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ.., అండర్ ప్యాసేజ్ నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు విజ్ఞప్తిని మన్నించిన ఎన్డీఏ సర్కార్.., తక్షణమే అండర్ బ్రిడ్జి నిర్మాణాన్ని శరవేగంగా పూర్తి చేయించింది. గ్రామీణ ప్రాంత ప్రజానీకానికి రాకపోకలకు అంతరాయం లేకుండా మార్గాన్ని సుగమం చేసింది. దీంతో వేపంజేరి, శెట్టి ఫోరం గ్రామీణ ప్రాంత ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు కృషిని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చిత్తశుద్ధిని కొనియాడుతున్నారు.

# వైద్య చరిత్రలో డాక్టర్ హరీశ్ రాజ్ రికార్డు

### మైక్రో బయాలజీలో ఎండీ పట్టా సొంతం

### ఆదర్శంగా మంచిర్యాలడీఎంహెచ్ఓ

### విధులు నిర్వహిస్తూనే అత్యుత్తమ డిగ్రీ

### డీఎంహెచ్ఓకు వెల్లువెత్తుతున్న అభినందనలు



**నేటి సాక్షి, మంచిర్యాల:** వైద్య చరిత్రలో మంచిర్యాల డీఎంహెచ్ఓ డాక్టర్హరీశ్రాజ్ రికార్డు సృష్టించారు. వైద్యశాస్త్రంలో ఇప్పటి వరకు ఎవరికీ సాధ్యపడని మైక్రోబయాలజీలో ఎండీ పట్టాను సొంతం చేసుకున్నారు. ఈ పట్టా పొందిన వారిలో మొదటి వ్యక్తి డాక్టర్హరీశ్రాజ్. ఇటు ఉద్యోగం చేస్తూ, అటు ఎండి పట్టా పొందడం ఘన చరిత్రగా చెప్పొచ్చు. ఆయన సాధించిన విజయంపై జిల్లా ప్రభుత్వ వైద్యులతో పాటు ప్రైవేటు వైద్యులు, సన్నిహితులు ఆయనను అభినందనలతో ముంచెత్తుతున్నారు. 1985లో కాకతీయ మెడికల్ కళాశాల వరంగల్ లో ఎంబీబీఎస్ పూర్తి చేసిన ఆయన, ప్రభుత్వ ఉద్యోగిగా సేవలందించారు. ఒక్కో మెట్టు ఎక్కుతూ డీఎంహెచ్ఓ స్థాయికి ఎదిగారు. హరీష్ రాజ్ ఇప్పటివరకు పలు జిల్లాలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిగా పనిచేశారు. ఇటు ఉద్యోగ బాధ్యతలను పూర్తి స్థాయిలో నిర్వహిస్తూ, తన కల అయిన మైక్రోబయాలజీ ఎండీ పట్టా కోసం 2012లో వరంగల్లోని కాకతీయ మెడికల్ కాలేజ్ వరంగల్ లో చేరారు. ఇటీవల మైక్రో బయాలజీయాలజీలో పట్టా పొందారు. ఇప్పటివరకు ఎవరూ సర్వీసులో కూడా కనివిని ఎరగని రీతిలో మంచిరాల జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ పట్టా తీసుకోవడం చరిత్రలో మొదటిసారి. ఈ సందర్భంగా డాక్టర్ హరీష్ రాజ్ మాట్లాడుతూ ఎండీ పట్టా పొందటం చాలా గర్వంగా ఉందని, ఇది తన కల నెరవేరిన సందర్భం అని ఆనందం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరికి వైద్య సేవలు అందించేందుకు తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు



**నేటి సాక్షి,కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** ప్రభుత్వ ఉన్నత పాఠశాల( కాలేజీ గ్రౌండ్, కోరట్ల) లో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం 6:30 నుండి 8 గంటల వరకు ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి పాఠశాల ప్రాంగణంలో ఈ యోగాడేను నిర్వహించి, దాని విశిష్టతను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నల్ల భూమయ్య మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆరోగ్యాభిలాషుల యోగా సాధనలో ప్రతిధ్వనించిన ఓంకార నాధం



**నేటి సాక్షి- మేడిపెల్లి దుమాల అనీల్ జూన్ 21 :** ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ పిలుపు మేరకు యోగా ప్రాధాన్యతను ప్రపంచానికి మరలా గుర్తుచేసేందుకు చేపట్టిన కార్యక్రమంలో భాగంగా మండల అధ్యక్షులు చిట్యాల సురేష్,అధ్యక్షతన రవి, యోగ టీచర్ చే మేడిపల్లి రెసిడెన్సీ స్కూల్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సీనిర్ నాయకులు రెడ్డి, తిరుపతి రెడ్డి,గోసిక్ మధు, బత్తుల రమేష్, చందా రమేష్, లక్ష్మిపతి, అజయ్, హనుమాన్ చారి, రాజశేఖర్.నాగరాజు. ప్రశాంత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించి పిఎఫ్ వివరాలు తెలియజేయాలి

### AITUC జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ డిమాండ్



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి జూన్ 21 :** కాగజ్ నగర్ ఏరియా ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్,పేషంట్ కేర్,సెక్యూరిటీ సిబ్బందికి పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించి పిఎఫ్ పూర్తి వివరాలు తెలియజేయాలి వేతనాలు చెల్లించని,ESI, PF కట్టని కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్నగర్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి(%ఎవ్రూ%)లో పనిచేస్తున్న శానిటేషన్,పేషెంట్ కేర్,సెక్యూరిటీ సిబ్బందికి పెండింగ్లో ఉన్న నాలుగు నెలల వేతనాలను వెంటనే చెల్లించాలని కార్మికుల యొక్క పిఎఫ్ పూర్తి వివరాలు తెలియజేసి,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. శనివారం రోజున కార్మికులతో కలిసి హాస్పటల్ ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఆస్పటల్ సూపరిండెంట్ మరియు ఇన్చార్జి డిసిహెచ్ఎస్ చెన్నకేశవ గారికి తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటియుసి)ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ మాట్లాడుతూ వేతనాలు,ESI, PF డబ్బులు కట్టని కాంట్రాక్టర్ పై గత అనేక సంవత్సరాల నుంచి పిర్యాదు చేసిన అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని అన్నారు,కార్మికులు చాలీచాలని వేతనాలు తీసుకుంటూ హాస్పటల్ కు వచే రోగులకు సేవలు చేస్తూ ఎన్నో ఇబ్బందులకు గురైనప్పటికీ కార్మికులకు వేతనాలు చెల్లించడంలో కాంట్రాక్టర్/ఏజెన్సీ వాళ్ళు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు,దీంతో కార్మికులు వారి కుటుంబాలు పస్తులు ఉంటూ కుటుంబాన్ని పోషించుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించి ఇతర సమస్యలు పరిష్కరించాలని అనేకసార్లు కాంట్రాక్టర్/ ఏజెన్సీ అధికారులను కలిసినప్పటికీ సమస్యలు పరిష్కారం కావడం లేదని అన్నారు, అధికారులు రేపు,మాపు అంటూ కాలయాపన చేస్తున్నారు తప్ప సమస్యలను పరిష్కరించడం లేదని అన్నారు ఇప్పటికైనా వేతనాలు, ESI, PF కట్టని కాంట్రాక్టర్/ఏజెన్సీలను బ్లాక్ లిస్టులో పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కేవలం కాంట్రాక్టర్లు/ఏజెన్సీలు ఇచ్చి కమిషన్లకు అలవాటపడుతూ కొంతమంది అధికారులు కార్మికులకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని అన్నారు, కాంట్రాక్ట్ విధానాన్ని రద్దుచేసి ప్రభుత్వమే కార్పొరేషన్ ,గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతి నెల 5వ తేదీలోపు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు,ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి ఉద్యోగులందరికీ పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించి పిఎఫ్ పూర్తి వివరాలు తెలియజేయాలని ESI సౌకర్యం కల్పించి ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది ఇమ్రాన్,సాయి ,తిరుమల, పుష్ప, మీనాక్షి తోపాటు తదితరులు పాల్గొన్నారు

# శారీరక మానసిన ఆరోగ్యానికి యోగ ఎంతో దోహదపడుతుంది




### జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి జూన్ 21 :** నిత్య జీవితంలో ప్రతి ఒక్క పోలీస్ అధికారి సిబ్బంది యోగ వ్యాయామం అలవర్చుకోవాలి జిల్లా ఎఆర్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు యోగ దినోత్సవం నిర్వహించిన జిల్లా ఎస్పీ కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఏఆర్ పోలీస్ హెడ్ కోటర్స్ నందు ఈరోజు ప్రపంచ యోగ దినోత్సవం ను జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్ గారు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొని, యోగాసనాలు వేశారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు, పోలీస్ అధికారులకు, సిబ్బంది కి యోగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. యోగా ప్రకృతి సిద్ధమైన శక్తిని అందిస్తుందని, ప్రపంచ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగా అనేది, మన నడక దినచర్యలో భాగం కావాలని, మన పోలీసుల ఆరోగ్యానికి యోగా ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. 2015వ సంవత్సరం జూన్21వ తేదీన మొదటి అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా యోగాడేగా జరుపుకున్నాము. భారతీ-య సంస్కృతిలో యోగా చాలా ప్రత్యేకమైనది. దీనిని పతంజలి చక్కగా వివరించారు. ఆచారంలో మనిషి విశిష్టమైన సాధన చేయడానికి యోగా ప్రాముఖ్యత చాలా ఉంటుంది. చక్కటి యోగా సాధన ఉంటే, మనిషి తన ఆరోగ్యాన్ని కాపాడుకోగలము. ఇంకా మనో నియంత్రణకు మూలమైన ప్రాణాయమం యోగాలో తెలిపింది మన పోలీస్ డ్యూటీస్ లో ఒత్తిడిని తగ్గించటానికి యోగ చాలా ఉపయోగపడుతుందని అన్నారు. రోజు వారిగా వ్యాయామం, యోగ చేయడం తో ఒత్తిడిని తగ్గిస్తుంది.ధ్యానం, శ్వాస సాధనాల వలన మనస్సు ప్రశాంతంగా ఉంటుంది. ఆత్మవిశ్వాసం మరియు దృఢ నిశ్చయం పెరుగుతాయి. యోగా వల్ల మనపై మనకు విశ్వాసం కలుగజేస్తుంది. యోగా చేయడం వల్ల దేహానికే కాకుండా మనసును కూడా శుద్ధి చేస్తుంది. శారీరక మానసిక ఆరోగ్యానికి యోగ ప్రతి ఒక్కరికి చాలా ముఖ్యం కావున పోలీస్ అధికారులు సిబ్బంది వ్యాయామం యోగ లాంటిది నిత్యజీవితంలో అలవాటుగా మార్చుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్, కాగజ్నగర్ డిఎస్పి రామానుజం, డి.సి.ఆర్బి డి.ఎస్.పి విష్ణుమూర్తి, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# యోగ దినోత్సవం లో పాల్గొన్న బీజేపీ నాయకులు




**నేటి సాక్షి :జిన్నారం :** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని బొల్లారం మున్సిపల్ పరిధిలోని శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో యోగ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, విద్యార్థులు యోగ దినోత్సవం సందర్భంగా పలు యోగాసనాలు వేసారు. పాఠశాల కరెస్పాండంట్ కొత్వాల్ హరికృష్ణ రెడ్డి మాట్లాడుతూ జీవితంలో యోగా గురించి అవగాహన పెంచడానికి, యోగా వల్ల కలిగే ప్రయోజనాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి యోగ ఉపయోగం పడుతుందని తెలిపారు. యోగా అంటే మనస్సు, శరీరం మరియు ఆత్మను ఏకం చేయడం. ఇది ఒక పురాతన భారతీయ విభాగం,యోగా వశ్యత మరియు బలాన్ని పెంచుతుందని, ఇది ఏకాగ్రతను స్వీయ నియంత్రణను మెరుగు పరుస్తుందని ,రోజువారీ యోగా రోగనిరోధక శక్తిని పెంచుతుంది అన్నారు. ఉపాధ్యాయులు సింహాచలం, పాఠశాల సిబ్బంది, విద్యార్థులతో పాటు స్థానిక బీజేపీ పట్టణ అధ్యక్షులు కెజెఆర్ ఆనంద్ కృష్ణ రెడ్డి, సంగారెడ్డి జిల్లా బీజేపీ కౌన్సిల్ సభ్యులు టీ. రవీందర్ రెడ్డి, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి టీ. మేఘన రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు సరిత, ప్రధాన కార్యదర్శి అఖిల్, శ్రీకాంత్ చారి తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...
శనివారం 21 జూన్ 2025 హైదరాబాద్



# 471 పరుగులకు ఆలౌట్

## సెంచరీలతో రాణించిన పంత్, గిల్, జైస్వాల్... లీడ్స్ వేదికగా టీమిండియా, ఇంగ్లండ్ తొలి మ్యాచ్

ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల సిరీస్‌లో భాగంగా లీడ్స్ వేదికగా జరుగుతున్న తొలి మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో టీమిండియా 471 పరుగులకు ఆలౌటైంది. రిషభ్ పంత్(178 బంతుల్లో 12 ఫోర్లు, 6 సిక్స్‌లతో 134), శుభ్‌మన్ గిల్(227 బంతుల్లో 19 ఫోర్లు, సిక్స్‌తో 147), యశస్వి జైస్వాల్(159 బంతుల్లో 16 ఫోర్లు, సిక్స్‌తో 101) సెంచరీలతో రాణించారు. ఇంగ్లండ్ బౌలర్లలో జోష్ టంగ్(4/86), బెన్ స్టోక్స్(4/66) నాలుగేసి వికెట్లు తీయగా.. బ్రైడన్ కార్స్ ఓ వికెట్ పడగొట్టాడు. 359/3 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను కొనసాగించిన భారత్‌కు అదిరిపోయే ఆరంభమే దక్కింది. ఓవర్‌నైట్ బ్యాటర్లు రిషభ్ పంత్, శుభ్‌మన్ గిల్ సాధికారికంగా బ్యాటింగ్ చేశారు. ముఖ్యంగా పంత్ తనదైన సిక్స్‌లతో విరుచుకుపడ్డాడు. ఈ క్రమంలో అతను షోయబ్ బషీర్ వేసిన 100వ ఓవర్ తొలి బంతిని భారీ సిక్సర్‌గా మలిచి 145 బంతుల్లో సెంచరీ మార్క్ అందుకున్నాడు. 99 పరుగుల వద్ద సిక్సర్‌తో పంత్ సెంచరీ పూర్తి చేసుకోవడం గమనార్హం. ఈ సెంచరీని పంత్ తన ట్రేడ్ మార్క్ పిల్లి మొగ్గతో సెలెబ్రేట్ చేసుకున్నాడు. ఇది పంత్‌కు ఏడో సెంచరీ కాగా.. టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక సెంచరీలు బాదిన వికెట్ కీపర్‌గా చరిత్ర సృష్టించాడు. షోయబ్ బషీర్ వేసిన మరుసటి ఓవర్‌లోనే శుభ్‌మన్ గిల్ భారీ షాట్‌కు ప్రయత్నించి క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు.దాంతో నాలుగో వికెట్‌కు నమోదైన 209 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది.క్రీజులోకి వచ్చిన కరుణ్ నాయర్ ఓలిపోప్ కళ్లు చెదిరే క్యాచ్‌కు డకౌట్‌గా వెనుదిరిగాడు. 8 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత టెస్ట్ క్రికెట్‌లోకి రీఎంట్రీ ఇచ్చిన కరుణ్ నాయర్ 4 బాల్ డక్‌గా పెవిలియన్ చేరాడు. ఆ మరుసటి ఓవర్‌లోనే పంత్ ఎల్బీ కావడంతో భారత్ వరుసగా వికెట్లు కోల్పోయింది. శార్దూల్ ఠాకూర్(1) కీపర్ క్యాచ్‌గా వెనుదిరగడంతో భారత్ 454/7 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. రెండో సెషన్ ఆరంభంలోనే జస్‌ప్రీత్ బుమ్రా డకౌటవ్వగా.. జడేజా రెండు బౌండరీలు బాదాడు. కానీ జోష్ టంగ్ ఒకే ఓవర్‌లో జడేజాతో పాటు ప్రసిధ్ కృష్ణను ఔట్ చేసి భారత తొలి ఇన్నింగ్స్‌కు తెరదించాడు. మైదానాన్ని మబ్బులు కమ్మేయడంతో బంతి స్వింగ్ అయ్యి బౌలింగ్‌కు అనుకూలించింది. దాంతో 41 పరుగుల వ్యవధిలోనే భారత్ చివరి 7 వికెట్లు కోల్పోయింది. అనంతరం ఇంగ్లండ్ బ్యాటింగ్‌కు దిగగా వర్షం అంతరాయం కలిగించింది.




## ఇంగ్లాండ్‌పై పంత్ సెంచరీ

ఇంగ్లాండ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో టీమ్‌ఇండియా యంగ్ బ్యాటర్ రిషభ్ పంత్ అదరగొట్టాడు. 65 పరుగులతో వ్యక్తిగత స్కోర్‌తో రెండో రోజు బ్యాటింగ్‌కు దిగిన పంత్ అదే జోరు ప్రదర్శించాడు. మరో 35 పరుగుల జోడించి శతకం పూర్తి చేశాడు. సిక్స్‌లు, బౌండరీలతో ప్రత్యర్థి బౌలింగ్‌ను ధీటుగా ఎదుర్కొన్నాడు. ఈ క్రమంలోనే 99 పరుగుల వద్ద భారీ సిక్స్‌తో టెస్టు కెరీర్‌లో ఏడో సెంచరీ కంప్లీట్ చేసుకున్నాడు. ఈ నేపథ్యంలో పంత్ ఓ అరుదైన ఘనత సాధించాడు. టెస్టు ఫార్మాట్లో భారత్ నుంచి అత్యధిక సెంచరీలు సాధించిన వికెట్ కీపర్ బ్యాటర్‌గా రికార్డు కొట్టాడు. ఈ క్రమంలో టీమ్‌ఇండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ (6)ని అధిగమించాడు. ఈ లిస్ట్‌లో మాజీ ప్లేయర్ వృద్ధిమాన్ సాహ (3) మూడో స్థానంలో ఉన్నాడు. కాగా, పంత్ సాధించిన ఏడు సెంచరీల్లో ఐదు శతకాలు వీదేశీ పిచ్‌లపైనే సాధించినవే కావడం విశేషం. ఇందులో లండన్, సిడ్నీ, కేప్‌టౌన్, బిర్మింగమ్, హెడింగ్లీ మైదానాల్లో పంత్ సెంచరీలు చేశారు. మిగిలిన రెండింట్లో ఒకటి అహ్మదాబాద్‌లో సాధించగా, మరొకటి చెన్నైలో బాదాడు.

### పంత్ టెస్టు సెంచరీల లిస్ట్

**114 - ఇంగ్లాండ్ - ది ఓవల్ (2018)**
**159ని - ఆస్ట్రేలియా (2019)**
**101 - ఇంగ్లాండ్ - అహ్మదాబాద్ (2021)**
**100ని - దక్షిణాఫ్రికా - కేప్ టౌన్ (2022)**
**146 - ఇంగ్లాండ్ - బర్మింగ్ హామ్ (2022)**
**109 - బంగ్లాదేశ్ - చెన్నై (2024)**
**105ని - ఇంగ్లాండ్ - లీడ్స్ (2025)**

మరోవైపు, కెప్టెన్ గిల్‌తో రెండో రోజు బ్యాటింగ్‌ను పంత్ ఘనంగా ప్రారంభించాడు. 127 వ్యక్తిగత స్కోర్‌తో బ్యాటింగ్ కొనసాగించిన గిల్, రెండో రోజు మరో 20 రన్స్ చేశాడు. జట్టు స్కోర్ 430 వద్ద గిల్ (147) ఔటయ్యాడు. ఈ ఇద్దరూ నాలుగో వికెట్‌కు 209 పరుగులు జోడించారు. ఆ తర్వాత వచ్చిన కరుణ్ నాయర్ (0) నాలుగు బంతులు ఆడి పరుగుల ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరాడు. గతేడాది ఆస్ట్రేలియాతో జరిగిన మెల్‌బోర్న్ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో 37 బంతులు ఎదుర్కొన్న పంత్ 26 పరుగులు చేసి బోలాండ్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. ఈ మ్యాచ్‌లో క్రీజులో నిర్లక్ష్యంగా ఆడతూ అనవసరంగా వికెట్ సమర్పించాడని విమర్శలు వచ్చాయి. దీంతో అతడిపై టీమ్‌ఇండియా మాజీ ఆటగాడు సునీల్ గావస్కర్ ఫైర్ అయ్యాడు. 'స్టుపిడ్, స్టుపిడ్, స్టుపిడ్! అక్కడ ఇద్దరు ఫీల్డర్లు ఉన్నారు. అయినా నువ్వు అదే షాట్ ఎంచుకున్నావు. అంతకుముందు కూడా ఇలాగే ఆడావు. కానీ అక్కడ అప్పుడు ఎవరూ లేరు. ఆ తర్వాత ఫీల్డింగ్ చూసుకోవాల్సింది. నువ్వు డీప్ థర్డ్ మేన్ వద్ద క్యాచ్ అయ్యావు. భారత్ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో నువ్వు ఆ షాట్ ఆడాల్సింది కాదు. పరిస్థితులను అర్థం చేసుకుని ఆడడం ముఖ్యం. ఇది నీ నేచురల్ గేమ్ అని చెప్పకు. ఐయామ్ సారీ, ఇది నీ నేచురల్ గేమ్ అస్సలు కాదు. నువ్వు ఎంచుకున్నది అత్యంత తెలివితక్కువ షాట్. అది నీ జట్టును మరింత దెబ్బతిసింది' అని గావస్కర్ అన్నాడు. కాగా, తాజా మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లోనే తన ప్రదర్శనతో ఆకట్టుకోవడంతో గావస్కర్ అతడిని మెచ్చుకున్నాడు. స్టుపిడ్ అన్న తన వ్యాఖ్యలతో యూ టర్న్ తీసుకున్నాడు. తాజాగా పంత్ సూపర్ అంటూ గావస్కర్ మెచ్చుకున్నాడు. దీంతో ఎవరితోనైతే స్టుపిడ్ అనిపించుకున్నాడో, వాళ్లతోనే సూపర్ అంటూ మెచ్చుకునేలా ఆడాడని పంత్‌పై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.

## గిల్ శతకంతో కోహ్లీ రికార్డు బద్దలు

లీడ్స్‌లోని హెడింగ్లీలో ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి టెస్ట్‌లో అద్భుతమైన సెంచరీ సాధించడం ద్వారా భారత కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ తన టెస్ట్ కెప్టెన్సీని గ్రాండ్‌గా ప్రారంభించాడు. యంగ్ అండ్ డైనమిక్ భారత జట్టుకు నాయకత్వం వహించిన గిల్, ప్రశాంతంగా సెంచరీ కొట్టేశాడు. శుభ్‌మన్ గిల్ ఈ సెంచరీతో అనేక రికార్డులు బద్దలు కొట్టాడు. కెప్టెన్‌గా గిల్ మొదటి టెస్ట్ మ్యాచ్ ఇది, ఇందులో సెంచరీ సాధించడం ద్వారా అతను టీమ్ ఇండియాలో నమ్మకాన్ని పెంచాడు. ఇప్పుడు గిల్ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో విరాట్ కోహ్లీని అధిగమించాడు. అయితే రోహిత్ శర్మకు మాత్రం చాలా దూరంలో ఉన్నాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్‌లో అత్యధిక సెంచరీలు సాధించిన భారతీ-యుల జాబితాలో గిల్ ఇప్పుడు విరాట్ కోహ్లీ కంటే ముందున్నాడు.గిల్ తన ఇన్నింగ్స్‌ను దూకుడుగా ప్రారంభించి, కేవలం 56 బంతుల్లోనే అర్ధ సెంచరీని సాధించాడు. ఆ తర్వాత అతను జోరు పెంచుకుంటూ 142 బంతుల్లోనే ఇంగ్లీష్ గడ్డపై తన తొలి టెస్ట్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అతని ఇన్నింగ్స్‌లో 16 బౌండరీలు ఉన్నాయి. 2019లో ప్రారంభమైంది, ఆ తర్వాత విరాట్ కోహ్లీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ చరిత్రలో మొత్తం 5 సెంచరీలు సాధించాడు. అదే సమయంలో, గిల్ ఇప్పుడు WTCలో 6 సెంచరీలు సాధించాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో అత్యధిక సెంచరీలు సాధించిన భారతీయ ఆటగాడు రోహిత్ శర్మ, అతను 9 సార్లు సెంచరీలు సాధించాడు. గిల్ వయస్సు కేవలం 25 సంవత్సరాలు మాత్రమే. అతను రోహిత్‌ను కూడా సులభంగా అధిగమించి WTC లో చారిత్రాత్మక రికార్డును తన పేరు మీద రాసుకునే ఛాన్స్ ఉంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ చరిత్రలో అత్యధిక సెంచరీలు సాధించిన విషయంలో యశస్వి జైస్వాల్ విరాట్ కోహ్లీతో సమానంగా నిలిచాడు. జైస్వాల్ ఇప్పటివరకు 5 సెంచరీలు సాధించాడు, అదే సమయంలో రిషబ్ పంత్ కూడా ఈ విషయంలో తగ్గేదేలే అన్నట్టు ఉన్నాడు. ఇప్పటి వరకు WTCలో అతని బ్యాట్ నుంచి 4 సెంచరీలు వచ్చాయి. టెస్ట్ కెప్టెన్‌గా అరంగేట్రంలో హాఫ్ సెంచరీ సాధించిన తొమ్మిదవ భారతీయుడు, అతి పిన్న వయస్కుడిగా గిల్ రికార్డు పుస్తకాల్లో తన పేరును లిఖించుకున్నాడు. కేవలం 25 సంవత్సరాల 285 రోజుల వయసులో, ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో గిల్ ఈ మైలురాయిని చేరుకున్నాడు. ఈ ఘనతకు తోడు, గిల్ తన టెస్ట్ కెరీర్‌లో అత్యంత వేగవంతమైన హాఫ్ సెంచరీని కూడా నమోదు చేశాడు, నాయకుడిగా తన దూకుడు ప్రదర్శించాడు. ఈ సెంచరీతో లీడ్స్‌లో టెస్ట్ సెంచరీ సాధించిన భారత కెప్టెన్ల ఎలైట్ జాబితాలో గిల్ చేరాడు. ఈ ఘనత సాధించిన చివరి భారత కెప్టెన్ 2002లో సౌరవ్ గంగూలీ కాగా, మన్సూర్ అలీ ఖాన్ పటౌడీ 1967లో ఈ ఘనత సాధించాడు. శుభ్‌మన్ గిల్ ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో సెంచరీ సాధించి రికార్డుల మీద రికార్డులు బద్దలు కొట్టాడు. ఈ సెంచరీ ఇన్నింగ్స్ ఆధారంగా, శుభ్‌మన్ గిల్ 2,000 టెస్ట్ పరుగులు పూర్తి చేశాడు. దీనితోపాటు, కెప్టెన్‌గా తన తొలి టెస్ట్ ఇన్నింగ్స్‌లో సెంచరీ సాధించిన 5వ భారతీయ కెప్టెన్‌గా కూడా నిలిచాడు. అదే మ్యాచ్‌లో అతను టెస్ట్‌లో తన వ్యక్తిగతంగా అత్యంత వేగవంతమైన అర్ధ సెంచరీని సాధించాడు. అతను 56 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తి చేశాడు.




## తొలి డైమండ్ లీట్ టైటిల్ గెలుచుకున్న నీరజ్ చోప్రా

రెండు సార్లు ఒలింపిక్ పతక విజేత, భారత జావెలిన్ త్రో స్టార్ నీరజ్ చోప్రా శుక్రవారం పారిస్ డైమండ్ లీగ్ లో జర్మనీకి చెందిన జులియన్ వెబర్ ను ఓడించి రెండేళ్ల తర్వాత తన తొలి డైమండ్ లీట్ టైటిల్ ను గెలుచుకున్నాడు నీరజ్ చోప్రా. అంతకుముందు నీరజ్ చోప్రా పారిస్ డైమండ్ లీగ్ లో వరుసగా రెండు సార్లు రెండో స్థానంలో నిలిచిన సంగతి తెలిసిందే. తన మొదటి ప్రయత్నంలోనే అద్భుతమైన త్రోతో 88.16 మీటర్ల దూరం జూవెలిన్ ను విసిరి టైటిల్ ను గెలుచుకున్నాడు నీరజ్. రెండో ప్రయత్నంలోనూ 85.10 మీటర్లు విసిరాడు. దీని తర్వాత తదుపరి మూడు త్రోలు ఫౌల్స్ అయ్యాయి. చివరి ప్రయత్నంలో నీరజ్ చోప్రా 82.89 మీటర్ల దూరాన్ని ప్రయాణించాడు. పారిస్ డైమండ్ లీగ్ లో నీరజ్ చోప్రాకు ఇది మొదటి విజయం. నీరజ్ చోప్రా 2017లో జూనియర్ ప్రపంచ ఛాంపియన్ గా ఇక్కడ పాల్గొన్నాడు. ఆ సయమంలో 5వ స్థానంలో నిలిచాడు. మొదటి రౌండ్‌లో నీరజ్ చోప్రా అగ్రస్థానంలో నిలిచాడు. ఆ తర్వాత వెబర్ (87.88 మీటర్లు) ట్రినిడాడ్, టొబాగోకు చెందిన కెషోర్న్ వాల్కాట్ (80.94 మీటర్లు) ఉన్నారు. రెండవ రౌండ్‌లో వెబర్ 86.20 మీటర్లు విసిరాడు. నీరజ్ 85.10 మీటర్లు విసిరాడు. వాల్కాట్ కొద్దిగా మెరుగుపడి 81.66 మీటర్లకు చేరుకున్నాడు. అయితే, నీరజ్ మొదటి త్రో అత్యుత్తమమని నిరూపించాడు. మూడవ రౌండ్‌లో, బ్రెజిల్‌కు చెందిన డా సిల్వా 86.62 మీటర్లు విసిరి పోటీలో తన ఉనికిని చాటుకున్నాడు. అంతకుముందు, పోలాండ్‌లో జరిగిన జానస్జ్ కుసోజిన్స్కి మెమోరియల్ మీట్‌లో పురుషుల జావెలిన్ త్రో ఈవెంట్‌లో భారతదేశానికి చెందిన డబుల్ ఒలింపిక్ పతక విజేత నీరజ్ చోప్రా 84.14 మీటర్ల ఉత్తమ ప్రయత్నంతో రజత పతకాన్ని గెలుచుకున్నాడు. ఈ ఈవెంట్ అంతటా నీరజ్ లయలో కనిపించలేదు. చాలా ఫౌల్ త్రోలు జరిగాయి. ఈ సీజన్‌లో ఇది అతనికి మూడవ పతకం. కానీ దోహా డైమండ్ లీగ్‌లో తన ప్రదర్శనను పునరావృతం చేయలేకపోయాడు. ఆ సమయంలో, జర్మనీకి చెందిన జూలియన్ వెబర్ 86.12 మీటర్లు జావెలిన్ విసిరి బంగారు పతకాన్ని గెలుచుకున్నాడు. కానీ ఈసారి, నీరజ్ త్రో ముందు, వెబర్ నాల్గవ, ఐదవ రౌండ్లలో వరుసగా 83.13 మీటర్లు, 84.50 మీటర్ల త్రోలతో తిరిగి రావడానికి ప్రయత్నించాడు. కానీ అతను 88 మీటర్ల మార్కును దాటలేకపోయాడు. చివరి రౌండ్లో, నీరజ్ 82.89 మీటర్లు స్థిరంగా త్రో చేయగా, వెబర్ 81.08 మీటర్లు, డా సిల్వా 78.56 మీటర్లు విసిరారు. పోటీ మధ్యలో నీరజ్ ప్రదర్శన అస్థిరంగా ఉన్నప్పటికీ, అతని మొదటి త్రో నిర్ణయాత్మకంగా నిరూపించింది. అతను టైటిల్‌ను గెలుచుకున్నాడు. రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత నీరజ్ చోప్రా ఇప్పుడు జూలై 5న జరగనున్న 'నీరజ్ చోప్రా క్లాసిక్' మొదటి ఎడిషన్‌లో పాల్గొంటున్నాడు. ఈ పోటీని ముందుగా మే 24న నిర్వహించాలని నిర్ణయించారు. కానీ భారత్ పాకిస్తాన్ మధ్య సరిహద్దు ఉద్రిక్తత కారణంగా జూలై 5కి వాయిదా వేశారు.



## రికార్డు నెలకొల్పిన బంగ్లాదేశ్ కెప్టెన్

బంగ్లాదేశ్ క్రికెట్ జట్టు కెప్టెన్ నజ్ముల్ హుస్సేన్ షాంటో చరిత్ర సృష్టించాడు. శ్రీలంకతో గాలెలో జరుగుతున్న టెస్టు మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌లలో కూడా అద్భుతంగా ఆడి సరికొత్త నెలకొల్పాడు. జూన్ 17న మొదలైన టెస్ట ఇవాళ ఐదోరోజు సాగుతోంది. రెండు జట్ల మధ్య ఆసక్తికరమైన పోరు నెలకొంది. బంగ్లాదేశ్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 495 రన్‌లు చేసింది, ఇందులో షాంటో 148 పరుగులు చేశాడు. శ్రీలంక జట్టు తమ మొదటి ఇన్నింగ్స్‌లో 485 పరుగులకు ఆలౌటైంది. రెండో ఇన్నింగ్స్‌లో బంగ్లాదేశ్ 285/6తో డిక్లేర్ చేసింది. ఇందులో షాంటో మరో శతకం (104 పరుగులు) చేశాడు. ఈ రెండు శతకాలు ఆయన కెరీర్‌లో ఒక పెద్ద మైలురాయిగా చెప్పవచ్చు. ఈ రెండు సెంచరీలతో నజ్ముల్ హుస్సేన్ షాంటో బంగ్లాదేశ్ కెప్టెన్‌లలో ఒక టెస్ట్‌లో రెండు ఇన్నింగ్స్‌లలో శతకాలు చేసిన బంగ్లాదేశ్ కెప్టెన్‌గా చరిత్ర సృష్టించాడు. ఇంతకు ముందు ఈ రికార్డును ఎవరూ సాధించలేదు. షాంటో మొదటి ఇన్నింగ్స్‌లో 148 రన్‌లు రెండో ఇన్నింగ్స్‌లో 104 పరుగులు చేసి ప్రత్యర్థులకు బిగ్ టార్గెట్ డిసైడ్ చేశాడు. ఈ రికార్డు ఆయన బ్యాటింగ్ నైపుణ్యాన్ని, ఒత్తిడి సమయంలో ఆట తీరుకు నిదర్శనంగా నిలుస్తోంది. షాంటో ఈ మ్యాచ్‌లో తన బ్యాటింగ్‌తో అందరినీ ఆకర్షించాడు. మొదటి ఇన్నింగ్స్‌లో ఆయన 279 బంతులు ఆడి 148 రన్‌లు చేశాడు. తన ఇన్నింగ్స్‌లో 16 ఫోర్‌లు ఉన్నాయి. రెండో ఇన్నింగ్స్‌లో 104 పరుగుల చేశాడు. దీని కోసం 141 బంతులు ఎదుర్కొన్నాడు. శ్రీలంక బౌలర్లు బంతులతో ఎదురు దాడి చేసినా షాంటో ఏకాగ్రత కోల్పోకుండా ఆడాడు. జట్టును గెలిపించే దిశగా కీలకమైన కెప్టెన్స్ ఇన్నింగ్స్ ఆడాడు. బంగ్లాదేశ్ రెండో ఇన్నింగ్స్‌ను 285/6తో డిక్లేర్ చేయడంతో శ్రీలంక విజయం కోసం 296 పరుగులు చేయాలి. ప్రస్తుతానికి నాలుగు గంటల వరకు 36 పరుగులు చేసి2 వికెట్లు కోల్పోయింది. ఆటకు ఇంకో సెషన్ మాత్రమే ఉంది. అంటే దాదాపు పాతిక ఓవర్లు మాత్రమే మిగిలి ఉన్నాయి.



# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...

8 హైదరాబాద్ శనివారం 21 జూన్ 2025







## పెళ్లి తర్వాత మెగా కోడలి మొదటి సినిమా

మెగా కోడలు లావణ్య త్రిపాఠి పెళ్లి తర్వాత కొన్ని రోజులు సినిమాలకు బ్రేక్‌నిచ్చిన విషయం తెలిసిందే. 2023లో వరుణ్ తేజ్‌తో కలిసి వివాహ బంధంలో అడుగుపెట్టిన లావణ్య సుమారు ఏడాదిపాటు సినిమాలకు గ్యాప్ ఇచ్చింది. అయితే పెళ్లి తర్వాత మెగా కోడలిగా రీ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు తెలిపింది. లావణ్య ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం సతీ లీలావతి(). భీమిలీ కబడ్డీ జట్టు సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న తాతినేని సత్య ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. దుర్గాదేవి పిక్చర్స్, ట్రియో స్టూడియోస్ పతాకాలపై నాగమోహన్ బాబు.ఎమ్, రాజేష్.టి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ నుంచి ఫస్ట్ లుక్‌ని విడుదల చేశారు మేకర్స్. ఈ ఫస్ట్ లుక్‌లో లావణ్య కోపంతో అరుస్తున్నట్లు కనిపిస్తుంది. అయితే మూవీ భార్య భర్తలమధ్య ఉన్న అనుబంధం ఆధారంగా ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. మలయాళ నటుడు దేవ్ మోహన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ మూవీకి మిక్కీ జె. మేయర్ సంగీతం అందిస్తుండగా, సినిమాటోగ్రాఫర్‌గా బినేంద్ర మీనన్, ఎడిటింగ్ బాధ్యతలను సతీష్ సూర్య చేపడుతున్నారు. మరోవైపు లావణ్య- వరుణ్ దంపతులు త్వరలోనే తల్లిదండ్రులం కాబోతున్నట్లు ఇటీవల ప్రకటించారు.



## వరుస సినిమాలతో ప్రియాంక మోహన్ బిజీ

ప్రియాంక మోహన్.. స్టార్ హీరోలతో వరుసగా సినిమాలు చేస్తోంది ఈ అమ్మడు. పేరుకు మలయాళ నటినే అయినా పక్కింటమ్మాయిలా కనిపిస్తూ తెలుగు ఆడియెన్స్ కు బాగా చేరవవుతోంది. తన అందం, అభినయంతో టాలీవుడ్ లో క్రమంగా స్టార్ హీరోయిన్ గా ఎదుగుతోంది. కెరీర్ ప్రారంభంలోనే నాని, శర్వానంద్ లాంటి ప్రామిసింగ్ హీరోలతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకుంది. ఈ అందాల తార ఇప్పుడు ఏకంగా పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సినిమాలో హీరోయిన్ ఛాన్స్ కొట్టేసింది. స్టైలిష్ డైరెక్టర్ సుజిత్ తెరకెక్కిస్తోన్నతెరకెక్కిస్తోన్న ఓజీలో ఈ బ్యూటీనే మెయిన్ హీరోయిన్ గా ఎంపికైంది ప్రియాంక మోహన్. చివరిగా సరిపోదా శనివారంతో బ్లాక్ బస్టర్ మూవీని ఖాతాలో వేసుకుంది ప్రియాంక అరుళ్ మోహన్. సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ యాక్టివ్ గా ఉండే ఆమె రెగ్యులర్ గా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. మొన్నటివరకు గ్లామర్ డోస్ కు దూరంగా ఉండే ఈ అమ్మడు ఇప్పుడు తన బ్యూటీ ఫుల్ ఫొటోలతో అభిమానులను మెప్పిస్తుంది. 2019లో కన్నడ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది ప్రియాంక మోహన్. అదే సంవత్సరం న్యాచురల్ స్టార్ నాని 'గ్యాంగ్ లీడర్' సినిమాతో తెలుగు సినిమాకు పరిచయమైందీ అందాల తార. ఆతర్వాత శర్వానంద్ తో శ్రీకారం సినిమాలో నటించింది. ఆతర్వాత టాలీవుడ్ లో గ్యాప్ ఇచ్చింది. తాజాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు అభిమానులను కవ్విస్తున్నాయి. చీరకట్టులో అందాలు ఒలకబోస్తూ క్రేజీ ఫోటోలను పంచుకుంది. ఈ ఫోటోల పై నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. అమ్మడి అందాలను పొగుడుతూ కామెంట్స్ చేస్తున్నారు.

## నా బాడీ నా ఇష్టం : శృతిహాసన్

కమల్ హాసన్ గారాల పట్టి శృతి హాసన్ ఎంత స్ట్రైట్ ఫార్వార్డ్ అనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తనకు సంబంధించిన ఏ విషయం అయిన నిర్మొహమాటంగా చెప్పేస్తుంది. మల్టీ టాలెంటెడ్ అయిన శృతి హాసన్ టీనేజ్‌లో ఉన్నప్పుడే సింగర్‌గా కెరీర్‌ను మొదలు పెట్టింది. ఆ తర్వాత స్వయంగా ఎన్నో ఆల్బమ్‌లను కూడా రూపొందించింది. ఈ క్రమంలోనే 'హే రామ్' అనే చిత్రంలో చిన్న పాత్రతో నటిగా ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ లక్ అనే హిందీ చిత్రంలో నిపించింది. ఇక, తెలుగులో వచ్చిన 'అనగనగా ఓ ధీరుడు'తో శృతి హీరోయిన్‌గా జర్నీని స్టార్ట్ చేసింది. అయితే పవన్ కళ్యాణ్ సరసన నటించిన గబ్బర్ సింగ్ చిత్రం శృతి హాసన్ ఫేట్‌ని మార్చేసింది అని చెప్పాలి. కుర్ర హీరోలతోనే కాకుండా సీనియర్ హీరోలతో కూడా శృతి హాసన్ సినిమాలు చేస్తుంది. ఆ మధ్య ప్రభాస్‌తో 'సలార్', బాలకృష్ణతో 'వీరసింహారెడ్డి', చిరంజీవితో 'వాల్తేరు వీరయ్య' మూవీలతో హ్యాట్రిక్ హిట్లు కొట్టింది. త్వరలో సలార్2తో సందడి చేయనుంది. అయితే కెరీర్ పరంగా శృతికి పెద్ద సమస్యలేమి లేవు కాని పర్సనల్ లైఫ్‌లోనే డిస్టర్బెన్స్ ఎక్కువ అవుతుంది. అప్పట్లో విదేశీ గాయకుడు మైకేల్ కోర్సలేతో డేటింగ్ చేసిన ఈ అమ్మడు అతడిని కమల్ హాసన్‌కు పరిచయం కూడా చేసింది. దాంతో శృతి హాసన్, మైకేల్ కోర్సలే పెళ్లి చేసుకుంటారని అంతా అనుకోగా, కొద్ది రోజులకే వీళ్లు బ్రేకప్ చెప్పుకున్నారు.మైకేల్‌తో విడిపోయిన తర్వాత శృతి హాసన్.. డూడుల్ ఆర్టిస్టు అయిన శాంతను హజారికాతో ప్రేమాయణం కొనసాగించింది. అతడితో ఎంజాయ్ చేసిన ఫొటోలు అన్ని కూడా సోషల్ మీడియాలో షేర్ చేసేది. అతడితో రొమాంటిక్‌గా గడిపింది. కాని ఎందుకో ఏమో శాంతనుకు శృతి హాసన్ బ్రేకప్ చెప్పేసింది. అయితే తాజాగా శృతి హాసన్ ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర కామెంట్స్ చేసింది. టీనేజ్ లో ఉన్నప్పుడు నా ముక్కు నాకు నచ్చకపోవడంతో 'సర్జరీ' చేయించుకున్నాను అని తెలిపింది. ఇక ముఖం మరింత అందంగా కనిపించేందుకు పిల్లర్స్ కూడా వాడాను. కొంత మంది వీటిని బయటకి చెప్పుకోవడానికి ఇష్టపడరు. కానీ నేను అలా కాదు నా నాబాడీ నా ఇష్టమన్నారు శృతిహాసన్.



## నిర్మాతగా రామ్ పోతినేని!

హీరోలు నిర్మాతలు అయినంత తేలికగా నిర్మాతలు హీరోలు కాలేరు. కానీ అప్పుడప్పుడు టెక్నీషియన్స్ కూడా హీరోలుగా తమ అదృష్టం పరీక్షించుకుంటూ ఉంటారు. నిజానికి దర్శకులు చాలామంది తమకు నచ్చిన కథను నిర్మాతగా మారితేనే చేయగలమనే నమ్మకంతో ప్రొడ్యూసర్స్ అవుతుంటారు. హీరోలు కూడా తమకు నచ్చిన దర్శకుడిని, నచ్చిన కథను తెర మీద చూసుకోవడానికి నిర్మాతలుగా మారుతుం టారు. అయితే కొందరు కేవలం తామే హీరోలుగా నటించడం కాకుండా కథానుగుణంగా యంగ్ టాలెంట్ నూ ప్రోత్సహిస్తూ ఉంటారు. నాని అలా 'అ', 'హిట్' చిత్రాలను నిర్మించాడు. 'హిట్ -3'లో తానే హీరోగా చేశాడు. విజయ్ దేవరకొండ కూడా తనతో 'పెళ్ళిచూపులు' సినిమా తెరకెక్కించిన దర్శకుడు తరుణ్ భాస్కర్ హీరోగా 'మీకు మాత్రమే చెబుతా' మూవీని తీశాడు. తాజాగా యంగ్ హీరో ఉస్తాద్ రామ్ పోతినేని సైతం నిర్మాతగా మారబోతున్నాడని తెలుస్తోంది. ప్రస్తుతం రామ్ కు గడ్డు కాలం నడుస్తోంది. అతని చిత్రాలన్నీ బాక్సాఫీస్ బరిలో వరుసగా ఫెయిల్ అవుతున్నాయి. 'స్కంద, డబుల్ ఇస్మార్ట్' పరాజయాల నుండి కాస్తంత కోలుకున్న రామ్ ఇప్పుడు 'ఆంధ్రా కింగ్ తాలుకా' సినిమాలో నటిస్తున్నాడు. ఆంధ్రా కింగ్‌గా ఉపేంద్ర నటిస్తున్న ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్. 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' ఫేమ్ మహేశ్ బాబు దీనికి దర్శకుడు. ఈ సినిమా కోసం రామ్ గీత రచయితగానూ మారాడు. అలానే త్వరలో నిర్మాత అవుతున్నాడని సమాచారం. విశేషం ఏమంటే... ఇప్పటికే తెలుగు సినిమా రంగంలో రామ్ పెద్దనాన్న రవికిశోర్ 'స్రవంతి మూవీస్' పేరుతో సినిమాలు నిర్మిస్తున్నారు. రామ్ తోనే కాకుండా ఆయన బయటి హీరోలతోనూ సినిమాలు తీస్తున్నారు. అయితే... పెదనాన్న నీడలో కాకుండా తన అభిరుచికి తగ్గట్టుగా సినిమాలు నిర్మించాలని రామ్ భావించాడట. అందుకే ఓన్ బ్యానర్ పెట్టబోతున్నాడని తెలిసింది. తొలి చిత్రం ద్వారా ఓ కొత్త దర్శకుడిని రామ్ పరిచయం బోతున్నాడట. అయితే ఈ సినిమాలో రామ్ నటిస్తాడా? వేరే వాళ్ళతో కేవలం మూవీ మాత్రం నిర్మిస్తాడా అనేది తెలియాల్సి ఉంది. 'ఆంధ్రా కింగ్ తాలుకా' మూవీ విడుదలైన తర్వాత ఓన్ బ్యానర్ కు సంబంధించిన ప్రకటన వస్తుందని తెలుస్తోంది.



## నిహారికకు ఇష్టం లేకుండా పెళ్లి చేశాం.. : నాగబాబు

మెగా బ్రదర్ నాగబాబు ప్రస్తుతం ఒక పక్క రాజకీయాలతో బిజీగా ఉన్నా కూడా అప్పుడప్పుడు పలు సినిమాల్లో నటిస్తూ బిజీగా మారాడు. ఇక చాలా రేర్ గా యూట్యూబ్స్ కి ఇంటర్వ్యూలు ఇచ్చే నాగబాబు తాజాగా ఒక యూట్యూబ్ ఛానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన పిల్లల గురించి మాట్లాడాడు. నాగబాబుకు కొడుకు వరుణ్ తేజ్, కూతురు నిహారిక ఉన్నారు. ముకుంద సినిమాతో వరుణ్ హీరోగా ఎంట్రీ ఇచ్చాడు. మంచి వైవిధ్యమైన కథలను ఎంచుకుంటూ వరుణ్ తనకంటూ అభిమానులను సంపాదించుకున్నాడు. ఏడాది క్రితం హీరోయిన్ లావణ్య త్రిపాఠిని వివాహం చేసుకున్న వరుణ్ కొన్నేళ్లుగా మంచి హిట్ కోసం ఎదురుచూస్తున్నాడు. ప్రస్తుతం వరుణ్ ఒక కొరియన్ హర్రర్ కథ నేపథ్యంలో తెరకెక్కుతున్న చిత్రంలో నటిస్తున్నాడు. నిహారిక కొణిదెల.. మెగా కాంపౌండ్ నుంచి ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన ఏకైక వారసురాలు. ఒక మనసు సినిమాతో ఆమె టాలీవుడ్ కు పరిచయమైంది. అయితే మొదటి సినిమాతోనే విమర్శలు అందుకున్న నిహారికఆ తరువాత పలు సినిమాల్లో నటించినా కూడా ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. అయితే ట్రోలింగ్ గురవుతుంది అనుకున్నారో.. లేక విజయం అందుకోదేమో అనుకున్నారో తెలియదు కానీ, మెగా ఫ్యామిలీ నిహారికకు పెళ్లి చేసేసింది. చిరంజీవి ఫ్రెండ్ కొడుకు అయిన జొన్నలగడ్డ చైతన్యతో నిహారిక వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. నిహారిక – చైతన్య కలకాలం కలిసి ఉంటారు అనుకున్న మెగా ఫ్యాన్స్ కు నిరాశ ఎదురయ్యింది. ఆ జంట విభేదాల వలన విడాకులు తీసుకొని విడిపోయారు. దీంతో నిహారిక మరోసారి ట్రోలింగ్ కు గురైంది. కావాలనే నిహారిక అత్తవారింటిని వదిలేసి వచ్చిందని, పబ్ వివాదం ఆ జంటను వేరు చేసిందని



రకరకాలుగా వార్తలు పుట్టుకొచ్చాయి. ఇలాంటివేమీ పట్టించుకోని నిహారిక ప్రస్తుతం నిర్మాతగా మారి మొదటి సినిమాతోనే గద్దర్ అవార్డును సొంతం చేసుకుంది. తాజాగా నాగబాబు తన కూతురు నిహారిక పెళ్లి గురించి మాట్లాడుతూ ..' నిహారిక పెళ్లి విషయంలో మేము పొరపాటు చేసాం. మేము వారిని ప్రోపర్ గా జడ్జ్ చేయలేకపోయాము. వారికి సింక్ అవ్వలేదు. మ్యూచువల్ గా ఇద్దరు విడిపోయారు. ప్రస్తుతం తను ప్రొడక్షన్ హౌస్ స్థాపించి ఇప్పుడిప్పుడే తేరుకుంటుంది. ఏదో ఒకరోజు తను వేరొక అబ్బాయిని కలుస్తుంది. పెళ్లి చేసుకుంటుంది. అంతే. ఈసారి మాత్రమే కాదు నేనెప్పుడూ కూడా పిల్లల విషయాల్లో ఇన్వాల్వ్ అవ్వాలనుకోలేదు.నిహారిక పెళ్లి.. అబ్బాయిని చూపించింది మేమే తప్పు.. ఆమె మద్దతుతో మేము చేయలేదు. మేము చెప్పాము.. ఓకే అన్నట్లు అంతే. ఇష్టంతోనే పెళ్లి చేసుకుంది కానీ, అది తన స్వంత ఇష్టం కాదు. ఇప్పుడు ఒక అబ్బాయి అమ్మాయి కలిసి పెళ్లి చేసుకున్నారు.. వారు జీవితాంతం కలిసి ఉండాలా వద్దా అనేది వాళ్ల జడ్జిమెంట్. వాళ్లు వద్దనుకున్నారు.. విడిపోయారు. నేనెప్పుడూ వారి మధ్య సిమెంట్ వెయ్యడం కానీ, నిప్పు అంటించడం కానీ చేయలేదు. చేయను కూడా. నిహారికకు అడిగాను. ఆమె విడిపోతాను అంది. ఓకే అని చెప్పాను. మర్యాదపూర్వకంగానే విడిపోయారు. ఇప్పుడు తను తన జీవితాన్ని సంతోషంగా గడుపుతుంది' అని చెప్పుకొచ్చాడు.


Printed, Published and Owned by **K. SUDHAKAR,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 8-4-25, 2-32/1, MUTHANNAPET, BEJJANKI , DACHARAM, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SUDHAKAR. RNI NO : TGTEL/25/A0100** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY




## ప్రభుత్వ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం



**నేటి సాక్షి, కొడిమ్యాల 21.జూన్ :** కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం రోజున ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.వేణు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆధునిక మానవ జీవితం కాలంతోపాటు వేగంగా ప్రయాణిస్తుందని, దీంతో అనేక అనారోగ్య సమస్యలు, మానసిక సమస్యలు దరిచేరుతున్నాయని, వీటిని అధిగమించడానికి యోగ సరైన మార్గమని సూచించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా యోగా సాధన చేసినట్లయితే శారీరక ఆరోగ్యం మెరుగుకావడతో పాటు మానసిక ఉల్లాసంగా ఉంటారని పేర్కొన్నారు. కళాశాలకు చెందిన యోగ మాస్టరు బండ్ల భాస్కర్ విద్యార్థులతోపాటు అధ్యాపకుల చేత పలు యోగాసనాలను వేయించి వాటి ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పి. తిరుపతి, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**నేటి సాక్షి :జిన్నారం :** వీరభద్ర స్వామి దేవాలయంలో అడిషనల్ డైరెక్టర్ ప్రత్యేక పూజలు ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కేంద్ర అడిషనల్ డైరెక్టర్ సంతోష్ కుమార్ పాండే, శనివారం బొంతపల్లిలోని భద్రకాళి సమేత వీరభద్రస్వామి దేవాలయాన్ని సందర్శించారు. దేవాలయ కమిటీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి , ఈవో శశిధర్, లు సంతోష్ కుమార్ పాండేను, ఆలయ మర్యాదలతో ఆహ్వానించారు. వీరభద్ర స్వామి సన్నిధిలో అభిషేకం, అమ్మవారి సన్నిధిలో కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. వీరభద్ర స్వామి కృపతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని సంతోష్ కుమార్ పాండే ఆకాంక్షించారు. అనంతరం ఆలయ అర్చకులు అధికారులకు ఆశీర్వచనాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సోమయ్య, అర్చకులు పాల్గొన్నారు.

## తెలంగాణ దిక్సూచి జయశంకర్



**నేటి సాక్షి మిర్యాలగూడ రూరల్ జూన్ 21:** తెలంగాణకు దశ దిశను చూపడమే కాకుండా తన సిద్ధాంతల ద్వారా తెలంగాణ సాధనకై పోరాడిన గొప్ప మేధావి ప్రొఫెసర్ జయశంకర్ అని గిరిజన గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ జాను నాయక్ అన్నారు. శనివారం ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని పురస్కరించుకొని మిర్యాలగూడ మండలం అవంతిపురం గిరిజన గురుకుల బాలుర కళాశాలలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సమూహ రైటర్స్ ఫోరం ఉమ్మడి జిల్లా కన్వీనర్ కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ తను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి తన జీవితాన్ని తెలంగాణ కోసం త్యాగం చేసిన గొప్ప త్యాగశీలి అని కొనియాడారు. కార్యక్రమంలో వైఎస్ ప్రిన్సిపాల్ రాజరత్నం అధ్యాపక బృందం సక్రు, అంజయ్య, కళ్యాణ్ పుష్ప మంగ్యా నాయక్ సరిత శ్రీలత రమేష్ బాలరాజు అశోక్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు సామాజిక అంశాలపై అవగాహన



**నేటి సాక్షి మిర్యాలగూడ రూరల్ జూన్ 21 :** విద్యార్థులు సామాజిక అంశాల పైన అవగాహన కలిగి ఉండాలని సమాజంలో జరుగుతున్న పరిణామాలను నిశితంగా పరిశీలిస్తూ సమాజం పట్ల అవగాహన పెంచుకోవాలని బాలల పరిరక్షణ లీగల్ విభాగం ఆఫీసర్ వెంకట సింహ అన్నారు. శనివారం మిర్యాలగూడ మండలంలోని శ్రీనివాస్ నగర్ మోడల్ స్కూల్ కాలేజీ కేజీబీవీ విద్యాలయం నందు బాలల యొక్క చట్టాలు బాల్యవివాహాలు పాక్సో చట్టం పర్సనల్ హైజినిక్ న్యూట్రిషన్, బాలల హక్కులపై అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమంలో ఐసీడీస్ సూపర్వైజర్ వాణి, మహిళా శిశు సంక్షేమ శాఖ రూపశ్రీ, మెడికల్ ఆఫీసర్ శ్రీనివాస్ , రెహానా, జయరాణి, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్, రంజిత, ఉపాధ్యాయులు ఆశ వర్కర్ కుమారి, అంగన్వాడీ టీచర్, దుర్గా భవాని, అశ్విత ఎన్జీవో జి కవిత తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల అలవాటుతో భవిష్యత్తు నాశనం

### పేట డీఎస్పీ ఎన్ లింగయ్య



**నేటి సాక్షి, నారాయణపేట, జూన్ 21 :** తెలంగాణ రాష్ట్రాన్ని మత్తు పదార్థాల రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు యాంటీ నార్కోటిక్ బ్యూరో వింగ్ వారి ఆదేశాల మేరకు నషా ముక్త్ భారత్, యాంటీ డ్రగ్ దినోత్సవం జూన్ 26 ఉన్నందున యాంటీ డ్రగ్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు డీఎస్పీ ఎన్ లింగయ్య ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల విద్యార్థులకు ఓ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన డ్రగ్స్ మరియు మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై నారాయణపేట డిఎస్పి ఎన్ లింగయ్య యాంటీ నార్కోటిక్ బ్యూరో డిఎస్పి బుచ్చయ్య లు విద్యార్థులతో మాట్లాడి మత్తు పదార్థాల వినియోగం వలన కలుగు నష్టాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీలు మాట్లాడుతూ.... రాష్ట్రవ్యాప్తంగా నషా ముక్త్ భారత్, యాంటీ డ్రగ్ అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కొంతమంది వ్యక్తులు యువతను లక్ష్యంగా చేసుకొని గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను అమ్ముతూ బానిసలుగా మారుస్తు యువత భవిష్యత్తు నాశనం చేస్తున్నారన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలంటూ సూచించారు. చిన్న వయసులోనే అవగాహన కల్పించడం ద్వారా విద్యార్థులు మత్తు పదార్థాలు, గంజాయి వంటి వాటికి దూరంగా ఉంటారన్నారు. ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మిన, సరఫరా చేసిన, సేవించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సందర్భంగా విద్యార్థులు అధికారుల తో కలిసి మాదక ద్రవ్యాలు, గంజాయి వాడకంపై పోస్టర్లను ఆవిష్కరించారు. ఐయామ్ ఆన్ యాంటీ డ్రగ్ సోల్జర్ గా సుమారు 180 మంది విద్యార్థులను ఎన్రోల్ చేయడం జరిగిందని డిఎస్పి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ శివ శంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది, స్కూల్ టీచర్స్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కేటీఆర్ పై గజ్జల కాంతం చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

- నీ పార్టీలో తల్లి లాంటి మహిళ నేతలు ఉన్నారని మర్చిపోయావా
- వేములవాడలో బీఆర్ఎస్ పార్టీ నేతల ప్రెస్ మీట్



**నేటిసాక్షి వేములవాడ :** తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కాంగ్రెస్ నేత గజ్జల కాంతం చేసిన అనుచిత వ్యాఖ్యలను వేములవాడ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్ తీవ్రంగా ఖండించారు. పట్టణంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి ప్రదాత, యువతకు రోల్ మోడల్ మాజీ మంత్రి కేటీఆర్ కు హీరోయిన్ తో అక్రమ సంబంధం అంటగట్టడం ఎంతవరకు నీకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. నీ దగ్గర ఎలాంటి ఆధారాలు ఉన్నాయో మీడియా ముందు చూపించు లేకుంటే ముక్కు నేలకు రాసి యావత్ తెలంగాణ ప్రజానీకానికి క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. అంతేకాకుండా నీ పార్టీలో కూడా తల్లిలాంటి మహిళ నేతలు ఉన్నారన్న విషయాన్ని మర్చిపోయావా కాంతం అంటూ ఏద్దేవా చేశారు. గతంలో కొండ సురేఖ కూడా హీరోయిన్ తో అక్రమ సంబంధం అంటగట్టి యావత్ సినీ పరిశ్రమను అవమానపరిచిందని గుర్తు చేశారు. మరోసారి ఇలాంటి చౌకబారు వ్యాఖ్యలు చేస్తే రాబోయే రోజుల్లో నీ అంతు చూస్తామంటూ వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుమ్మరి శ్రీనివాస్, సిరిగిరి చందు, తంపుల సుమన్, పండుగ తిరుపతి, మల్లారం తిరుపతి, తదితర బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడి సొంతింటి కల నెరవేరుస్తాం

### ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి



**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 21 :** రాష్ట్రంలో ప్రతి పేదవాడి సొంతింటి కళ నెరవేర్చే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పార్ణికా రెడ్డి అన్నారు. శనివారం నారాయణపేట మండలంలోని అప్పిరెడ్డిపల్లి గ్రామానికి సంబంధించిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల స్థలంలో ఇండ్ల నిర్మాణం సంబంధించిన భూమి పూజ, ముగ్గు వెయడం కార్యక్రమంలో పాల్గొని భూమి పూజ నిర్వహించారు. అప్పిరెడ్డిపల్లి గ్రామానికి మొదటి విడతలో 28 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడం జరిగిందనీ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు లేని ప్రతి ఒక్కరికి విడతల వారిగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ తెలంగా ణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఈ రైతాంగాన్ని ఆదుకోనాలని ఉద్దేశంతో ప్రతి ఒక వ్యవసాయం చేసే ప్రతి ఎకరాకు కూడా రైతు భరోసా పథకాన్ని అమలు చేయండం జరిగిందన్నారు ఈరోజు వరకు వరకు పది ఎకరాల వరకు రైతుబంధు వాళ్ల వాళ్ల ఖాతాలో జమ చేయడం జరిగిందనీ తెలిపారు. సోమవారం మిగతా రైతులకు మొత్తం రైతు భరోసా నిధులు అందరి అకౌంట్లో జామ కావడం జరుగుతుందని చెప్పారు. ఇందిరమ్మ పాల నలో రేవంత్ రెడ్డి నాయక త్వంలో మహిళలకు ఉచి తంగా బస్సు , ఉచితంగా 200 యూనిట్ల వరకు కరెంటు ఉచితంగా ఇవ్వడం జరుగుతున్నడని అన్నారు. ఇంకా అనేక సంక్షేమ పథకాలని ప్రభుత్వం అమలు చేస్తుందని ఈ అవకాశం వినియోగించుకొవాలనీ ప్రజలను కోరారు. మీకు ఏ అవసరం వచ్చినా సమాచా రం అందించండి నేరుగా మీ దగ్గరకు వచ్చి కలిసిన మీ అవసరం తీరుస్తాను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి ,యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసు దన్ రెడ్డి , ,ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు మాధవరెడ్డి, కాంగ్రెస్ నాయకులు గోవ ర్ధన్ రెడ్డి, టి మాధవ్, ఎ హనుమంతు, మేకలి నాగప్ప, పి వెంకటరెడ్డి, జి శ్రీనివాస్ రెడ్డి, బీమానికప్ప, రాము, కురువ గుండప్ప, కురువ మల్లేష్ ,కురువ రాజు, ఈ కనకప్ప, జి గంగప్ప, తిరుమలయ్య, బి కాశీనాథ్ బి రాము మేకలి నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు రుణాలు త్వరగా మంజూరు చేయండి

- మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేయడమే లక్ష్యం
- ప్రతిపాదనలు అందించిన వెంటనే రుణాలు ఇవ్వండి
- బ్యాంక్ మేనేజర్ ను కోరిన డిఆర్డిఏ పిడి శోభన్ బాబు



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) రామచంద్రాపురం :** మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చి దిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాల రూపొందించిందని అందులో భాగంగా రామచంద్రాపురం మండలంలో మహిళలను వ్యాపారవేత్తలుగా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు బ్యాంకులు సహకరించి విరివిరిగా రుణాలు మంజూరు చేయాలని డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శోభన్ బాబు కోరారు. ఆయన రామచంద్రాపురం మండలంలో పర్యటించారు. ఏపీజీబీ ఆర్ సి పురం, ఏపీజీబీ కుప్పం బాదూరు బ్రాంచ్లకు మేనేజర్లతో చర్చించారు. ముఖ్యంగా మహిళ స్వయం సహాయక సంఘాల కు నిర్దేశించిన టార్గెట్ ప్రకారం బ్యాంకు లింకేజీ, ఉమెన్ ఎంటర్ప్రైజెస్ పీఎంఈజీపీ, పీఎం ఎఫ్ఎంఈ రుణాల మంజూరు విషయంగా, బ్రాంచ్ మేనేజర్లలను కోరారు. స్వయం సహాయక సంఘ సభ్యులకు త్వరితగతిన రుణాలు మంజూరు చేసి ప్రభుత్వ లక్ష్యానికి సహకరించాలని బ్యాంక్ మేనేజర్లను ఆయన కోరారు. ప్రభుత్వం వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ పెన్యూర్ కింద మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు వెళుతున్నదని ఆయన బ్యాంక్ మేనేజర్లకు తెలియజేశారు. కాబట్టి బ్యాంకర్స్ కూడా ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా మహిళా వ్యాపారవేత్తలకు మండలానికి నిర్దేశించిన టార్గెట్ 230 మందికి గుర్తించిన ఔత్సాహిక వ్యాపారవేత్తలను తయారు చేసే దిశలో బ్యాంకర్స్ ప్రముఖ పాత్ర వహించాలన్నారు . ఈ కార్యక్రమంలో ఏపీజీబీ ఆర్ సి పురం బ్రాంచ్ మేనేజర్ రాధాకృష్ణ , కుప్పం బాదూరు బ్రాంచ్ మేనేజర్ రాము , ఏపిఎం గురుమూర్తి, సీసీ సుధాకర్ పాల్గొనడం జరిగింది.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం
22 జూన్ 2025


# భారతదేశం యోగాను ప్రపంచానికి ఆధ్యాత్మిక వారసత్వంగా అందించింది

## గన్నేరువరం బిజెపి మండల అధ్యక్షులు తిప్పర్తి నికేష్



**నేటి సాక్షి, గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం మండల అధ్యక్షులు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో శనివారం రోజున గన్నేరువరం మండల కేంద్రంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. భారతీయ సనాతన ధర్మం ప్రపంచానికి అందించిన అపురూప కానుక యోగ యోగ ద్వారా మనస్సు శరీరాన్ని ఏకం చేస్తుందని. శారీరక దృఢత్వాన్ని, మానసిక శాంతిని ఆత్మశుద్ధిని చేస్తుందని, యోగ అనేక రుగ్మతలను తొలగిస్తుందని, యోగాను ప్రతిరోజు కార్యక్రమం లాగానే అలవర్చుకోవాలని తెలియజేశారు. ప్రధాని నరేంద్ర మోడీ యోగాను విశ్వవ్యాప్తం చేసి నేడు దాదాపు 190 పైగా ప్రపంచ దేశాలు యోగాను అనుసరిస్తున్నాయి అన్నారు. చైనా అమెరికా జపాన్ వంటి దేశాలు తమ పాఠశాల ల్లో యోగాను ప్రవేశ పెట్టాయన్నారు. వన్ ఎర్త్ వన్ హెల్త్,ప్రపంచ శాంతిని ప్రపంచం మొత్తం ఆరోగ్యంగా ఉండాలని కోరుకు నేది భారతదేశం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలేటి చంద్ర రెడ్డి,విలాసాగరం రామ చంద్రం, ఆరికతం, అనిల్ రెడ్డి, పుల్లేల రాము, బండి తిరుపతి, గీకురు అంజయ్య, అటికేం రమేష్, గంట గౌతం, కాట్నపల్లి అజయ్, బద్దం శివారెడ్డి ,బత్తుల సతీష్, ప్రశాంత్, బూర రామక్రిష్ణ, యువశక్తి యూత్ సభ్యులు శివ సాయి, గణేష్, సాగర్, అజయ్, యూత్ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నీల్వాయి పోలీస్ స్టేషన్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం




**నేటి సాక్షి,వేమనపల్లి :** నీల్వాయి పోలీస్ స్టేషన్ లో శనివారం ఎస్ఐ శ్యామ్ పటేల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్సై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆధునిక మానవ జీవితం కాలంతోపాటు వేగంగా ప్రయాణిస్తుందని,దీంతో అనేక అనారోగ్య సమస్యలు,మానసిక సమస్యలు దరిచేరుతున్నాయని,వీటిని అధిగమించడానికి యోగ సరైన మార్గమని సూచించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా యోగా సాధన చేసినట్లయితే శారీరక ఆరోగ్యం మెరుగుకావడతో పాటు మానసిక ఉల్లాసంగా ఉంటారని పేర్కొన్నారు. కళాశాలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు డా. మల్లేష్ విద్యార్థులతోపాటు అధ్యాపకుల చేత పలు యోగాసనాలను వేయించి వాటి ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు సంధ్యారాణి,ఎంపిడిఓ కుమారస్వామి,నీల్వాయి కాంప్లెక్స్ హెచ్ఎం గిరిధర్ రెడ్డి,ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అధికారి డా. రాజేష్,ఏఈ పీఆర్ డేవిడ్ భాస్కర్,పంచాయతీ కార్యదర్శి అశోక్,అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూళ్ల ఫీజులకు నియంత్రణ ఏది..?

- రాష్ట్రము లో కార్పొరేట్ స్కూల్ మొత్తం రాజకీయ నాయకులు వే
- గత మూడేళ్లలో ఎన్నో రెట్లు పెరిగిన ఫీజులు.




**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి భక్త కుమార్ :** ఎక్కడ చూసినా స్కూల్ ఫీజులు గణనీయంగా పెరుగుతున్నాయి. దేశంలోని పెద్ద, చిన్న నగరాలనే తేడా లేకుండా సర్వత్రా విద్య ఖరీదైనదిగా మారిందని ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర మీడియా %ద% జర్నలిజం వైస్ ప్రెసిడెంట్ జెరిపిటివీరాంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ స్కూల్లో ఫీజు నియంత్రణ పై మాట్లాడుతూ...స్కూల్ ఫీజులు ఆకాశాన్ని అంటుతున్నాయని మండిపడ్డారు. లక్షల డబ్బు చెల్లించి పిల్లలను చదివించలేక తల్లిదండ్రులు చతికిల పడుతున్నారని తన ఆవేదన తెలియజేశారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా స్కూల్ ఫీజులు గణనీయంగా పెరిగాయి. 5 శాతం దాటని ధనవంతుల సంగతి పక్కన పెడితే.. మిగతా 95 శాతం మధ్యతరగతి, దిగువ మధ్య తరగతి కుటుంబాలు ఈ ఆర్థిక భారం మోయలేక పిల్లలకు మంచి చదువులు చెప్పించలేక మనోవేధనకు గురవుతున్నారని అన్నారు. రాయచోటి నుంచి విశాఖపట్నం హైదరాబాద్ ,బెంగళూరు ఢిల్లీ వరకు సర్వాత్రా ఇదే పరిస్థితి కొనసాగుతుందని తెలియజేశారు. ముఖ్యంగా గత మూడేళ్లలో స్కూల్ ఫీజులు అనేక రెట్లు పెరిగాయని స్కూల్ పిల్లల తల్లిదండ్రులు ఆందోళనలో ఉన్నారన్నారు. దేశవ్యాప్తంగా పాఠశాల ఫీజులు మూడు ఏళ్లలోనే 50 నుంచి 80 శాతం పెరిగాయని తాజా జాతీయ సర్వే నిర్ధారించింది. స్కూల్ ఫీజులపై ఎటువంటి నియంత్రణ లేకపోవడంతో ప్రైవేట్ స్కూల్ యాజమన్యాలు ఇష్టారీతిగా యేటా ఫీజులు పెంచుకుంటూ వెళ్తున్నారు. దీంతో పిల్లలను చదివించడానికి తల్లింద్రులకు తడిసి మోపెడవుతుంది అని తెలియజేశారు. ప్రైవేట్ పాఠశాలల అధిక ఫీజుల నియంత్రణపై ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. దేశంలో తమిళనాడు, మహారాష్ట్ర.. ఈ రెండు రాష్ట్రాల్లో మాత్రమే పాఠశాల ఫీజులపై ఆయా ప్రభుత్వాల పట్టు ఉందని, అక్కడ ఫీజులు పక్కాగా నియంత్రిస్తున్నాయని పేర్కొంది. మరికొద్ది రోజుల్లో కొత్త విద్యా సంవత్సరం (2025-26) ప్రారంభంకానున్న నేపథ్యంలో అధిక మంది తల్లిదండ్రులు స్కూల్ ఫీజులపై తీవ్రఆందోళనలో ఉన్నారని తెలియజేశారు. చాలీ చాలని జీతంతో సంసారాన్ని లాగే మధ్యతరగతి పౌరుడికి ప్రైవేట్ పాఠశాలల్లో పరిమితికి మించి పెరుగుతున్న ఫీజుల భారాన్ని మోయడం పెను సవాలేనని, మార్చి, ఏప్రిల్ నెలల్లో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పాఠశాల ఫీజుల పెరుగుదలకు సంబంధించి ఫిర్యాదు దారులను ప్రైవేటు యజమానులు బెదిరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖ కార్యాలయాల లో మరియు ప్రైవేట్ పాఠశాలల నిర్వహణ, స్థాపన, గుర్తింపు, పరిపాలన, మరియు నియంత్రణ నియమాలు 1993 యాక్ట్ మరియు.. ఉచిత మరియు నిర్బంధ విద్యకు పిల్లల హక్కు నియమాలు 2010 యాక్ట్" మరియు "ఆర్ టి ఈ చట్టం 2009" అమలుపరచని రాష్ట్ర ప్రభుత్వాలను తప్పుబట్టారు. స్కూల్ ఫీజులను నియంత్రించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగి విఫలమైనట్లు తెలిపారు. ప్రభుత్వం ఫీజుల నియంత్రణకు ఎటువంటి చర్యలు చేపట్టలేదని ప్రభుత్వల వైఫల్యాన్ని దుయ్యబట్టారు.

### ప్రభుత్వ వైఫల్యాలు

1) అందరి కి ఉన్నతమైన నాణ్యమైన సమానమైన విద్య అందించే భాధ్యత నుండి ప్రభుత్వం తప్పుకుంది- ఇది వాస్తవం. 2) రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ లోని ఆర్టికల్ 21A కు తిలోదకాలిచ్చింది. 4) ప్రభుత్వాలు నియంత్రణ శక్తి కోల్పోవడానికి కారణం.. ప్రభుత్వ ప్రధాన స్థానలలో..రాజకీయాలలోకి యాజమాన్యాలు ప్రవేశించడం.. లేదా లాభసాటి వ్యాపారమైన విద్య వ్యవస్థ లోకి రాజకీయ నాయకులు ప్రవేశం....ప్రధాన కారణం 5) అధికారం కోసం ....ఉచిత లను ఏరా గా చూపి.. ప్రభుత్వం విద్యా భాధ్యత కు మంగళం పాడింది పై సమస్యలు అన్నిటిపై ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రైవేట్ యాజమాన్యంలో కనీస మౌలిక వసతులైన భవనాలు, ఆటస్థలాలు ,లైబ్రరీలు, తాగునీటి సౌకర్యం, వైద్య సదుపాయాలు,మరుగుదొడ్లు,ప్రహరీ గోడ, పారిశుద్ధ్య సౌకర్యాలు, భద్రత నియమాలు పాటించని,అధిక ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని మరియు నియమ నిబంధనలు పాటించని వారి గుర్తింపు రద్దు చేయాలని ప్రజా సంకల్ప వేదిక ద్వారా ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు

# రైతు భరోసా నిధుల విడుదల కోసం మహాధర్నా



**నేటి సాక్షి :జిన్నారం :** జిన్నారం మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో రైతు భరోసా" నిధులు వెంటనే విడుదల చేయాలంటూ మహా ధర్నా ఈ మహాధర్నాకు ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, జిల్లా ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, కొత్త ప్రభాకర్ రెడ్డి, సునీత లక్ష్మి రెడ్డి, మాణిక్ రావు,లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాజీ మంత్రి హరీష్ రావు, మాట్లాడుతూ పటాన్చెరు నియోజకవర్గంలోని రామచంద్రపురం, జిన్నారం, పటాన్చెరు, అమీన్పూర్ మండలాల్లో కలిపి సుమారు 42,302 ఎకరాల భూమికి రైతులు ఆధారపడుతున్నారు. అయితే ఇప్పటివరకు 27,120 మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ కాకపోవడం వల్ల వేలాది మంది రైతులు ఆర్థికంగా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం కరోనా వంటి సంక్షోభ సమయంలో కూడా రైతులకు నిధులు నిలిపివేయకుండా అందించిందని, కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను విస్మరించిందని విమర్శించారు. ఆరు గ్యారంటీలు అమలు కాకుండా ఉండటం, రైతులపై తీవ్ర అన్యాయం జరగడం, ఇది "కోతల ప్రభుత్వం" అనే వాస్తవాన్ని నలుదిశలా చాటుతోందని వారు అన్నారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రభుత్వాన్ని గట్టిగా హెచ్చరిస్తూ వెంటనే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశాయి. రైతులకు తక్షణమే న్యాయం జరగాలని వారు కోరారు. అనంతరం ఏం.ఆర్.ఓ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్, పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలను బాల్ రెడ్డి, రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య,గుమ్మడిదల మండలం సీనియర్ బీఆర్ఎస్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, తెల్లాపూర్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్,,జిన్నారం మండలం అధ్యక్షుడు రాజేష్,గుమ్మడిదల మండలం అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి,సర్కిల్ అధ్యక్షుడు పరమేష్ యాదవ్,తెల్లాపూర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్,నియోజవర్గ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గువ్వల దీన్నే పాఠశాలల్లో యోగ వేడుకలు





**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** జోగులాంబ గద్వాల్ జిల్లా కేటి దొడ్డి మండల పరిధిలోని గువ్వల దీన్నే ఎంపీ యుపిఎస్ పాఠశాలలో 11.వ అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులు 10 రకాల యోగాసనాలు చేశారు , సూర్య నమస్కారములు ,వజ్రాసనం, వృక్షాసనం, మండూక ఆసనం, ప్రాణాయామం, మార్జాలాసనం, గోముకాసనం బద్ధకోణాసనం, సేతుబంధాసనం, బుజంగాసనం, విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి యోగాసనాలు చేశారు అనంతరం ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి మాట్లాడుతూ : ప్రతీ వ్యక్తి ఆరోగ్యంగా ఉండాలంటే యోగా ను అభ్యసించాలని పేర్కొన్నారు. విద్యార్థులు కూడా మానసిక, శారీరక ఆరోగ్యం, పరిపూర్ణ వికాసం పొందడానికి యోగాను అభ్యసించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయలక్ష్మి ఎంవీ ఎఫ్ వాలంటీర్ వెంకటేష్ గ్రామ ఆశ వర్కర్లు విద్యార్థులు పాల్గొన్నారు

# కుచినేర్ల గ్రామంలో లోపించిన పారిశుధ్యం

### అధికారులకు వినపించిన పట్టించుకోని వైనం



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** గత కొంతకాలంగా కేటిదొడ్డి మండలం కుచినెర్ల గ్రామంలో పారిశుధ్యం లోపించడంతో మురుగునీరు రోడ్లపైనే పారుతోంది. మురుగు నీరు రోడ్లపైన నిల్వ ఉండడం వలన వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలుగుతోంది. అంతేకాకుండా మురుగునీరు నిల్వ ఉండటంతో దుర్గంధపు వాసన వెదజల్లుతోందని, ప్రజలు రోగాల బారినపడే అవకాశముంది. ఈ వాసనతో కనీసం అన్నం తినడానికి కూడా చాలా ఇబ్బంది కరంగా మారిందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ రోడ్ పై ప్రయాణిచ్చేటప్పుడు చాలా మంది కింద పడి ఆసుపత్రి పాలు అవడం జరిగింది. ఇంత జరిగిన అధికారులు పట్టించుకోవడం లేదు. ఈ విషయం గురించి కుచినేర్ల గ్రామ పంచాయతీ సెక్రటరీ దృష్టికి ఎన్నో సార్లు తీసుకెళ్లడం జరిగింది, అయిన స్పందించడం లేదని గ్రామస్తులు ఆరోపించారు. కనీసం జిల్లా ఉన్నతా అధికారులు స్పందించి మురుగునీరు రోడ్లపై నిల్వ ఉండకుండా డ్రైనేజీలలో పారేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

# జేఐహెచ్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా సుహైబ్ అహ్మద్ ఖాన్ ఎన్నిక

### రెండోసారి నియామకం • పలువురి అభినందనలు



**నేటి సాక్షి, కరీంనగర్:** జమాతే ఇస్లామీ హింద్(జేఐహెచ్) కరీంనగర్జిల్లా అధ్యక్షుడిగా సుహైబ్అహ్మద్ఖాన్ను రెండోసారి నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ఖాలిద్ముబషీర్అల్జఫర్ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆయనకు నియామకపత్రం అందజేశారు. ఆయన పదవి కాలం రెండేండ్లు 2027 వరకు ఉండనుంది. గత అధ్యక్షుడిగా ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా మరోసారి నియమించారు. ఈ సందర్భంగా సుహైబ్ అహ్మద్ఖాన్ మాట్లాడుతూ గతంలో కరీంనగర్లో జేఐహెచ్యూనిట్లు మూడు ఉండగా, వాటి సంఖ్యను 6కు (కార్ఖానగడ్డ, రిజ్వీ చమన, సవారన్, మకరంపురా, కశ్మీర్గడ్డ, మంకమ్మతోట) పెంచుతూ రాష్ట్ర కమిటీ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. యూనిట్లలో మండల స్థాయిలో ప్రతిభావంతులైన పురుషులు, మహిళలను సభ్యులుగా చేసుకొని, అనేక మండల యూనిట్లు ఏర్పాటు చేశారు. కరీంనగర్ నగరంలో జేఐహెచ్ సభ్యత్వాలను మరింత పెంచే, వివిధ సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. జమాతే ఇస్లామీ కార్యకలాపాలకు సంపూర్ణ మద్దతును ఇవ్వాలని కరీంనగర్ ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఆయన ఎన్నికపై ఉర్దూ సీనియర్జర్నలిస్టు మహ్మద్నిసార్అహ్మద్, ఖాదిమానే మిల్లత్ కార్యదర్శి, కాంగ్రెస్ మైనార్టీ సీనియర్నాయకుడు అబ్దుస్ సమద్ నవాబ్, ముస్లిం గ్రాడ్యుయేట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ముస్తఫా అలీ అన్సారీ, మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, సాదత్అలీ సిద్దిఖీ, సీనియర్ రిపోర్టర్లు అసద్, ఇమామ్, సయ్యద్అస్గర్అలీ, అఫ్జల్పాషా, ఆలిమొద్దీన్, సిరాజ్మసూద్, షేక్ఫరీద్ తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# వ్యవస్థను తప్పుదోవ పట్టిస్తున్న కూటమి ప్రభుత్వం

- ప్రజా సంక్షేమం పట్టని కూటమి ప్రభుత్వం
- వైయస్సార్సీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్



**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి భక్త కుమార్ :** వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు పల్నాడులో కూటమి ప్రభుత్వం వేధింపులు తట్టుకోలేక ఉపసర్పంచి కొర్లకుంట నాగమల్లేశ్వర రావు ఆత్మహత్య చేసుకొని చనిపోగా ఆ కుటుంబాన్ని వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు పరామర్శించ డానికి వెళ్లగా వైయస్సార్సీ పీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సిబ్యాల విజయ భాస్కర్ మీడియాతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి గారి పల్నాడు యాత్రకు రోడ్డు పొడవున పోలీసులు ఎన్నో ఆంక్షలు పెట్టి జనాన్ని జగన్మోహన్ రెడ్డిని చూడకుండా నిలుపుదల చేయాలని చేయలేకపోగా జగన్మోహన్ రెడ్డి గారు వచ్చారని సంతోషంలో ఒక అభిమాని రవితేజ అనే ఆతను పుష్ప సినిమా డైలాగు పకార్డు పట్టుకొని చూపించగా దాన్ని బూతుగా చూపిస్తూ కూటమి ప్రభుత్వం అతనిపై కేసు పెట్టి కోర్టులో అతనికి 24 రోజుల రిమాండ్ విధించారు ఒక అభిమాని తన అభిమానాన్ని ఓ సినిమా డైలాగులు చూపించపోగా సినిమాలో చెబితే చాలా బాగుంటుంది అదే నిజ జీవితంలో ఎవరన్నా వైయస్సార్సీపి అభిమానులు చెబితే తప్ప దానికి 24 రోజులు కోర్టు శిక్ష విధించడం అంటే ఇది ఎంతవరకు న్యాయం ఆంధ్ర రాష్ట్రం పోలీస్ వ్యవస్థ కోర్టులు అన్నీ కూడా ప్రజలకు మంచి చెడును విచారించి సమార్గంలో నడిపించాలన్న సంకల్పంతో పనిచేయకపోగా కూటమి ప్రభుత్వం చెప్పినట్టు తోక ఊపుతూ కేసులు కట్టి కోర్టు పెడుతూ శిక్షలు విధిస్తున్నారు వివేకాకుండా వైయస్సార్సీపీ నాయకుల పైన కార్యకర్తల పైన ఎన్నో తప్పుడు కేసులు పెడుతూ కుటమీ ప్రభుత్వం చేసే పని వదిలి పనిలేని వాడు పిల్లితల కొరిగినట్టు ఉన్నది కూటమి ప్రభుత్వం తీరు సూపర్ సిక్స్ హామీలు ప్రజలకు ఇచ్చిన మాటలు నెరవేర్చకపోగా ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ఓ నాలుగైదు టీవీ చానళ్ళు కొన్ని పత్రికలు తోడు చేసుకొని ఆ చానల్లో పేపర్లలో తప్పుడు ప్రచారాలు చేయుచుకుంటూ ఆనందం పొందుతున్నారు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు కరోనా కష్టకాలంలో కూడా వాలంటరీ వ్యవస్థను బట్టి ప్రజలకు అన్ని పథకాలను అందించి 99% పథకాల అమలు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి గారి చెందుతుంది కానీ ఈరోజు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కేవలం ఒక్క పర్సెంట్ హామీని నెరవేర్చి అంతా చేసినట్టు డప్పు కొట్టుకుంటూ తిరుగుతున్నారు మీరు నిజమైన ప్రభుత్వం ప్రజా సంక్షేమం వైపు ప్రజలకు మేలు చేయాలి.. నెల్లూరులో ఒక స్కూల్ హెడ్మాస్టర్ కూటమి ప్రభుత్వం చదువుల పట్ల నిర్లక్ష్యం చేస్తున్నదని తన హెడ్మాస్టర్ ఉద్యోగానికి అతను రాజీనామా చేశాడు ఇది కూటమి ప్రభుత్వానికి చెంపదెబ్బ లాంటిది కార్పొరేట్ స్కూళ్లకు కాలేజీలకు కొమ్ముకాస్తూ ప్రభుత్వ విద్యను సామాన్యుడికి దూరం చేస్తున్నది కూటమి ప్రభుత్వ నాయకులారా అయ్యా మీరు చేయవలసినది మరచిపోయారా ఆంధ్ర రాష్ట్రంలో మీరు ఇచ్చిన హామీలు ఎన్నో ఉన్నాయి మీరు ప్రజలకు మేలు చేయకపోగా ఎవరో వైయస్సార్సీపి అభిమాని పకార్డులు పట్టుకొని ఉన్నారు ఎవరో సోషల్ మీడియా కుటమీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏమైనా పెడుతున్నారు ఇవి తప్ప మిగతా పని మరిచిపోయినట్టు ఉన్నది కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి స్థాయి నుంచి కార్యకర్త స్థాయి వరకు ఇదే పనిగా పనిచేస్తున్నారే తప్ప ప్రజా సంక్షేమ వైపు అడుగులు వేయడం మరిచారు రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలుపరు-స్తూ కాలం గడుపుతున్నారు ఇలాగే కొనసాగితే ప్రజల మీకు తగిన సమయంలో తగిన గుణపాఠం చెబుతారు జగన్మోహన్ రెడ్డి గారు చెప్పినట్టు వై నాట్ 175 ఈ మాటని నిజం చేయడానికి ప్రజలు సంసిద్ధమవుతున్నారు గుర్తుపెట్టుకోండి కూటమి ప్రభుత్వ పాలకులారా త్వరలో మీ కుర్చీలు కదిలే కాలం వస్తున్నది %ఖఅఱ% వైయస్సార్సీపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్. అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా య-ువజన యువజన అధ్యక్షుడు శివ ప్రసాద్ రెడ్డి. జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు కిషోర్ దాస్ రెడ్డి. పరశురాం నాయుడు. రెడ్డి కుమార్.సాయి. అజ్మత్ భాష. పలువురు పాల్గొన్నారు...

## యోగాతోనే ఆరోగ్యం



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) రామచంద్రపురం :** యోగాను ప్రపంచానికి పరిచయం చేసిన ఘవత భారత దేశానిదేనని సెవెన్ హిల్స్ ఫార్మసి కళాశాల ప్రిన్సిపాల్ యం. నిరంజన్ బాబు తెలిపారు. రామచంద్రపురం మండలంలోని వెంకట్రామాపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల ప్రాంగణంలో అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థిని విద్యార్థులు, సిబ్బంది యోగ ఆసనాలు సాధన చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ యం. నిరంజన్ బాబు మాట్లాడుతూ మనిషి సంతోషంగా ఉండడానికి యోగా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎస్.వి. సురేష్, సీనియర్ యోగా టీచర్, ఆర్ట్ ఆఫ్ లీపింగ్ సంస్థ మాట్లాడుతూ రోజూ యోగ సాధన చేసి సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా యోగా ప్రాధాన్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ లక్ష్మయ్య, వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్న రాజు, ఎన్. ఎన్. ఎస్. కో-ఆర్డినేటర్ శరవర్ణ కుమార్ పాల్గొన్నారు.

## డ్రగ్స్ వ్యతిరేక అవగాహన వారోత్సవాలు




**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** రాష్ట్రాన్ని మత్తు పదార్థాల రహిత రాష్ట్రంగా గుర్తింపు సాధించేందుకు గాను తెలంగాణ యాంటీ నార్కోటిక్ వింగ్ ఆధ్వర్యంలో నిన్నటి నుండి ఈ నెల 26వ తేది వరకు మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్బంగా యోగా దినోత్స వేడుకల సందర్బంగా పోలీస్ పరేడ్ మైదానంకు వచ్చిన యువతతో పాటు, విధ్యార్థులకు వరంగల్ నార్కోటిక్ పోలీస్ స్టేషన్ డి.ఎస్పీ సైదులు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించడంతో పాటు, మత్తు పదార్థాల వినియోగం వలన కలిగే నష్టాలపై డి.ఎస్పీ వివరించారు. అనంతరం మత్తు పదార్థాల వ్యతిరేకంగా పనిచేస్తానని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్బంగా తెలంగాణ యాంటీ నార్కోటిక బ్యూరో అధ్వర్యంలో నేను మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పనిచేసే సైనికుడిని అంటూ ఏర్పాటు చేసిన ఫోటో బూత్‌ల వద్ద వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్‌తో పాటు పోలీస్ అధికారులు విద్యార్థులు ఉత్సహంగా ఫోటోలు దిగారు.

## సొంత మండలాలకు బదిలీ చేయండి

గ్రామ సచివాలయం సర్వేలు



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) రామచంద్రపురం :** తమ న్యాయమైన సమస్యలను తీర్చాలంటూ గ్రామ సచివాలయం సర్వే ఉద్యోగులు రామచంద్రపురం మండలంలో రీ సర్వే డిప్యూటీ తాహసిల్దార్ కు వినతి పత్రం అందించారు. సోమవారం నుండి పెన్ డౌన్ చేనుట్లు సర్వేర్లు సంఘం అధ్యక్షుడు మధుబాబు తెలిపారు. తిరుపతి జిల్లా రామచంద్రపురం మండలంలోని గ్రామ సర్వే ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై మండలంలోని రీ సర్వే డిప్యూటీ తాహసిల్దార్ కు వినత పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు మధుబాబు మాట్లాడుతూ రేగులైజేషన్ మరియు బదిలీల ప్రక్రియ అమలు చేయు విధానంలో మాకు తీవ్ర నష్టం జరుగుతున్నది అన్నారు. ఐదు సంవత్సరాలు పూర్తయిన ఉద్యోగులకు సొంత మండలంలో పనిచేసే విధంగా ఉత్తర్వులు ప్రభుత్వం జారీ చేయాలన్నారు. అంతర జిల్లా బదిలీలు ఇవ్వాలి. అంతర జిల్లా బదిలీలలో మ్యూచువల్, మెడికల్, స్పౌస్, హ్యాండీక్యాప్డ్, మరియు ఇతర అంశాల బేస్ చేసుకుని బదిలీలు చేయాలన్నారు. మా న్యాయమైన సమస్యలు తీరేదాకా సోమవారం నుండి పెన్ డౌన్ చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

## బెజ్జంకి లో అంతర్జాతీయ యోగా దినోత్సవం



**నేటి సాక్షి, బెజ్జంకి:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం రోజున బెజ్జంకి మండల కేంద్రంలోని గీతాశ్రమ పాఠశాలలో యోగా కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో యోగ గురువు మచ్చ శేఖర్ నేతృత్వంలో నాయకులు, యువకులు యోగాసనాలు ప్రదర్శించారు. ఆరోగ్యంగా జీవించేందుకు యోగా ఎంతో ముఖ్యమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ బెజ్జంకి మండల అధ్యక్షులు కొలిపాక రాజు, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి, గీతాశ్రమ పాఠశాల యాజమాన్యం సభ్యుడు సుదర్శన్ రెడ్డి, బిజెపి మండల నాయకులు బుర్ర మల్లేశం గౌడ్, సంఘ రవి, వద్లూరి సాయిలు, బుర్ర క్రాంతి కుమార్, బొనగం నరేష్, మరియు వివిధ గ్రామాల యువకులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించండి

- చిన్న పత్రికలను ఆదుకోవాలి
- సమాచార శాఖ కమీషనర్ కు టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి



**నేటి సాక్షి-హైదరాబాద్ :** రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణం పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ సీహెచ్ ప్రియాంక ను కోరారు. శనివారం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్, నేషనల్ కౌన్సిల్ సభ్యులు కుడితాడు బాపురావు, పద్మనాభరావు తదితరులు కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా రాష్ట్రలో ప్రధానంగా చిన్న పత్రికల యజమాను లు, సంపాద కులు, విలేకరులు ఎదుర్కొంటున్న సమస్యలను మామిడి సోమయ్య కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. గత సంవత్సరం కాలంగా ప్రభుత్వం నుంచి రావలసిన ప్రభుత్వ ప్రకటనల బిల్లులు రాకపోవడం వల్ల చిన్న పత్రికల యజమానులు తీవ్ర ఇంబ్బందులు ఎదుర్కొంటు న్నారని, అదే విధంగా ఆర్ ఎన్ ఐ గుర్తింపు పొంది రెగ్యులారిటీ ఉన్న చిన్న, మధ్య తరహా పత్రికలను ఎంపానల్ చేయాలని కోరారు. జర్నలిస్టులపై దాడులు, హెల్త్ కార్డులు, అక్రెడిటేషన్ కార్డులు తదితర అనేక సమస్యలను కమీషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యలకు సంబంధించి ఆమె అన్ని విషయాలపై సానుకూలంగా స్పందించారు.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**నేటి సాక్షి, బెజ్జంకి:** బెజ్జంకి మండలంలోని పలు గ్రామాలలో శనివారం వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించిన మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ. వడ్లూర్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రం ,తోటపల్లి గ్రామములో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం,గాగిల్లాపూర్ గ్రామములో సైన్స్ ల్యాబ్ భవనం, బెజ్జంకి మాడల్ స్కూల్ లో సైన్స్ ల్యాబ్ భవనం, కస్తూరిబా గాంధి బాలికల పాఠశాల లో అదనపు గదులను ప్రారంభించారు.అనంతరం బెజ్జంకి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన 55 మంది లబ్ధిదారులకు రూ.17,59400/- విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో ప్రవీణ్, ఏఎంసి చైర్మన్ పులి కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, మండల అధ్యక్షులు ముక్కిసరత్నాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు, మండల నాయకులు పాల్గొన్నారు.

# నిత్యం యోగా సాధనతో పని ఒత్తిళ్ళను అధిగమించవచ్చు

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** ప్రతి నిత్యం యోగా సాధన చేస్తే విధి నిర్వహణలో ఎదురయ్యే పని ఒత్తిళ్ళను అధిగమించవచ్చని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధ్వర్యంలో పోలీస్ పరేడ్ మైదానంలో యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు స్థానిక యువతి యువకులు, విద్యార్థులు ఉత్సహంగా పాల్గోన్న ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ ముఖ్య అతిధిగా హజరయినారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మన పూర్వీకులు అందించిన యోగాను ప్రపంచ గుర్తింపు రావడంతో పాటు ప్రపంచ యోగా దినోత్సవారన్ని నిర్వహించుకోవడం భారతీయులుగా మనమందరం గర్వపడాలని, యోగా సాధన చేయడం ద్వారా ఆరోగ్యాన్ని పరి రక్షించుకోవడంతో మానసికంగా, శారీరకంగా దృఢంగా వుంటామని. అలాగే యోగా అభ్యాసన వలన మన జీవితకాలాన్ని పొడిగించుకోవచ్చని తెలియజేసారు. అనంతరం ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థకు చెందిన యోగా శిక్షకులతో పోలీస్ కమిషనర్‌తో సహా పోలీస్ అధికారులు, సిబ్బంది విధ్యార్థులు ఉత్సహంగా యోగాసాలు సాధన చేసారు. ఈ కార్యక్రమములో డిసిపిలు షేక్ సలీమా,అంకిత్ కుమార్, అదనపు డిసిపిలు రవి, సురేష్‌కుమార్, బోనాల కిషన్, ప్రభాకర్ రావుతో పాటు ఎసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు ఆర్.ఐలు, ఆర్.ఎస్.ఐలు ఎస్.ఐలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం
22 జూన్ 2025


# రాబోయే స్థానిక ఎలక్షన్లకు సిద్ధంగా ఉండాలి

- ప్రతి బూతు అధ్యక్షులు ఒక సైనికుడిలా పని చేసి స్థానిక ఎలక్షన్లకు సిద్ధంగా ఉండాలి.
- బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.



**నేటి సాక్షి, నర్సంపేట, జూన్ 21:** భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పడి దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారి 11 సంవత్సరాల సేవా - సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా బిజెపి ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మకమైన నిర్ణయాలను ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేసేలా శనివారం నర్సంపేట పట్టణం నర్సంపేట మండలం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ , మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ ల అధ్యక్షతన నిర్వహించిన రచ్చబండ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా బీజేపీ వరంగల్ జిల్లా ప్రధానకార్యదర్శి, నర్సంపేట నియోజకవర్గ నాయకులు డాఃఎ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లడుతూ. భారత ప్రధాని నరేంద్ర మోడీ అధికారం చేపట్టి 11 సంవత్సరాలు వికసిత్ భారత్ అమృతకాలం సేవా - పరిపాలన, సుపరిపాలన సందర్భంగా దేశ ప్రధాని తీసుకున్న టువంటి చారిత్రాత్మకమైన నిర్ణయాలను పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా రచ్చబండ కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు విస్తృత ప్రచారం చేస్తూ, అదేవిధంగా రాబోయే స్థానిక ఎలక్షన్లకు సిద్ధంగా ఉండాలి ప్రతి బూత్ అధ్యక్షులు ఒక సైనికుడి గా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి. కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మోడీ ప్రభుత్వం డిజిటల్ ట్రాన్సాక్షన్ లో 100 శాతం అధిగమించి. భారత ప్రభుత్వం 40శాతం సంకల్పం సాధించిందని చెప్పారు. మోడీ ప్రభుత్వం 80 శాతం ప్రజలకు ప్రతి వ్యక్తికి 5 కేజీల బియ్యం చొప్పున ఆహార భద్రత కార్డు కలిగిన ప్రజలందరికీ ఉచితంగా అందిస్తుందన్నారు. 370 ఆర్టికల్ భారతదేశంలో అంతర్భాగం అని దీనిని ఎవరు విడదీయరన్నారు. అయోధ్య రామ మందిరం పూర్తి చేయడంలో ప్రధానమంత్రి మోడీ కృషి అమోఘం అన్నారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా ఉగ్రవాదాన్ని నలిపివేశారని ఇది మోడీ ప్రభుత్వం ఘనత అన్నారు. 2014 నుండి 2024 వరకు రైతులకు బిజెపి ప్రభుత్వం చేపట్టి న ఎంఎస్పి ద్వారా రైతులు రెట్టింపు ఆదాయం పొందారని పేర్కొన్నారు. పిఎం కిసాన్ ద్వారా దేశంలో 12 కోట్ల రైతులకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. అనంతరం వరంగల్ జిల్లా ప్రజలందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నర్సింహ రాములు ,జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ ,జిల్లా ఎస్సీ మోర్చా కో కన్వీనర్ కునమల్లా పృథ్వీ ,జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్లా రామ్ చందర్ ,జిల్లా నాయకులు మల్యాల వినయ్ ,కుంభం కోమల్ రెడ్డి ,శీలం.సత్యనారాయణ పట్టణ, మండల కమిటీ సభ్యులు బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బస్సు సౌకర్యం కల్పించాలి -పేట డీఎంకు వినతి

## భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి



**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 21 :** బస్సు సౌకర్యం లేక ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కళాశాలలో చదివే వందలాది మంది విద్యార్థులు, అధ్యాపకులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి నారాయణపేట ఆర్టీసీ డిపో మేనేజర్ లావణ్యను శనివారం వారి కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. నారాయణపేట జిల్లా ధన్వాడ మండల పరిధిలో ని ప్రభుత్వ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలను ఇటీవల భీష్మరాజ్ ఫౌండేషన్ సభ్యులతో కలిసి చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి సందర్శించారు. ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పాఠశాల, కళాశాల నిర్వాహకులు రాజ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. అందులో భాగంగా పాఠశాల, జూనియర్ కళాశాలలో చదువుకుంటున్న వందలాది మంది విద్యార్థినీ విద్యార్థులతో పాటు అధ్యాపకులు పాఠశాల, కళాశాలకు రావడానికి బస్సు సౌకర్యం లేక ఉదయం, సాయంత్ర సమయాల్లో ఇబ్బందులు పడుతున్నారని తమకు వివరించారని తెలిపారు. నారాయణపేట డిపో నుంచి ధన్వాడ మీదుగా కిష్టాపూర్ వరకు ఆర్టీసీ బస్సును నడపాలని కోరుతూ నారాయణ పేట ఆర్టీసీ డిపో మేనేజర్ లావణ్యను వినతిపత్రం అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇక్కడ చదువుకునే విద్యార్థులు నారాయణపేట జిల్లాలోని పలు గ్రామాల నుంచి పాఠశాల, కళాశాలలో చదువుకు నేందుకు వస్తున్నారని, బస్సు సౌకర్యం లేక వారు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇక్కడ బస్సు సౌకర్యం లేక కొందరు విద్యార్థులు అడ్మిషన్లు వెనక్కి తీసుకొని వేరే ప్రాంతానికి తరలివెళ్తున్నారని వివరించారు. విద్యార్థుల సమస్యలను పరిగణనలోకి తీసుకొని బస్సు సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. వినతిపత్రం సమర్పించిన వారిలో ఫౌండేషన్ సభ్యులు ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, హన్మంతు ముదిరాజ్, గోపాల్ గౌడ్, నర్సింహనాయుడు, ఎం.సంతోష్, వై.సంతోష్, కృష్ణ యాదవ్, శ్రీనివాస్, వెంకటరావు, రాజు తదితరులు ఉన్నారు.

# తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ సార్

- ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా.
- ఘన నివాళులర్పించిన బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు.



**నేటి సాక్షి, నల్లబెల్లి, జూన్ 21:** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా శనివారం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బానోతు సారంగపాణి ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు ఈ సందర్భంగా డాక్టర్ బానోత్ సారంగపాణి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ తెలంగాణ రాష్ట్రం కోసం అనునిత్యం పరితపించి మన ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని ఎలు గెత్తి చాటి, ఆరు దశాబ్దాల తెలంగాణ ఉద్యమాన్ని తెలంగాణ వాదాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన అపార మేధావి అని కొనియాడారు. అదే విధంగా మలిదశ ఉద్యమానికి , తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నేత కేసిఆర్ తో కలిసి ఉద్యమాన్ని తెలంగాణ రాష్ట్ర నలుమూలల గ్రామ గ్రామాన ఉద్యమ ఆకాంక్షను తెలిపేలా చేశారని ఈ సందర్భంగా వారిని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్ , మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, నల్లబెల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు క్యాతం శ్రీనివాస్, నాగెల్లి శ్రీనివాస్. మాజీ ఉపసర్పంచ్ కొత్త గట్టు ప్రభాకర్ , లెంకాల పల్లి గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి మామిళ్ళపేల్లి రాజు, మాజీ వార్డు మెంబర్ పెద్ద బోయిన రాజన్న , మాటూరి హరీష్ ,ఉప్పునూతల ప్రభాకర్, సద్దాం, హైమద్ ,తంగెళ్ళ వేణు, రాజు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# కోడెలకు పచ్చిగడ్డి వితరణకు దాతలు ముందుకురావాలి

- జిల్లా పశు వైద్యాధికారి రవీందర్ రెడ్డి..
- పచ్చిగడ్డి వితరణ చేసిన పలువురు దాతలు



**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి అత్యంత ప్రీతి పాత్రమైన కోడెలకు దాతలు పచ్చిగడ్డి వితరణ చేసేందుకు ముందుకురావాలని జిల్లా పశు వైద్యాధికారి రవీందర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో కోరారు. కోడెలకు దాతలు పచ్చిగడ్డి వితరణచేసి రాజన్న సేవలో భాగస్వామ్యులు కావాలని ఆకాంక్షించారు. చందుర్తి మండలం లింగంపేటకు చెందిన పెగ్గర్ల రమేష్ రావు రైతు ఆధ్వర్యంలో ఏనుగుల అనిల్ వేములవాడ రాజరాజేశ్వర స్వామి గోశాలకు దాదాపు 1500 కిలోల పచ్చి గడ్డి పంపించారని తెలిపారు. ఇప్పటిదాకా 7500 కిలోల గడ్డిని వితరణ చేశారని వివరించారు. వితరణ చేసిన వారిలో రాజన్న భక్తులు రైతు బిడ్డలు చందరశేఖర్ రావు, రామరావు, బోడపట్ల జలేందర్, ఈగ ప్రవీణ్, మనోహర్ ఉన్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. గ్రామాలలో ఎవరి వద్ద అయినా మిగులు గడ్డి ఉంటే స్వామి వారి కోడెలకు ఇవ్వాలని జిల్లా పశు వైద్యాధికారి రవీందర్ రెడ్డి కోరారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం



**నేటి సాక్షి - మేడిపెల్లి దుమాల అనీల్ జూన్ 21 :** భీమారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మన్నెగూడెంలో యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు ఉదయం యోగాసనాలను విద్యార్థులచే వేయించనైనది యోగా వలన కలిగేలాభాలు విద్యార్థులకు తెలియజేస్తూ యోగాను దినచర్యలో భాగంగా చేర్చుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి సుదర్శన్ రెడ్డి, వివరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు హరికృష్ణ, లక్ష్మీనారాయణ, శశాంక్, చంద్రశేఖర్, సయ్యద్ పాషా, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం




**నేటి సాక్షి, నారాయణపేట, జూన్ 21 :** అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని నారాయణపేట జిల్లా కేంద్రంలో శనివారం మహిళ పతాంజలి యోగ సమితి ఆధ్వర్యం లో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి హాజరయ్యారు. యోగ ఆసనాలతో అందర్నీ ఆకట్టుకున్నారు. నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలు ప్రైవేటు పాఠశాలలలో అంతర్జాతీయ యోగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

# కట్ట మైసమ్మ దేవాలయం నిర్మాణానికి విరాళం



**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 21:** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో గల కట్ట మైసమ్మ అమ్మవారి నూతన పున ప్రతిష్ట దేవాలయ నిర్మాణం కోసం మరికల్ కురువ దండు ఎల్లప్ప రూ, 2116, కర్లీ సాలె బాలరాజ్ రూ, 1116/- లు ఇవ్వడం జరిగింది. అమ్మవారికి పున ప్రతిష్టాపన కోసం మరికల్ మండల కేంద్రానికి చెందిన డాక్టర్ గుండా రమేష్ ఆధ్వర్యంలో రూ, 2116 విరాళాన్ని దేవాలయ కమిటీ సభ్యులకు జరిగింది.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం




**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 21:** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని, యోగా గొప్పతనాన్ని ప్రపంచానికి మరలా గుర్తుచేసేందుకు దేశవ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం 6 గంటలకు జిల్లా పరిషత్ హై స్కూల్ మరికల్ ప్రాంగణంలో యోగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మరికల్ సబ్ ఇన్స్పెక్టర్ రాములు సార్ గారు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో లో గ్రామ పెద్దలు, యువకులు, అఖిలపక్ష నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...

13

ఆదివారం 22 జూన్ 2025


# ఉద్యమ వేగుచుక్కకు దక్కిన అరుదైన గౌరవం

- విద్యార్థి దశ నుంచే ఉద్యమాల బాట
- నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం
- సిపిఐ మండల కార్యదర్శిగా ఉదయ్ కుమార్ ఎన్నిక



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** సమాజంలో వందేళ్లుగా ఓట్లు, సీట్లు,అధికారంతో సంబంధం లేకుండా నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజాసమస్యల పరి ష్కారానికై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్న ఏకైక రాజకీయ పార్టీ సిపిఐ పార్టీ. అది నేటికీ బలమైన శక్తిగా ముందుకు సాగుతున్నటువంటి పార్టీ దానిని నమ్ముకున్న వారికి సముచిత స్థానం కల్పిస్తుంది అనడంలో సందేహమే లేదు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన 9వ మండల మహాసభకు ముఖ్య అతిథిగా జిల్లా కార్యదరిషీ ఏమ్మెల్సీ నెల్లికంటి సత్యం, జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వరులు, మండల నూతన కార్యదర్శిగా పోలేపల్లి ఉదయ్ కుమార్ ను నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పోలేపల్లి ఉదయ్ కుమార్ విద్యార్థి స్థాయి నుంచి ఉద్యమం మండల పరిధిలోని బొత్తలపాలెం గ్రామానికి చెందిన పోలేపల్లి సైదమ్మ గురువయ్య(లేట్) ఏకైక కుమారుడు పోలేపల్లి ఉ దయ్ కుమార్ తన విద్యార్థి దశ నుండి గ్రామంలో భూసములను పెత్తందారులను సామాన్య ప్రజలకు అన్యాయం జరుగుతుందని, తెలిసిన వెంటనే అక్కడ ప్రత్యక్షమై ఎక్కడికక్కడే ప్రశ్నించేవారు. గ్రామాలలో పేద ప్రజలను చైతన్యం చేసేందుకు తన వంతు కృషి చేశారు. 2005 సంవత్సరంలో ఏ ఐ ఎస్ ఫ్ విద్యార్థి సంఘంలో చేరి విద్యార్థి సమస్యలపై విరామం లేకుండా పోరాటం చేసినట్లు తెలిపారు.. ప్రజా సమస్యలపై సమ-రశీల పోరాటాలు ఇంత ఉద్యమ స్పూర్తి పేద ప్రజల పక్షాన పోరాడాలని పేద ప్రజల పక్షాన ప్రజా సమస్యల పరిష్కారాణికి సమరశీల పోరాటాలు చేయడం జరుగుతుందని అన్నారు.ప్రజా సమస్యల పరిష్కారానికి ఏకైక దిశగా కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ మాట్లాడుతూ, నాకు ఇంతటి అవకాశం ఇచ్చిన జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యంకు మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల కార్యదర్శి ధీరావత్ లింగా నాయక్, నాతోటి మండల సహాయకార్య దర్శి ధనావత్ శాంతామ్మ, సీనియర్ కామ్రేడ్ కు జమ్ముల కోటయ్య, నూతన మండల కార్యవర్గ సభ్యులు పేరుపొంగు లక్ష్మయ్య, కోట బాబు,రవి,డి నిర్మల తోట బాలు కోట అనపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో మానసిక, శారీరక ఆరోగ్యం



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** యోగాతో మానసిక, శారీరక ఆరోగ్యం లభిస్తుందని వరంగల్ లోని పాలిటెక్నిక్ బాలికల కళాశాల ప్రిన్సిపాల్ రాంప్రసాద్ అన్నారు. అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ డాక్టర్. ఎం. యశస్విని ఆధ్వర్యంలో శనివారం బాలికల పాలిటెక్నిక్ కళాశాల గ్రౌండ్లో విద్యార్థులకు యోగాసనాలను చేయించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎం. రాంప్రసాద్ మాట్లాడుతూ జీవితంలో యోగాను భాగం చేసుకుంటే ఎంతో ప్రయోజనం కలుగుతుందని అతను అన్నారు. వివిధ యోగాసనాలతో కలిగే ఉపయోగాలను యోగా సాధకులకు వైద్యాధికారి డాక్టర్.ఎం. యశస్విని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల దశరథం విద్యార్థులకు పెన్నులు గిఫ్టుగా ఇవ్వడం జరిగింది. ఇట్టి ఈ కార్యక్రమంలో మ్యాథమెటిక్స్ లెక్చరర్ సరళ కుమారి, ఫార్మసీ లెక్చరర్ శోభారాణి స్టూడెంట్ అడ్వైజర్ వెంకటేశ్వర్లు లైబ్రేరియన్ డి. సురేందర్, యూ.ఎఫ్.డబ్ల్. సి. ఎం.జీ. ఎం. హాస్పిటల్ సూపర్వైజర్ నర్మద, ఏ.ఎన్.ఎం. లక్ష్మి భాయ్, ఆశ కార్యకర్తలు రాణి, కవిత, మరియా, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు, నరేష్ మాదిగ**



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** జూలై 07న ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకోని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు, నరేష్ మాదిగ అన్నారు. నియోజకవర్గ పరిధిలోని వేములపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలోని కమ్యూనిటీ హాల్ లో ఎమ్మార్పీఎస్ మండల కార్యవర్గ సమావేశాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి సందాల శంభయ్య మాదిగ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో దండోరా జెండా ఆవిష్కరణలు చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో సభలు నిర్వహించి, ఉద్యమానికి తోడుగా ఉన్న అన్ని కులాల పెద్దలను సత్కరించాలని సూచించారు. 78యేండ్ల స్వతంత్ర భారతదేశంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నిరీక్షణ, పోరాటాలతో 30 ఏళ్లుగా సజీవంగా నిలబడి, లక్ష్యాన్ని ముద్దాడిన ఏకైక సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్ మాత్రమే అని, ఈ ముప్పై ఏళ్ల కాలంలో దండోరా జెండా సమస్త పీడిత అణగారిన వర్గాలకు అండగా నిలిచిందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ అన్నారు. ఈ సమావేశంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు మరియు మిర్యాలగూడ నియోజకవర్గ ఇంచార్జి బకరం శ్రీనివాస్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు, మరియు అడవిదేవలపల్లి ఇంచార్జి సందాల మాధు మాదిగ, ఎమ్మార్పీఎస్ దామరచర్ల మండల ఇంచార్జి కలకొండ హరీష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పుట్టల సందీప్ మాదిగ, వల్లపు దాసు నాగయ్య, ఇరుగు ఎల్లయ్య, పుట్టల మధు, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయితో పారిపోతున్న వ్యక్తులను పట్టుకున్న పోలీసులు



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** శనివారం సాయంత్రం 17:00 గంటల ప్రాంతం లో పోలీసులు రెడ్డి పురం, విజయలక్ష్మి కాలనీ ఏరియాలో వాహన తనిఖీ లు నిర్వహిస్తుండగా పోలీసులను చూసి బండి పై వస్తున్న ఇద్దరు వ్యక్తులు పారిపోతుండగా వారిని పట్టుకుని విచారించగా వారి వద్ద నుండి 500 గ్రాముల గంజాయి దొరికగా వెంటనే వారిని అదుపులోనికి తీసుకుని విచారించగా వారు ఇట్టి గంజాయిని మహారాష్ట్ర నాగపూర్ నందు ఫారిద్ ఖాన్ వద్ద కొనుక్కుని కొంత గంజాయి ని తాగి మిగతా గంజాయిని రైల్వే స్టేషన్స్, కాలేజీల ప్రాంతాలలో అమ్ముతూ డబ్బులు సంపాదిస్తున్నారు. వారి వద్ద నుండి 2 సెల్ ఫోన్లు, ఒక బండి మరియు గంజాయిని సీజ్ చేసి వారి పై కేసు నమోదు చేయడం జరిగిందని పోలీసులు తెలిపారు. నిందితుల వివరాలు: 1) సాయి విగ్నేష్ ఏసన్నీ తండ్రి రమేష్, 20 సం, ఎస్సీ మాదిగ లాస్కర్ సింగారం, హన్మకొండ. 2) పెద్దమ్మ సాయి గణేష్ తండ్రి మహేందర్, 21 సం, ముదిరాజ్, హసన్ పర్తి.

# క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలు పటిష్టంగా అమలు కావాలి

**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల పూర్తిస్థాయి వివరాలతో అధికారులు సమావేశానికి హాజరు కావాలి-వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :**శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న రైతు భరోసా పథకంతో పాటు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న కృషి సమ్మాన్ నిధి, కృషి సించయ్ యోజన పథకాలు రైతులకు అందే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. జిల్లాలోని వివిధ మండలాల్లో పామాయిల్ సాగుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని, జిల్లాలో ఎక్కువ మంది రైతులు సాగు చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ సబ్సిడీ ఎక్కువగా ఉన్న పామాయిల్ సాగులో రైతులను ప్రోత్సహించే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎక్కువ సంఖ్యలో డెలివరీలు పెరిగే విధంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలన్నారు. పీఎంఆర్ఎఫ్ ఎంతమంది తీసుకుంటు న్నారనే వివరాలను, క్యాన్సర్ స్క్రీనింగ్ ద్వారా గుర్తించిన వారి వివరాలను, వారికందిస్తున్న వైద్య సేవలు, కోలుకున్న వారి వివరాలను వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అందజేయాల న్నారు. వచ్చే దిశ మీటింగ్ నాటికి క్షేత్రస్థాయిలో పరిశీలించిన అంశాలు, శాఖలకు సంబంధించిన అన్ని వివరాలు ఉండేలా అధికారులు చూసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన ప్రసూతి సేవలను అందించాలన్నారు. పల్లె, బస్తీ దావఖానాల ద్వారా నాణ్యమైన వైద్య సేవలను అందిం చాలన్నారు. బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో మరిన్ని అదనపు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆరోగ్యం అంటే శారీరక, మానసిక పరిస్థితులు బాగుండే విధంగా అవగాహన కల్పిం చాలన్నారు. గర్భిణీలు ఆరోగ్యవంతంగా ఉండేలా, ఆరోగ్య వంతమైన పిల్లలకు జన్మనిచ్చేలా వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్ అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండేలా విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జాతీయ విద్యా విధానం ప్రకారం స్టూడెంట్ టీచర్ రేషియో ప్రకారం కూడా లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ స్కూల్స్ ప్రారంభించినట్లయితే విద్యార్థుల సంఖ్య పెరుగుతుందన్నారు. వివిధ శాఖల అధికారులతో సమీక్ష అనంతరం దిశ కమిటీ ఛైర్మన్, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా నిధులు వచ్చే అవకాశం ఉన్నందువలన వచ్చే దిశ కమిటీ సమావేశంలో వివిధ శాఖల అధికారులతో పాటు రైల్వే, పర్యాటక, దేవాదాయ, ఆర్కియాలజీ శాఖలు, యూనివర్సిటీ అధికారులు పాల్గొనాలన్నారు. జులై 21న పార్లమెంట్ సమావేశాలు ఉన్నందున వివిధ శాఖల అధికారులతో అభివృద్ధి, సంక్షేమ పథకాలపై సమీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివిధ పథకాల ద్వారా ఇప్పటి వరకు వచ్చిన నిధులు, ఇంకా రావాల్సిన వాటిపై అధికారులను పూర్తి సమాచారం అడిగి తెలుసుకుంటున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలు చేసేందుకు కేంద్ర మంత్రులను కూడా కలిసే అవకాశం ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి ఆయా శాఖలు తమకు సమాచారం ఇచ్చినట్లయితే వాటిని పరిశీలించిన తదుపరి అమలు చేసేందుకు ఉపయోగ పడుతుందన్నారు. వచ్చే దిశ కమిటీ సమావేశం నాటికి సంబంధిత శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి, వాటి స్థితిగతులపై పూర్తిస్థాయి నివేదికలతో పాల్గొనాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ఏవేవి ఉన్నాయి, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి తులనాత్మక పరిశీలన చేసి వాటి పూర్తిస్థాయి వివరాలతో సమావేశంలో పాల్గొనాలన్నారు. సమావేశం ముందునాటి రోజు వరకు సంబంధిత శాఖల అధికారులు అన్ని వివరాలతో హాజరు కావాలని సూచించారు.ఈ సమావేశంలో వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాలి



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన మేరకు ఎలాంటి ఆంక్షలు షరతులు లేకుండా బిసి విద్యార్థులకు పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాలని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. బీసీ విద్యార్థుల పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ సాధనకై బీసీ జాక్ నాయకులు దారబోయిన సతీష్ ఆధ్వర్యంలో హనుమకొండ ఏకశిలా పార్కు నందు జరిగిన బీసీల సత్యాగ్రహ దీక్షను ఉద్దేశించి డాక్టర్ శేషు మాట్లాడుతూ బీసీ విద్యార్థులకు చెల్లించే ఫీజు రియంబర్స్మెంట్ పై ఆంక్షలు పెట్టి నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం బీసీ విద్యార్థులకు అన్యాయం చేస్తే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ చెల్లిస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చి ఆ హామీని అమలు చేయకుండా బీసీ విద్యార్థులను మోసం చేస్తుందని విమర్శించినారు. ఎంసెట్ లో పదివేల కంటే ఎక్కువ ర్యాంకు వచ్చిన బీసీ విద్యార్థులకు ప్రభుత్వం పూర్తి ఫీజు చెల్లించకుండా కేవలం 35 వేల రూపాయల ఫీజులు మాత్రమే చెల్లించటం వలన బీసీ విద్యార్థులకి ఫీజులు చెల్లించటం ఆర్థిక భారంగా మారి ప్రొఫెషనల్ సాంకేతిక విద్యకు దూరమవుతున్నారని అభిప్రాయపడినారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండవ విద్యా సంవత్సరం ప్రారంభం కాబోతున్న సందర్భంలో నైనా ప్రభుత్వం హామీ మేరకు ఇంజనీరింగ్ ఇతర ప్రొఫెషనల్ కోర్సులు చదివే బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. బీసీ నాయకులు నూతనకంటి ఆనందం మాట్లాడుతూ పూలే విదేశీ విద్యా జ్యోతి పథకం క్రింద విదేశాలకు పంపే బీసీ విద్యార్థుల సంఖ్యను 300 నుండి 800 కి పెంచే ప్రతిపాదనలకి సంబంధించిన ఫైల్ గత పది నెలలుగా ముఖ్యమంత్రి కార్యాలయంలో అనుమతి కోసం ఎదురుచూస్తున్నా ముఖ్యమంత్రి ఆ ఫైల్ పై సంతకం పెట్టకుండా బీసీ విద్యార్థులకు అన్యాయం చేస్తూ తరచూ సామాజిక న్యాయం గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేసినారు. తక్షణమే ముఖ్యమంత్రి పూలే విదేశీ విద్యా జ్యోతి పథకానికి సంబంధించిన ఫైల్ పై సంతకం చేయాలని డిమాండ్ చేసినారు. బిసి నాయకులు డాక్టర్ పాలడుగుల సురేందర్ మాట్లాడుతూ బీసీల సంక్షేమానికి బీసీ కార్పొరేషన్ ఎంబీసీ ల సంక్షేమానికి ఎంబీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన విధంగానే సంచార జాతుల సంక్షేమానికి సంచార జాతుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి లేఖల ద్వారా విజ్ఞప్తి చేసినా పట్టించుకోవటం లేదని విమర్శించినారు. ప్రభుత్వం కేటాయించే బడ్జెట్ లో కానీ సంక్షేమ పథకాలలో కానీ సంచార జాతులకి అన్యాయం జరుగుతుంది మరియు వారికి చేరటం లేదు కాబట్టి సంచార జాతులను ఆదుకునే విధంగా సంచార జాతుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసినారు. బీసీ నాయకులు డాక్టర్ ఎర్ర బొజ్జు రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ని అమలు చేయకుండా బీసీలను మోసగిస్తుందని, తప్పుల తడక కులగణనతో బీసీలకు అన్యాయం చేసిందని, స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు సాధించడంలో వైఫల్యం చెందిందని, బడ్జెట్ లో బీసీల సంక్షేమానికి 20 వేల కోట్ల రూపాయలు కేటాయించకుండా మోసం చేసిందని మంత్రి వర్గంలో ప్రాధాన్యత లేని శాఖలు కేటాయించి ముగ్గురికి మాత్రమే మంత్రులుగా అవకాశం కల్పించి బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేస్తుందని విమర్శించారు. ఉ ద్యమాల ద్వారా ఎలాగైతే దేశ వ్యాప్తంగా కుల గణన సాధించామో భవిష్యత్తులో ఉద్యమాల ద్వారానే బీసీ సమస్యలను పరిష్కరించుకుందామని బీసీల డిమాండ్లను సాధించుకుందామని దీక్షా శిబిరంలో బీసీ నాయకులు తీర్మానించారు. బీసీల సత్యాగ్రహ దీక్ష కార్యక్రమంలో బిసి నాయకులు చిన్నాల యశ్వంత్ యాదవ్ బండి డేనియల్ నేదునూరి రాజమౌళి బుట్టి శామ్ యాదవ్ దారా జనార్ధన్ ఆకారపు మోహన్ కేడల ప్రసాద్ తాడిశెట్టి క్రాంతి రాచకొండ ప్రవీణ్ వేణుమాధవ్ గౌడ్ డాక్టర్ తండు నాగయ్య వంగపండ్ల నరేందర్ డాక్టర్ శ్రీనివాస్ కృష్ణ కుమార్ హైమావతి బేబీ డాక్టర్ విజయ్ ప్రకాష్ శ్రీధర్ దామోదర్ గోగికార్ రవీందర్ వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..
ఆదివారం
22 జూన్ 2025


# తెలంగాణకు దిక్సూచి...ప్రొ.జయశంకర్ సార్

- తన జీవితాన్ని అంకితం చేసిన స్ఫూర్తి ప్రదాత -ఎమ్మెల్యే బిఎల్ఆర్
- ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన : ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



**నేటిసాక్షి, మిర్యాలగూడ** : తెలంగాణకు దిక్సూచి ప్రొ.జయశంకర్ సార్ అని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం ప్రొఫెసర్. జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా, స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లు పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ,జయశంకర్ సారు తెలంగాణ కోసం చేసిన త్యాగం, తెలంగాణ ప్రజల కోసం ఆయన చేసిన పోరాటం మరువలేనిదని జయశంకర్ సార్ కేవలం ఒక విద్యావేత్త మాత్రమే కాదు, తెలంగాణ ఉద్యమానికి మార్గదర్శకుడని వారి సేవలను కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం సాధించాలనే దృఢ సంకల్పంతో ఎన్నో సంవత్సరాలు కృషి చేశారని,తెలంగాణ ప్రజలందరిలో చైతన్యం నింపి, ఉద్యమాన్ని ముందుకు నడిపించారని అన్నారు. ఆయన జీవితం మనందరికీ ఒక స్ఫూర్తి అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడానికి, తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించడానికి మనమంతా కలిసి పనిచేయాలి కోరారు. ఈ సందర్భంగా జయశంకర్ సార్ స్ఫూర్తితో మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతిఒక్కరం భాగస్వాములు కావాలని కోరారు.. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# సుజాత విద్యానికేతన్ లో ఘనంగా యోగా దినోత్సవం



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా 66 వ డివిజన్ కేంద్రంలోని సుజాత విద్యా నికేతన్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల హసన్ పర్తి యందు అంతర్జాతీయ యోగా దినోత్సవం పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ అతిథులుగా యోగా చార్యులు తోపుల రమేష్, మేకల హరిశంకర్ లు హాజరైనారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులను ఉద్దేశించి ముఖ్య అతిథులు గురుమూర్తి శివకుమార్ మాట్లాడుతూ ప్రాచీన కాలం నుండి యోగా మన భారతీయ జీవన విధానంలో భాగమని రుషులు మహర్షులు వేద కాలము నుండి యోగాభ్యాసము చేసి సంపూర్ణ ఆరోగ్యంగా వందల సంవత్సరాలు జీవించారని అటువంటి యోగాను పతంజలి మహర్షి ఒక శాస్త్రంగా రూపొందించి మనకు అందించినారని తెలిపినారు యోగా ద్వారా మనసు శరీరము అను సంధానము ఏర్పడి జీవన శక్తి ఉద్భవిస్తుందని తద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా తోడ్పడుతుందని తెలిపినారు 1893 వ సంవత్సరంలో అమెరికాలో జరిగిన ప్రపంచ మత మహాసభ సందర్భంగా స్వామి వివేకానంద రాజయోగం గురించి విస్తృతంగా ప్రచారం చేసినారని మన



ప్రధానమంత్రి 2014 డిసెంబర్ 10న జరిగిన ఐక్యరాజ్య సమితి సాధారణ సభలో యోగా ప్రాశస్త్యాన్ని వివరించడం ద్వారా ఐక్యరాజ్య సమితి జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించడం జరిగింది. ఆ విధంగా మనకే ప్రత్యేకమైన భారతీయ యోగా జీవన విధానం ప్రపంచ వ్యాప్తమై ప్రపంచ ప్రజలందరూ యోగాను అభ్యసిస్తున్నారని ఇది మనందరికీ గర్వ కారణమని విద్యార్థులు అందరూ కూడా రోజు యోగాను అభ్యసించి పరిపూర్ణమైన ఆరోగ్యవంతులై ఉన్నత చదువులు చదవాలని కోరినారు పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారావు కరుణ మాట్లాడుతూ ఈ సంవత్సరము అంతర్జాతీయ యోగా దినోత్సవం అంశము మన భూమి యోగ మన ఆరోగ్యం మన పాఠశాలలో గత పది సంవత్సరముల నుండి అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్నామని ఇది 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం అని ఆరోగ్యమే మహాభాగ్యం అన్న నానుడిని అనుసరించి ఆరోగ్యం ద్వారా ఏదైనా సాధించవచ్చునని అతి ప్రాచీనమైన మన భారతీయ సంస్కృతిలో భాగమైన యోగాను మనందరం అభ్యసించి ఆరోగ్య భారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చినారు మన పాఠశాలలో ప్రతిరోజు మూడుసార్లు మానసిక వికాసానికి మెడిటేషన్ చేయిస్తున్నామని విద్యార్థులు అందరూ కూడా భావి భారత పౌరులుగా ప్రతిరోజు యోగాను అభ్యసించి శారీరక మానసిక ఆరోగ్య వంతులై ఉన్నత చదువులు చదివి దేశ అభివృద్ధికి తోడ్పడాలని కోరినారు అనంతరం యోగా గురువులు తోపుల రమేష్ మేకల హరిశంకర్ ఉపాధ్యాయులు విద్యార్థులచే యోగాసనాలు ధ్యానం చేయించడం జరిగినది ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ ఉపాధ్యాయులు జూపాక నాగరాజు ఏ వెంకట్ పి వెంకటేశ్వర్లు ఈ ప్రవీణ్ రాధాకుమారి అరుణ సుచిత్ర సిహెచ్ సంధ్య జి సంధ్య ఎల్ సరిత గీత దేవిక ప్రవళిక మౌనిక సుధారాణి లావణ్య భవాని పాల్గొన్నారు.

# ఎన్ ఐ టీ వరంగల్ లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు)** :నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ) వరంగల్ ప్రాంగణంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఉత్సాహ భరితంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని సెంటర్ ఫర్ స్పోర్ట్స్ ఆక్టివిటీస్ ఆధ్వర్యంలో, ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆహ్వానించిన దృక్పథానికి అనుగుణంగా నిర్వహించారు. కార్యక్రమం ఉదయం 6:00 గంటలకు ఎన్ ఐ టీలోని ఇండోర్ స్టేడియం వద్ద ప్రారంభమైంది. డైరెక్టర్, డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, అధికారులు, విద్యార్థులు, మరియు వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఉదయం 6:30 గంటలకు, విశాఖపట్నం నుండి ప్రసారం అయిన ప్రధాన మంత్రి ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారంగా పాల్గొన్నవారు శ్రద్ధగా ఆవలోకించారు. ఆయన యోగాను దైనందిన



జీవన శైలిలో భాగంగా మార్చు కోవాలంటూ ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం, ఉదయం 7:00 నుండి 7:45 గంటల వరకు ప్రొఫెసర్ పి. రవి కుమార్ ఆధ్వర్యంలో సాధారణ యోగా ప్రోటోకాల్ సెషన్ నిర్వహించబడింది. ఈ సెషన్లో డైరెక్టర్, రిజిస్ట్రార్, డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు శ్రద్ధగా మరియు ఉత్సాహంతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఐటీ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి మాట్లాడుతూ, యోగా యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. అనంతరం, ఎన్ఐటీ వరంగల్లో సర్టిఫికేట్ కోర్సు ఇన్ యోగా ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు, ఇది విద్యార్థులు మరియు సిబ్బందిలో యోగా గురించి నిర్మిత అవగాహనను పెంచుతుంది. డీన్ ఆఫ్ స్టూడెంట్ వెల్ఫేర్ ప్రొఫెసర్ డి. శ్రీనివాసాచార్య, యోగా దినోత్సవానికి అనుగుణంగా ఎంతో నిబంధనతో పాల్గొన్నవారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా గత రెండు నెలలుగా శాస్త్రీయ యోగా శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. ఇందులో భాగంగా యోగా పోటీలు నిర్వహించబడ్డాయి. విజేతలకు డైరెక్టర్ బహుమతులు అందజేశారు. కార్యక్రమం ముగింపులో డా. పి. ప్రసాంత్, సీనియర్ స్పోర్ట్స్ ఆఫీసర్, ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# సమర్థవంతమైన నాయకత్వంతో పనిచేయాలి

## జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎం.అనిల్ కుమార్



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** మహిళా పొదుపు సంఘాల్లో పని చేసే నాయకులు సమర్థ వంతమైన నాయకత్వంతో పని చేయాలని డిఆర్డిఏ, సెర్ప్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎం. అనిల్ కుమార్ అన్నారు. శనివారం హసన్ పర్తి మండలం లోని శాంతి మండల సమాఖ్య కార్యాలయంలో సమాఖ్య పరిధిలోని గ్రామ సంఘాల పతాధికారుల శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిపిఎం అనిల్ కుమార్ మాట్లాడుతూ గ్రామ సంఘ పతాధికారులు తమ విధులు, బాధ్యతలను సమర్థవంతంగా పాటిస్తూ గ్రామ సంఘాల పటిష్టతకు కృషి చేయాలని అన్నారు. పాలకవర్గ తీర్మానాలకు లోబడి బ్యాంక్ ఖాతా నిర్వహణకు చెక్కులపై సంతకాలు చేయాలన్నారు. సంస్థ వ్యాపార పరిపాలన నియమాలను రూపొందించి పాలకవర్గ ఆమోదం చేయాలన్నారు. సంస్థ తరఫున అన్ని న్యాయ పరమైన పత్రాలపై గ్రామ సంఘ పతాధికారులు సంతకాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐబి ఏపిఎం కోటి, ఏపిఎం ప్రభాకర్, సీసీలు అనురాధ, అరుణ, సదానందం మండల సమాఖ్య సిబ్బంది సబిత, సరిత, శిక్షణ సీఆర్పీలు , మండలంలోని అన్ని గ్రామ సంఘాల పతాధికారులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ వారోత్సవాల భాగంగా, రెండవ రోజు ం అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని మహిళలు, పిల్లలు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గిరిజన భవన్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి జయంతి అధ్యక్షత వహించగా, యోగ శిక్షకులు గురూజీ ప్రభు చైతన్య మరియు ఆయుష్ శాఖ శిక్షకులు అందరికీ యోగాసనాల శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా యోగ ప్రత్యేకతపై జిల్లా సంక్షేమ అధికారి స్పష్టంగా వివరించారు. ఈ యోగ కార్యక్రమంలో సీడీపీఓ విశ్వజ, సీడీపీఓ స్వాతి, నర్సింగ్ ఆఫీసర్ అరుణ కుమారి, అంగన్వాడీ సూపర్వైజర్లు, డీసీపీఓ ఇంచార్జ్ ప్రవీణ్, ఎఫ్.ఆర్.ఓ రవికృష్ణ, విమెన్ హబ్ కోఆర్డినేటర్ కల్యాణి, పోషణ అభియాన్ డీసీ సుమలత, చైల్డ్లైన్ కోఆర్డినేటర్ భాస్కర్, సఖి అడ్మిన్ హైమవతి, నషాముక్త్ భారత్ అభియాన్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ తేజస్విని, అంగన్వాడీ టీచర్లు, రాజేష్, రజిత, దివ్యాంగ బాల బాలికలు, వయోవృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ యోగ పట్ల అవగాహన పెరిగింది. ఆరోగ్యకర జీవనశైలికి యోగ ఎంతో ఉపయోగ పడతుందని అందరూ అభిప్రాయపడ్డారు.

# ప్రభుత్వ ఐటిఐ లో యోగాంధ్ర కార్యక్రమాలు

## ప్రిన్సిపల్ పి.గణేష్



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) తిరుపతి** :11వ అంతర్జాతీయ యోగాంధ్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఐటిఐ నందు యోగేంద్ర కార్యక్రమాలను విద్యార్థులతో కలిసి నిర్వహించామన్నారు. శనివారం ఉదయం స్థానిక ప్రభుత్వ ఐటిఐ ఆవరణలో విద్యార్థులతో కలిసి 11వ అంతర్జాతీయ యోగాంధ్ర దినోత్సవం పురస్కరించుకొని యోగా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి మూడవ శనివారం నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర సందర్భంగా కార్యాలయపు ఆవరణలో పరిసరాలన్నిటినీ శుభ్ర పరిచామని తెలిపారు ఈ కార్యక్రమంలో పద్మావతి పురం సర్పంచ్, ప్రభుత్వ ఐటిఐ ఆర్ డి డి మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.